వార్త సాహితి
నవ వాగ్దానాల ప్రత్యేక వేదిక

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

17-7-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 168 పేజీలు: 10+4 వెల: 6.50


రేపు మళ్లీ తెరవనున్న పూరీ 'రత్న భండార్'

కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. నలుగురు జవాన్లు మృతి

5లో



మంగళవారం అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి నారా లోకేష్

## పాత రీయింబర్స్‌మెంట్ అమలుకు చర్యలు

### విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన మంత్రి లోకేష్

**అమరావతి, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు విద్యాదీవెన, వసతి దీవెన స్థానంలో పాతరీయింబర్స్‌మెంట్ విధానాన్ని అమలు చేసేందుకు అవసరమైన విధి,విధానాలను రూపొందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్నతవిద్య పరిధిలో నెలకొన్న సమస్యలపై మంత్రి లోకేష్ మంగళవారం అధికారులతో సమీక్ష జరిపారు. ఈసందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడారు. 'విద్యాదీవెన', 'వసతి దీవెన'కు సంబంధించి గత ప్రభుత్వం రూ.3,480 కోట్ల బకాయిలు పెట్టటంతో విద్యార్థుల సర్టిఫికెట్లు ఆయావిద్యాసంస్థల్లో నిలిచిపోయాయని అన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత విధానాల కారణంగా విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా తయారైందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలల్లో డ్రగ్స్‌ను నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిందిగా మంత్రి ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్ల నియామకం అంశాన్ని పరిశీలించాలని అన్నారు. అదేవిధంగా, డ్రగ్స్ నిరోధంపై విద్యార్థులను చైతన్యం చేసేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,220 లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చిం >>2

# పంటల బీమాకు కమిటీ

### ముగ్గురు సభ్యులతో ఏర్పాటు

### 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు

### ల్యాండ్ టైటిలింగ్ విధానం రద్దు

### ధాన్యం బకాయిల చెల్లింపులకు రెండువేల కోట్ల రుణం

### ఆగస్టులో 100 అన్నక్యాంటీన్లు ప్రారంభం

### కేబినెట్ సమావేశంలో నిర్ణయాలు



మంగళవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశం

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పంటల బీమా పథకం అమలుకు ముగ్గురుతో కమిటీ వేస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల22 నుంచి ఐదురోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు.వివిధ సంక్షేమ పథకాల కోసం ఏటా రూ.35వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు.ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని మంత్రిమండలిలో చర్చించి ఆమోదిస్తాం,తరువాత అసెంబ్లీలో ప్రవేశపెడతామన్నారు. మంత్రిమండలి సమావేశంలో ఈ అంశాలపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఏపీ మంత్రివర్గ సమావేశం సీఎం నారా చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలోని కేబినేట్ సమావేశ ప్రాంగణంలో జరిగింది.ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు బిల్లుకు మంత్రిమండలి సమావేశం ఆమోదం తెలిపింది.పేదల భూములను పెత్తందారులకు అప్పగించేందుకు ఈ యాక్ట్‌ద్వారా పన్నాగం పన్నారన్నారని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇదొక దుర్మార్గమైన చర్య అన్నారు. సమగ్ర భూమి సర్వే అనంతరం ఇచ్చిన భూమి హక్కు పత్రంపై అప్పటి సీఎం బొమ్మలు వేసారని. రాజముద్ర కన్పించకుండా జాగ్రత్త పడ్డారన్నారు.ఈ పత్రాలు చూస్తే హక్కు దారులకు తమ ల్యాండ్స్ వారివి కావన్నట్లుగా వ్యవహ రించారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దును చేస్తున్నామన్నారు.దీంతో పాటు జరిగిన ల్యాండ్ సర్వేను రద్దు చేస్తున్నామని వివరించారు.గత ప్రభుత్వంలో ఇసుక విధానంలో భారీ దోపిడి జరిగిందన్నారు.ఈ విధానాన్ని తమ ప్రభుత్వం రద్దు చేసి, కచ్చితమైన మార్గదర్శకాలతో ఉచితం ఇసుకను అందిస్తున్నా మన్నారు. సీఎం చంద్రబాబు ప్రతిపాదించిన కొత్త ఇసుక విధానానికి మంత్రి మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందన్నారు. నూతన ఇసుకవిధానాలపై త్వరలో విధివిధానాలను రూపొందించ >>2

## రాష్ట్ర ప్రకృతి వ్యవసాయం ప్రపంచదేశాలకు ఆదర్శం

### మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, జూలై16, ప్రభాతవార్త ప్రతి నిధి:** రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని అమలుచేసేందుకు ఉత్సాహం చూపుతున్నా ఇండోనేషియా, శ్రీలంక జాంబియా, రువాండ దేశాలకు ఛాంపియన్ రైతులను పంపించి తద్వారా సాంకేతిక మద్దతును సమకూర్చేందుకు ఆర్‌వైఎస్ఎస్ సంసిద్ధం అవుతోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. 45 దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించడం గర్వకారణం అని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో నిగూడమై ఉన్న సైన్స్‌ను అర్థం చేసుకొనేందుకు వివిధ దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో పర్యటించారని, ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

దేశంలోనే మొదటి సారిగా ఎపిసిఎన్ఎఫ్ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ష్టాత్మక గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యూమానిటీ అవార్డు అందుకొని పోర్చుగల్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చిన రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ప్రభుత్వ సలహాదారులు టి.విజయ్ కుమార్ రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ మంత్రి అచ్చెన్నాయుడుని మంగళవారం అమరావతిలో మర్యాద పూర్వకంగా కలిశారు.

## అత్యాచార కేసులలో దోషులపై కఠిన చర్యలు

### ఎంతటివారైనా వదిలేది లేదు..

### అరాచక శక్తులకు అండగా నిలిచిన గత ప్రభుత్వం

### రాష్ట్ర హోంమంత్రి అనిత హెచ్చరిక



**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆడపిల్లల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారు పట్టుబడితే వదిలిపెట్టమని,వారికి అదే చివరిరోజు అయ్యేలా కఠిన చర్యలు తీసుకుంటామని హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. మహిళలపై అత్యాచారం కేసుల్లో నిందితులు ఎంతటివారైనా చర్యలు తప్పవని అన్నారు. ఆమె విలేకరులతో మాట్లాడారు. 'గంజాయి, మద్యం మత్తులో ఆడబిడ్డలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. నేరాలు చేస్తున్నారు. రోడ్లపై పడుతున్నారు. ఎన్నిసార్లు చెప్పినా వినడంలేదు. ఒక్కొక్కరూ ఉన్మాదుల్లా మారారు. గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆకతాయిలను, అరాచక శక్తులకు అండగా నిలిచిందన్నారు. గంజాయి వంటి వాటిని విపరీతంగా ప్రోత్సహించిందన్నారు. దేశంలో ఎక్కడ మాదకద్రవ్యాలు పట్టుబడిన మూలాలు మన రాష్ట్రంలో దొరికేవన్నారు. అటువంటి పరిస్థితుల్లో రాష్ట్రం ఉండేదన్నారు.ఆ ప్రభుత్వం వ్యవస్థను భ్రష్టు పట్టించడమే ఇందుకు ప్రధాన కారణం. అసాంఘిక శక్తులందరినీ హెచ్చరిస్తున్నా. ఎక్కడ నేరం జరిగిన వదిలిపెట్టం. అవి అలవాటైనవాళ్లు మానుకోండి. మత్తు వదిలించుకోండి. లేకపోతే షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తా' అని చంద్రబాబు హెచ్చరించారు. ముచ్చుమర్రి బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు, విజయనగరం చిన్నారి కుటుంబానికి రూ.5 లక్షలు ప్రభుత్వం నుంచి పరిహారం అందిస్తామని చెప్పారు. ఈ కేసుల విచారణకు స్పెషల్ కోర్టు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 'నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనలో ఇప్పటికే ముగ్గురు మైనర్లు అరెస్టయ్యారు. మృతదేహం ఆచూకీ కనుగొనేందుకు ఎన్‌డీఆర్ఎఫ్, పోలీసులతో గాలింపు చర్యలు చేపట్టాం. నిందితులు రోజుకో >>2



మంగళవారంన్యూఢిల్లీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

## హస్తినలో ముఖ్యమంత్రి

**విజయవాడ,జూలై 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ చేరుకున్నారు. మంగళవారం రాత్రి కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర సమస్యలపై ఆయనతో చర్చించారు. రాష్ట్రానికి చాలా అవస రాలు ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్రం సహకారం ఎంతో ముఖ్యమని, కేంద్రం అండతో అన్నిసాకారం చేస్తామని పేర్కొన్నారు. అంతకుముందు, ఏపీ క్యాబినెట్ భేటీఅనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. >>2



స్పీకర్ అయ్యన్నపాత్రుడుని కలిసిన శాసనమండలి సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్

## కౌన్సిల్ సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్న కుమార్

**విజయవాడ,.జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్నకుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాంట్రాక్ట్ ప్రాతిపదికన >>2

## ప్రజలను భయపెట్టిన గత ప్రభుత్వం

### నీతిఆయోగ్ చట్టానికి, లాండ్ టైటిలింగ్ చట్టానికి సంబంధంలేదు

### ఆ చట్టం రద్దు చేయడం సబబే: మంత్రి పార్థసారథి



**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా గత ప్రభుత్వం అనేక చట్టాలను అమలు చేసిందని ఏపీ సమాచార,పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారధి వెల్లడించారు.నీతి ఆయోగ్ ప్రతిపాదించిన చట్టానికి,గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టానికి సంబంధంలేదని స్పష్టం చేసారు. మంగళవారం మధ్యాహ్నం ఐఅండ్‌పీఆర్ సమావేశ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై పలు సందేహాలున్నాయన్నారు.గత ప్రభుత్వం ఎవరితోను చర్చించకుండానే, హడావిడిగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చిందన్నారు.ఈ చట్టంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురైందన్నారు.తమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యతలను స్వీకరించిన రోజునే ఈ యాక్ట్‌ను రద్దు చేసారన్నారు,ఈ యాక్ట్‌లో భూమి టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారిగా ఎవరినైనా నియమించవచ్చనే అంశం దారుణమన్నారు. అధి కారిని నియమిస్తారా? నామినేటెడ్ వ్యక్తిని నియమిస్తారా అనేది స్పష్టత లేదన్నారు. ఈ టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు అపరిమిత అధికారాలు ఇవ్వడం, ఆయన తీసుకున్న నిర్ణయమే అంతిమం అన్నారు. పాత ఇసుక విధానం రద్దు అయిందన్నారు.వీటితో పాటు పలు ఒప్పందాలు కూడా రద్దవుతాయన్నారు. ఈ రోజున మంత్రివర్గ సమావేశంలో ఈ యాక్ట్ రద్దును ఆమోదించడం జరిగిందన్నారు. ఆడపిల్లలపై లైంగికదాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలుంటాయన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలపై చర్చించామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో అనేక కీలకంశాలు ప్రస్తావనకు వస్తాయన్నారు.



మంగళవారం సూక్ష్మ చిన్న,మధ్యతరహాశాఖపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## చిన్న పరిశ్రమల పురోగతికి చర్యలు: మంత్రి శ్రీనివాస్

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** సూక్ష్మ చిన్న,మధ్యతరహా శాఖపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కీలక సమీక్షను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ యంయస్‌యం ఈ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశాన్ని ఆదర్శ రాజేంద్రన్, వివిధ విభాగాల అధిపతులు >>2

## భారత్ ఆర్థికవృద్ధి 7% ఐఎంఎఫ్ అంచనా



**న్యూఢిల్లీ,జులై 16:** అంతర్జాయతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)భారత్ ఆర్థికవృద్ధిని 2024-25 ఆర్థికసంవత్సరానికిగాను ఏడుశాతంగా ఉంటుందని అంచనావేసింది. అదేవిధంగా 2025-26 ఆర్థికసంవత్సరానికిగాను 6.5శాతం ఆర్థికవృద్ధి నమోదవుతుందని వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై నివేదిక విడుదలచేసిన ఐఎంఎఫ్ అంతకుముందు 6.8శాతం మాత్రమే వృద్ధిసాధిస్తుందని వెల్లడించిన అంచనాలను సవరించి ఏడుశాతం వరకూ పెరుగుతుందని తెలిపింది. ప్రైవేటురంగంలో వినియోగం పెరుగుతుండటం అందులోనే గ్రామీణుల్లో వ్యయసామర్థ్యం పెరగడంవల్లనే ఆర్థికవృద్ధికూడా పెరుగుతుందని వెల్లడించింది. ఏప్రిల్‌లో ఐఎంఎఫ్ భారత జిడిపి వృద్ధిని కూడా 6.5 శాతం నుంచి 6.8శాతంగా ఉంటుందని ఐఎంఎఫ్ తెలిపింది.2024 ఆర్థికసంవత్సరంలో జిడిపి 8.2శాతానికి పెరిగిందని, 2023లో నమోదయిన ఏడుశాతం కంటే గణనీయంగా వృద్ధి నమోదు చేసినట్లు విశ్లేషించింది. నాలుగోత్రైమాసికంలో 7.8శాతం వృద్ధినమోదుచేస్తుదన్న ఎన్ఎస్ఒ అంచనాలను సైతం అధిగమించి 8.2 శాతం నమోదుచేసిందని ఐఎంఎఫ్ వివరించింది. రిజర్వుబ్యాంకు ఆర్థికవృద్ధి >>2

# మరో ఐదురోజులు వర్ష సూచన

### కృష్ణా జిల్లా కృత్తివెన్నులో అత్యధికంగా 65.75 మి.మీ వర్షపాతం

### విజయవాడలో లోతట్టు ప్రాంతాలు జలమయం

### 19న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం



**విజయవాడ.జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:**బంగాళఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి.రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో రెండు రోజులుగా ముసురు వాతావరణం కొనసాగుతోంది. కృష్ణా, అనకాపల్లి, నంద్యాల, విజయనగరం, కర్నూలు, ఎన్టీఆర్, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, విశాఖపట్నం తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా కృష్ణా జిల్లా కృత్తివెన్నులో 65.75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. విజయవాడలో రోజంతా వర్షం కురవడంతో రహదారులపై వరదనీరు నిలిచింది. పలు కాలనీలు జలమయమయ్యాయి. మంగళవారం పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసాయి. ఈ నెల 19న పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో మరో అప్పపీడనం ఏర్పడే అవకాశముంది. దీని ప్రభావంతో రాబోయే ఐదు రోజుల్లో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తారు, బుధవారం కోస్తా జిల్లాల్లో భారీవర్షాలకు అవకాశముందని తెలిపింది. గురు, శుక్రవా >>2



మంగళవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం పవన్, అచ్చెన్నాయుడు

# పంటల బీమాకు కమిటీ

>> నున్నారు. ఉచిత ఇసుక మెకానిజం-2024 ఏర్పాటు అయ్యేంత వరకు ఉచిత పాలసీని అమలు చేయాలని మంత్రిమండలి నిర్ణయించింది, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు నిమిత్తం ఎన్సీడీసీ నుంచి రూ.3200కోట్లు రుణానికి వ్యవసాయ,సహకార కార్పొరేషన్‌కు ప్రభుత్వ గ్యారంటీకి మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.పౌర సరఫరాలశాఖ రూ.2వేల కోట్లు రుణానికి ప్రభుత్వ గ్యారంటీకి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రబీ సీజన్‌లో కొనుగోలు చేసిన ధాన్యానికి బకాయిపడ్డ రైతుల కోసం రూ.1000కోట్లు చెల్లించిన విషయం సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. ప్రకృతి వ్యవసాయంలో అత్యంత ప్రతిష్టాత్మక గుల్బెంకియన్ అవార్డు రావడంపట్ల మంత్రివర్గ సమావేశం అభినందన తెలిపింది. టేబుల్ అజెండాగా మరికొన్ని అంశాలపైనా చర్చించారు. అధికారంలోకి వచ్చి నెల రోజులైన దృష్ట్యా పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నెల రోజుల పనితీరుపై చర్చించారు.ప్రభుత్వం పూర్తిగా లోటు బడ్జెట్‌లో ఉందని గ్రహించి మసులుకోవాలని మంత్రులకు కీలక సూచనలు చేసారు. హెచ్‌వోడిలతో సహా శాఖలకు సంబంధించిన అంశాలపై నెల,నెల సమీక్షలు చేపట్టాలని మంత్రులకు ఆదేశాలు జారీ చేసారు. తమ,తమ శాఖలకు చెందిన పరిస్థితిని ప్రజలకు వివరించాలని మంత్రులకు సూచించారు. మంత్రులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాల్సిందేనని స్పష్టం చేసారు. సమావేశంలో పలు అంశాలను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తావించారు.కీలకంగా కాలుష్యం, తరుణ వ్యాధులు,పర్యావరణ పరిరక్షణ అంశాలపై ఆయన చేసిన పలు సూచనలతో సీఎం చంద్రబాబు,మంత్రిమండలి సహచరులు ఏకీభవించారు. మంత్రివర్గ సమావేశంలో ఏపీ అసెంబ్లీ సమావేశాలపై చర్చను నిర్వహించారు.ఈ నెల 22వ తేది నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. మొత్తం 5 రోజులు పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశంపై మంత్రిమండలి కీలకంగా చర్చించింది.ఈ సమావేశాల్లో తొలిరోజున గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.ఈ సమావేశాల్లోనే ప్రభుత్వం అమరావతి,పోలవరం, ఇంధనం, ఆర్థికశాఖ,రెవెన్యూ,సహజవనరులు తది తరశాలపై విడుదల చేసిన ఏడు శ్వేత పత్రాలపైనా అసెంబ్లీలో చర్చించాలని మంత్రి మండలి సమా వేశం నిర్ణయం తీసుకుంది.గత ప్రభుత్వం పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కాల వ్యవధి ఈ నెలాఖరుకు ముగుస్తున్నందున,తిరిగి మరో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెట్టాలా ? ఆర్డినెన్స్ ద్వారా పెట్టాలా ! అనే అంశంపైన మంత్రి మండలిలో కీలకంగా చర్చించారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన విధానాల్లో కీలకం ఇసుక పాలసీలో మంత్రులు, ఎంఎల్‌ఏలు జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీ వెళ్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.పంటల బీమా విషయంలో గత ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా రైతులను మోసగించిందని చంద్రబాబు ఆరోపిం చారు.ఈ అంశంపై కమిటీ వేస్తున్నందున రైతులందరికి న్యాయం జరుగుతుందన్నారు. కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి బియ్యం అక్రమాలపై మంత్రిమండలిలో చర్చజరిగింది.తండ్రి పౌరసరఫరా కార్పొరేషన్ చైర్మన్,కొడుకు ఎంఎల్‌ఏ,ఇంకో కొడుకు రైస్ మిల్లర్లు అసోషియేషన్ చైర్మన్ ఉన్నారని,ఈ ముగ్గురు కలిసి బియ్యం రీసైక్లింగ్ చేసి కిలో రూ.43కి ఎగుమతి చేసారని పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ మంత్రిమండలి ప్రస్తావించారు. గనులు,భూకబ్జాల అంశంపై కమిటీ వేయాలనే అంశంపై మంత్రి మండలిలో చర్చ జరిగింది. ఆగస్టులో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని మంత్రి మండలి సమావేశం నిర్ణయించింది. ఇందుకు మంత్రిమండలి అంగీకరించింది. వచ్చే మంత్రిమండలి సమావేశానికి తాజా విధి, విధానాలతో రావాలని కేబినెట్‌లో నిర్ణయించారు.



అమరావతి నిర్మాణానికి సీఎం చంద్రబాబుకు రూ.రెండు లక్షల విరాళం అందిస్తున్న పెన్షనర్లు

# హస్తినలో ముఖ్యమంత్రి

>>వైసీపీ ప్రచారంచేసే ఫేక్ న్యూస్‌లతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో స్కిల్ సెన్సస్(నైపుణ్య గణన) ప్రారంభించామని చంద్రబాబ వెల్లడించారు.

**అమరావతి నిర్మాణానికి పెన్షనర్లు వితరణ**

ఏపీ ప్రభుత్వ పెన్షనర్లు సంఘం నాయకులు సీఎం చంద్రబాబును నేడు కలుసుకున్నారు. ఆయనకు తమ సంఘం తరపున అమరావతి నిర్మాణానికి రూ.,రెండు లక్షలను అందించారు. వారిని చంద్రబాబు అభినందించారు.రాష్ట్ర పునర్ నిర్మాణంలో తనకు అండగా నిలిచిన పెన్షనర్లు ఆయన ధన్యవాదాలు తెలిపారు,బృహత్తర కార్యక్రమం తలపెట్టిన చంద్రబాబుకు పెన్షనరులంతా ఎప్పుడు అండగా ఉంటా మన్నారు.తమ సమస్యలను పరిష్కరించాలని వారు సీఎం చంద్రబాబును అభ్యర్థించారు. పరిష్కరిస్తామని వారికి చంద్రబాబు వాగ్దానం చేసారు.

# మరో ఐదురోజులు వర్షసూచన

>> రాల్లో కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేసింది. వర్షాలు కారణంగా తరుణ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యఆరోగ్యశాఖ హెచ్చరిస్తోంది.అయితే పలు గ్రామాల్లోను,నగరాల్లోను స్థానిక సంస్థలు వానలతో మురుగుకాల్వలు పొంగడం,చెత్తాచెదారం రోడ్లుపైకి పట్టించుకుని వచ్చినా పట్టించుకోవడంలేదు.ఎక్కడా చూసిన దోమలు,ఈగలు ముసురుకుని ఉంటున్నాయి.

# దోషులపై కఠిన చర్యలు

>> మాట మార్చడంతో ఆచూకీ లభించడం లేదు. గంజాయి, మద్యం, డ్రగ్స్ మత్తులో విచక్షణ కోల్పోయి అత్యాచారాలు చేస్తున్నారు. నిందితులపై తాము చెప్పినట్టే ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి శిక్షలు పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మద్యం మత్తులో ఆరు నెలల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తాం. మైనర్ల పట్ల ఎక్కువగా అత్యాచారాలు జరగడం బాధాకరం. ఇందుకు కారణమైన గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ట్యాబ్‌లు, మొబైల్ ఫోన్ల వినియోగంపైనా దృష్టి పెట్టాలి. పాఠశాలల స్థాయి నుంచే పిల్లలకూ వాటి వినియోగంపైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది ' అని హోం మంత్రి అనిత అన్నారు.

# భారత్ ఆర్థికవృద్ధి 7%

>> 2025లో 7.2శాతంగా ఉంటుందని వివరించింది. వార్షిక జిడిపి వృద్ధి 8శాతం నమోదుకావడం సుస్థిర అభివృద్ధికి నిదర్శనమని ఆర్బీఐ గవర్నర్‌శక్తికాంతదాస్ అన్నారు.



శివలింగంకు చుట్టుకున్న నాగదేవత

# శివలింగంపై నాగుపాము

**శ్రీశైలంప్రాజెక్టు,జులై16,ప్రభాతవార్త:** ఇల కైలాసంగా పేరొందిన శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో శివుని లింగంపై నాగదేవత ప్రత్యక్ష దర్శనంతో శ్రీశైల మల్లన్న భక్తులు ఆద్యాత్మికతతో మురిసారు.ఈ అరుదైన చిత్రం శ్రీశైలంలో పాతళగంగవెళ్లే రోడ్డు మార్గంలోని వజ్రాల గంగమ్మ ఆలయం వెనుక గల చంద్రలింగేశ్వర స్వామి ఆలయంలో చోటు చేసుకుంది.ఈ ఆలయంలో ప్రతిరోజు భక్తులు పూజలు నిర్వహిస్తారు.ఈ నేపథ్యంలోనే భక్తుల ఆలయంలోని స్వామివారి దర్శనంకు వెళ్లినప్పుడు చంద్రలింగానికి చుట్టుకోని నాగదేవత భక్తులకు దర్శనమిచ్చింది.ఈ దృశ్యాన్ని వీక్షించిన భక్తులు మల్లికారు జ్జనుని వద్దకు వాసుకి స్వయంగా వచ్చిందని పులకించారు.ఆ పరమ దేవదేవుని చెంతకు వస్తే తమకు ఇంతటి మహాభాగ్యం దక్కడం ఎంతో అదృష్టంగా భక్తులు భావించి తమ చరవాణిల్లో బంధించుకున్నారు.ఈ నేపథ్యంలోనే విడియే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈ నాగదేవత చాల రోజుల నుండి ఇలా అదే శివలింగానికి చుట్టుకోని పలుమార్లు భక్తులకు దర్శనం ఇచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు.

# కౌన్సిల్ సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్న కుమార్

>> ఆయనను నియమిస్తూ ఏపీ శాసనమండలి నోటిఫికేషన్ జారీ చేసింది. రామాచార్యులు రాజీనామాతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ ప్రసన్న కుమార్‌ను నియమించింది. గతంలో ఆయన సుప్రీంకోర్టు రిజిస్ట్రార్‌గా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్నకుమార్ ఏపీ శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడిని కలుసుకున్నారు. స్పీకరుతో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్నకుమార్ పలు అంశాలపై చర్చించారు. నిష్పక్షపాతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్న కుమార్‌కు స్పీకరు సూచించారు.

# పాత రీయింబర్స్‌మెంట్ అమలుకు చర్యలు

>>చారు. న్యాయపరమైన చిక్కులను తొలగించి, సాధ్యమైనంత త్వరగా పోస్టులను భర్తీచేసేందుకు కసరత్తు చేపట్లాని అన్నారు. రాజీకయ ప్రమేయం లేకుండా పూర్తి పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా పోస్టుల భర్తీ ప్రక్రియ ఉండాలని స్పష్టం చేశారు. యూనివర్సిటీలకు సంబంధించి అకడమిక్, ఎగ్జామినేషన్ షెడ్యూల్ క్యాలెండర్ తయారుచేసి, నిర్ణీత సమయంలో పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటనకు చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గత అయిదేళ్లుగా ప్రవేశాలు తగ్గిపోవటంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేవారు. ఈ విషయమై సీరియస్‌గా దృష్టిసారించి, అడ్మిషన్ల పెంపుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉన్నత విద్యా సంస్థల వివరాలు, మౌలిక సదుపాయాలు, అడ్మిషన్లు, కోర్టు కోసుల వివరాలు తదితర అంశాలన్నింటినీ డ్యాష్ బోర్డులో పొందుపర్చాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ, ఫీజులు ఏమేరకు ఉండాలి, రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీల పనితీరు, అప్రెంటీస్‌షిప్ ఎంటెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్‌కు కళాశాలల ఎంపిక, రాష్ట్రంలోన శ్రీ పొట్టి శ్రీరాములు , అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల ఏర్పాటు చేసే అంశాలపై సమావేశంలో సమీక్షించారు. సమావేశంలో ఉన్నత విద్య కార్యదర్శి సౌరబ్‌గౌర్, కాలేజ్ ఎడ్యుకేసన్ కమిషనర్ పోలా భాస్కర్, ఉన్నత విద్యాశాఖ ఇన్‌చార్జి చైర్మన్ రామ్మోహన్‌రావు, టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ బి.నవ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పరిశ్రమల పురోగతికి చర్యలు: మంత్రి శ్రీనివాస్

>> హాజరయ్యారు. చిన్న పరిశ్రమలు శాఖలో అమలవుతున్నటువంటి కేంద్ర రాష్ట్ర వివిధ పథకాలలు,వాటి పురోగతిపై వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ పథకాల అమలు తీరును పరిశీలించారు. వాటికి సంబంధించి శాఖ పరంగా ప్రభుత్వం దృష్టికి ఏ ఏ అంశాలను నివేదించాలో అధికారులు మంత్రిగారికి వివరించారు. ఎం ఎస్ ఎం ఈ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం రైసింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఆఫ్ ఎం ఎస్ ఎం ఈ ప్రోగ్రామ్ ప్రోగ్రాం పిఎంఈజీపీ ప్రోగ్రాం, క్రెడిట్ గ్యారెంటీ పథకం, ఎం ఎస్ ఎం ఈ టెక్నాలజీ సెంటర్స్, సీఎం విశ్వకర్మ మరియు ఎమ్మెస్ ఎం ఈ పార్కుల పురోగతి పై మంత్రివర్యులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అధికారులకు వివిధ పథకాలపై తగిన సూచనలు అందించారు. ప్రభుత్వ పరంగా తీసుకోవలసిన చర్యలపై కూడా ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని వాటిపై గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం చూపిస్తాను అని అన్నారు. ఈ సమీక్షా సమావేశానికి జి సుదర్శన బాబు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎం శ్రీనివాసులు రెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ ఎంఎస్ఎమ్ఈ డెవలప్మెంట్ కార్పోరేషన్, ఎం శ్రీనివాసరావు జాయింట్ డైరెక్టర్ కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ మరియు వివిధ శాఖలు అధికారులు హాజరయ్యారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 16/07/2024
M.R.P. ₹.2/-

**SINGAM SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 925759
2nd Prize Rs.7000/- 91022
3rd Prize Rs.3500/-
06152 13775 22125 30153 32261
38396 57896 57956 64308 73066
4th Prize Rs.200/-
0065 0159 1071 1094 1926
3119 3673 4389 5535 8438
5th Prize Rs.100/-
0566 2315 3227 3241 5093
5778 6174 6271 8774 9202
6th Prize Rs.50/-
0080 1866 3326 4888 6946 8567
0424 1912 3411 4998 7010 8597
0466 2091 3416 5020 7076 8732
0504 2160 3440 5347 7223 8794
0713 2227 3636 5435 7335 8872
1122 2238 3643 5459 7399 8898
1165 2453 3702 5500 7443 9102
1259 2539 3958 5647 7636 9127
1283 2654 4039 5744 7639 9183
1354 2693 4222 5747 7642 9361
1457 2694 4238 5770 7725 9569
1494 2941 4447 5996 7798 9751
1553 3148 4465 6032 8076 9912
1563 3195 4477 6281 8361 9920
1629 3199 4580 6500 8390 9991
1767 3209 4644 6833 8513
1807 3272 4761 6849 8540

**KUIL SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 341002
2nd Prize Rs.7000/- 60179
3rd Prize Rs.3500/-
13372 27664 38515 52082 57281
72660 85143 92906 94327 95382
4th Prize Rs.200/-
0843 1918 4071 4126 5031
5819 6441 7276 8725 8887
5th Prize Rs.100/-
0231 0816 1940 3949 6559
7261 8346 8998 9094 9464
6th Prize Rs.50/-
0006 1336 3535 5461 7041 8536
0094 1500 3566 5463 7071 8538
0141 1618 3843 5474 7114 8684
0148 1619 3910 5848 7424 8698
0266 1710 4043 5872 7437 8715
0403 1848 4095 5909 7641 8803
0587 1877 4201 5910 7842 9053
0646 1946 4455 6014 7854 9104
0652 2182 4683 6058 7919 9480
0662 2738 4785 6108 7952 9497
0688 2772 4869 6395 8060 9548
0689 2825 5012 6492 8226 9595
0778 3073 5090 6530 8258 9692
0896 3207 5133 6633 8407 9824
0982 3402 5218 6743 8464 9915
1121 3421 5303 6806 8490
1181 3485 5361 6928 8510

**ROSA SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 215927
2nd Prize Rs.7000/- 38676
3rd Prize Rs.3500/-
15807 20205 41227 45155 47520
52586 60073 64167 67238 90897
4th Prize Rs.200/-
0232 1399 2028 4892 5331
6247 7343 8474 9131 9441
5th Prize Rs.100/-
0099 1022 1619 2656 3414
3644 4161 4179 4354 4906
6th Prize Rs.50/-
0057 1589 3369 6021 7230 8970
0131 1671 3802 6070 7288 8989
0136 1728 3945 6122 7488 9177
0225 1743 3978 6454 7615 9295
0384 1867 4032 6555 7680 9304
0473 1966 4563 6650 7780 9390
0510 2116 4754 6653 7820 9416
0568 2269 4762 6664 7927 9439
0681 2294 4847 6680 7942 9518
0758 2435 5075 6939 8167 9752
0822 2628 5115 7003 8366 9764
0884 2648 5120 7005 8368 9834
0964 2683 5487 7062 8605 9887
1120 2872 5699 7069 8815 9929
1194 2927 5772 7129 8822 9964
1345 2952 5943 7135 8842
1445 3074 6018 7155 8891

**DEAR SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 819325
2nd Prize Rs.7000/- 77548
3rd Prize Rs.3500/-
52492 55669 56926 60226 68267
74758 85672 96106 97769 99842
4th Prize Rs.200/-
0428 2974 3759 4131 5402
5673 5932 6229 7393 8919
5th Prize Rs.100/-
1553 1647 1984 2669 4074
4325 5781 6500 9053 9448
6th Prize Rs.50/-
0001 1524 3246 5368 6974 8637
0066 1607 3386 5497 7086 8702
0145 1730 3423 5631 7238 8708
0186 2007 3471 5694 7370 8769
0207 2038 3666 5823 7398 8961
0338 2075 3699 5883 7399 9101
0674 2216 3805 6024 7489 9446
0692 2456 3990 6044 7513 9479
0805 2639 4263 6092 7592 9562
0817 2785 4264 6240 7643 9657
0983 2885 4306 6246 7736 9819
1015 2920 4394 6439 7767 9828
1059 2924 4470 6483 7861 9836
1110 2987 4698 6569 7995 9850
1209 2989 4972 6647 8437 9955
1424 3148 5276 6778 8545
1441 3189 5321 6914 8561

**THANGAM SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 783614
2nd Prize Rs.7000/- 89457
3rd Prize Rs.3500/-
03088 06271 24566 28761 30870
33359 38882 40346 46981 47743
4th Prize Rs.200/-
0838 2542 2765 4067 4902
5673 8529 8770 9366 9978
5th Prize Rs.100/-
0803 2346 4104 5040 6762
7674 7994 8273 8934 9500
6th Prize Rs.50/-
0066 1658 3615 5370 7012 8605
0106 1715 3884 5488 7018 8691
0142 1930 4110 5513 7054 8727
0220 1990 4114 5679 7060 8810
0363 2153 4235 5683 7082 8819
0484 2214 4324 5817 7177 8895
0586 2379 4326 5966 7182 9060
0644 2410 4328 6112 7215 9097
0664 2739 4405 6217 7433 9347
0771 2804 4439 6275 7439 9449
0847 2817 4468 6363 7451 9456
0860 2868 4614 6489 7720 9518
0885 2924 4624 6574 8082 9529
1099 3114 4705 6601 8133 9639
1133 3301 4944 6670 8406 9877
1526 3307 5098 6817 8417
1655 3384 5367 6961 8554

**NALLANERAM SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 927143
2nd Prize Rs.7000/- 73848
3rd Prize Rs.3500/-
01394 03851 14042 20360 21370
49244 54994 59197 61632 67922
4th Prize Rs.200/-
0957 1345 4666 5193 6310
7012 8012 8578 9273 9588
5th Prize Rs.100/-
2696 3202 4328 6258 6635
8321 8816 8835 8897 9028
6th Prize Rs.50/-
0200 1937 3958 6082 7848 9046
0492 2173 4012 6246 7942 9070
0596 2209 4044 6265 7953 9143
0615 2268 4357 6303 7980 9148
0674 2595 4395 6447 8043 9195
0769 2634 4417 6687 8136 9267
0970 2952 4440 6735 8357 9283
1005 2991 4568 6774 8474 9450
1075 2997 4786 6800 8490 9578
1083 3117 4789 6874 8524 9593
1271 3233 4844 7272 8567 9700
1508 3268 5231 7449 8670 9793
1524 3308 5313 7526 8776 9802
1582 3553 5699 7545 8798 9856
1663 3623 5726 7567 8898 9970
1733 3922 5824 7753 9004
1797 3950 6055 7821 9029

## THE GOVERNMENT OF BODOLAND
Results of 16/07/2024
M.R.P. ₹.2/-

**KUMARAN SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 629879
2nd Prize Rs.7000/- 42865
3rd Prize Rs.3500/-
26973 33388 45647 47590 49452
56841 60594 76949 78740 96617
4th Prize Rs.200/-
0317 1834 3179 3530 4387
4426 4465 5907 7713 9564
5th Prize Rs.100/-
0134 2003 2534 4679 6508
6970 7671 8380 9125 9361
6th Prize Rs.50/-
0060 1483 3365 5428 6730 8518
0265 1492 3394 5449 6744 8565
0312 1658 3521 5653 6754 8631
0385 1743 3712 5757 6842 8705
0413 1798 3769 5807 6999 8793
0601 2087 3865 5824 7526 8815
0828 2112 3978 5890 7539 8831
0867 2327 4058 5969 7551 8860
0914 2829 4297 6070 7574 8872
0999 3013 4334 6072 7583 9064
1009 3020 4377 6116 7605 9118
1062 3134 4614 6117 7647 9156
1102 3198 4669 6199 7674 9418
1245 3219 4779 6413 7737 9557
1257 3284 5056 6483 8247 9946
1286 3291 5157 6530 8398
1411 3306 5193 6546 8515

**VISHNU SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 234830
2nd Prize Rs.7000/- 75670
3rd Prize Rs.3500/-
12624 30172 31140 34073 44916
50995 54501 61055 81999 90700
4th Prize Rs.200/-
0934 1310 1455 3224 4691
6726 7125 7237 7484 9926
5th Prize Rs.100/-
0085 0582 0920 1608 3852
3919 4679 4769 6127 7510
6th Prize Rs.50/-
0079 1213 2909 4963 6424 8684
0092 1226 3263 5152 6485 8691
0110 1482 3339 5310 6488 8873
0133 1654 3603 5352 7174 8939
0153 1799 4035 5392 7263 9024
0326 1843 4053 5393 7377 9136
0419 1980 4108 5412 7637 9141
0446 2009 4242 5455 7786 9418
0462 2040 4262 5499 8089 9533
0463 2276 4321 5626 8202 9719
0477 2349 4584 5636 8208 9786
0530 2387 4607 5995 8246 9812
0638 2508 4687 6134 8303 9840
0717 2567 4728 6145 8432 9862
0986 2675 4868 6170 8597 9880
1125 2764 4923 6284 8628
1197 2901 4957 6339 8654

**SWARNALAXMI SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 351625
2nd Prize Rs.7000/- 84200
3rd Prize Rs.3500/-
16633 27273 27815 49182 49622
49949 62272 73865 84480 95620
4th Prize Rs.200/-
0540 0596 0737 3567 6087
6108 6972 7227 7937 8138
5th Prize Rs.100/-
0909 1468 4207 4440 5781
7489 8832 8924 9752 9906
6th Prize Rs.50/-
0060 1665 2932 4834 6052 7976
0071 1669 2981 4854 6058 8036
0120 1701 3067 4858 6127 8082
0164 1946 3558 4920 6129 8508
0302 1970 3767 5081 6162 8703
0331 1974 3872 5181 6228 8786
0466 2147 3873 5259 6232 8842
0770 2228 4051 5291 6349 8993
0809 2332 4054 5309 6420 9008
0838 2370 4449 5361 6466 9088
0957 2446 4497 5401 6874 9303
1013 2580 4504 5545 7185 9480
1096 2672 4651 5648 7310 9677
1183 2674 4661 5823 7467 9687
1220 2744 4751 5836 7574 9734
1305 2760 4758 5887 7622
1502 2929 4808 5921 7726

**LION SERIES Dr No:3**
1st Prize Rs.100000/- 237478
2nd Prize Rs.7000/- 94179
3rd Prize Rs.3500/-
15601 26611 37735 48491 59438
61354 61864 72351 83548 83866
4th Prize Rs.200/-
1280 2517 2689 3440 5189
5812 6015 6497 7258 7986
5th Prize Rs.100/-
0027 0585 1406 2013 5333
5914 7431 7879 9465 9740
6th Prize Rs.50/-
0058 1759 3504 5772 7697 8522
0096 1770 3763 5841 7716 8572
0225 1898 4315 5859 7864 8698
0244 1981 4330 6044 8021 8700
0718 2037 4348 6416 8140 8818
0889 2040 4513 6473 8219 9108
0923 2194 4559 6500 8295 9281
0947 2291 4597 6778 8317 9333
0982 2379 4787 7035 8359 9344
1016 2385 4830 7062 8413 9626
1035 2574 4996 7111 8450 9761
1176 2616 5037 7188 8462 9806
1219 2860 5071 7290 8472 9812
1331 2870 5267 7425 8476 9850
1658 3094 5355 7470 8487 9969
1673 3253 5658 7540 8489
1745 3399 5701 7671 8519

## THE GOVERNMENT OF BODOLAND
Results of 16/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:16/07/24

**NAGARAJA SERIES Dr No:3**
1st Prize Rs.5000/- N 371685
2nd Prize Rs.1000000/- 224570
3rd Prize Rs.7000/- 31700
4th Prize Rs.3500/-
03708 15928 29744 32636 37435
44229 68290 74033 90575 97476
5th Prize Rs.200/-
0727 0952 2662 3784 6294
6537 7467 8019 8949 9293
6th Prize Rs.100/-
0474 2188 2218 2708 2776
3305 3659 5594 7738 8038
7th Prize Rs.50/-
089 127 274 301 465
510 630 741 826 922
8st Prize Rs.100000/- 371685
9st Prize Rs. 50000/- 71685
10st Prize Rs. 30000/- 1685
11st Prize Rs. 1000/- 685
12st Prize Rs. 100/- 85
13st Prize Rs. 10/- 5

**FUTURE SERIES Dr No:3**
1st Prize Rs.5000/- F 743244
2nd Prize Rs.1000000/- 663988
3rd Prize Rs.7000/- 14406
4th Prize Rs.3500/-
05590 14221 22245 23411 31861
33794 44698 88012 95230 96982
5th Prize Rs.200/-
0877 2173 5336 5504 5529
7799 8046 8765 9749 9808
6th Prize Rs.100/-
0038 0451 2486 4723 5434
5622 6946 7149 8080 8408
7th Prize Rs.50/-
060 196 293 347 465
520 634 766 840 900
8st Prize Rs.100000/- 743244
9st Prize Rs. 50000/- 43244
10st Prize Rs. 30000/- 3244
11st Prize Rs. 1000/- 244
12st Prize Rs. 100/- 44
13st Prize Rs. 10/- 4

# శ్రీశైలం,సాగర్‌నుంచి నీరు విడుదల

**విజయవాడ.జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాలకు నీటి విడుదల కోసం కృష్ణా నదీ యాజమాన్య బోర్డు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీశైలం,సాగర్‌లో ఉన్న 9.914 టీఎంసీలు తెలంగాణా,ఏపీకి కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు ఏపీకి 4,500ల టీఎంసీలు. తెలంగాణాకు 5,414 టీఎంసీల నీటిని కేటాయించింది. శ్రీశైలం నుంచి పవర్ హౌసెస్ ద్వారానే నీరు విడుదల చేయాలని బోర్డు పేర్కొంది. బుధవారం నుంచి నీటి విడుదల కృష్ణానదీ యాజమాన్య బోర్డు అనుమతినిచ్చింది. మంచినీటి అవసరాలకే ఈ వాటర్‌ను వినియోగించాలని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.

# సీఎంఒ చీఫ్ సెక్యూరిటీ అధికారిగా డీఎస్పీ యశ్వంత్ నియామకం

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం చీఫ్ సెక్యూరిటీ అధికారిగా జమ్మలమడుగు డీఎస్పీ యశ్వంత్‌ను ప్రభుత్వం నియమించింది. సార్వత్రిక ఎన్నికల ముందు జమ్మలమడుగు డీఎస్సీగా యశ్వంత్ బాధ్యతలు చేపట్టారు.ఎన్నికల నిక్కచ్చి జరిపారని యశ్వంత్‌పేరు పొందారు. నిజాయితీగా విధులు నిర్వహించడంతో ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం చీఫ్ సెక్యూరిటీ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.యశ్వంత్‌కు డీఎస్పీగా పలు ప్రాంతాల్లో బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారు.పూత్తురు డీఎస్పీగా పనిచేసిన సమయంలో ఎర్రచందనం స్మగర్లను చాకచక్యంగా పట్టుకుని అరెస్ట్ చేసారు.రాష్ట్రంలో సమస్యాత్మకంగా పేరొందిన జమ్మలమడుగు సబ్ డివిజన్‌లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వర్తించారు.దీంతో ఆయన పోలీసు ఉన్నతాధికారులు నుండి ప్రశంసలు అందుకున్నారు. సీఎం చంద్రబాబు స్వయంగా తన కార్యాలయం అంతరంగిక ముఖ్యరక్షణాధికారిగా డీఎస్పీ యశ్వంత్‌ను నియమించాలని డీజీపీని కోరినట్లు ప్రచారం జరుగుతుంది.

# నీట్ యుజి పేపర్ లీక్ కేసు.. మరో ఇద్దరిని అరెస్టు చేసిన సిబిఐ

**న్యూఢిల్లీ, జులై 16:** దేశవ్యాప్తంగా ఎంబిబిఎస్, బిడిఎస్ తదితర మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్ యుజి 2024 పేపర్ లీకేజీ అంశం ప్రస్తుతం దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. ఈ అంశంపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) ముమ్మరంగా దర్యాప్తు చేపడుతోంది. ఇప్పటికే కేసుతో సంబంధం ఉన్న పలువురిని అరెస్ట్ చేసి విచారిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో ఇద్దరిని సిబిఐ అరెస్టు చేసింది.

# రాజధానిని జాతీయ రహదారితో అనుసంధానం దిశలో ప్రణాళిక

**విజయవాడ.జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధానికి జాతీయ రహదారిని అనుసంధానం చేయాలని సీఆర్డీఏ(క్రడా) కీలక నిర్ణయం తీసుకుంది.ఇందుకు ప్రభుత్వం కుడా సమ్మతించింది. జాతీయరహదారితో సీడ్ యాక్సిస్ రోడ్డు తరహాలో మరో రెండు రోడ్ల నిర్మాణానికి సీఆర్డీఏ ప్రణాళికలు రూపొందిస్తుంది. ప్రస్తుతం ఉన్న సీడ్ యాక్సిస్ రోడ్డుతో అదనంగా రాజధానిలోని ఈ -11,ఈ-13 రోడ్లను కుడా 16వ జాతీయ రహదారికి లింక్ చేసేలా చర్యలు తీసుకుంటుంది. ఈ రెండు రోడ్లను చెన్నయి- కోల్‌కత్తా జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా ప్లాన్లు చేస్తోంది.మంగళగిరి ఎయిమ్స్ కోసం అబివృద్ది చేసిన రోడ్ల మాదిరిగా కొండ అంచు నుంచి రహదారిని నిర్మించేలా సీఆర్డీఏ ప్రణాళిక సిద్ధం చేస్తోంది.

# 21న పార్లమెంటు అఖిలపక్ష సమావేశం

**న్యూఢిల్లీ,జులై 16:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఈనెల 21వ తేదీ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్ష నేతగా ఎంపి రాహుల్‌గాంధీ మొట్టమొదటిసారిగా ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. అన్ని పార్టీల నేతలను ఆయన కలుసుకునేందుకు ఇదొక అవకాశం అని పార్టీ భావిస్తోంది. ఈనెల 22వ తేదీనుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలుప్రారంభం అవుతాయి. ఆగస్టు 12వ తేదీ ముగుస్తాయి. కేంద్ర బడ్జెట్‌ను ఈనెల 23వ తేదీ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులోప్రవేశపెడతారు. అలాగే 21వ తేదీని పార్టీ అమరవీరుల దినోత్సవంగా కూడా పాటిస్తోంది. 13 మంది కాంగ్రెస్ మద్దతుదారులను 1993జులై 21వ తేదీ కోల్‌కత్తా పోలీసులు కాల్పుల్లో మరణించారు. రాష్ట్ర సచివాలయం రైటర్స్ బిల్డింగ్స్‌కు మార్చ్‌గా వెళుతున్న సందర్భంగా ఈ కాల్పులుజరిగాయి. సిపిఎం ఆధ్వర్యంలోని వామపక్ష ఫ్రంట్ ఆనాడు అధికారంలో ఉంది. మమతా బెనర్జీ ఆనాడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 17-07-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి రా.9.03
అనూరాధా రా.3.12
వర్జ్యం ఉ.6.23-8.03
దు.ఉ.11.55-12.47
శుభసమయం : ఉ.9.00-9.30,
సా.5.30-6.20
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు ప్రారంభిస్తారు. వస్తు కొనుగోలు చేస్తారు. ప్రముఖుల కలయిక.

**వృషభం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుతుంది. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆప్తుల నుండి అరుదైన ఆహ్వానాలు అందును.

**కర్కాటకం:** ఇంటర్వ్యూలు అందుతాయి. పనుల్లో పురోగతి సాధిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు.

**సింహం:** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**తుల :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగపడుతుంది.

**వృశ్చికం:** నూతన పరిచయాలు పెరుగుతాయి. నిరుద్యోగులకు కొత్త అవకాశాలు పొందుతారు.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్త అవసరం.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. జీవితభాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**కుంభం:** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :** సన్నిహితుల సాయంతో ముందుకు సాగుతారు. తగాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## సీమ మీదుగా బెంగళూరు-గుల్బర్గా మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జులై 16 ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, యాత్రికుల సౌకర్యార్థం రైల్వే శాఖ బెంగుళూరు-గుల్బర్గా-బెంగుళూరు మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06533 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19న, శుక్రవారం రాత్రి 8:00 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి, శనివారం ఉదయం 7:45 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06534 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈ నెల 20న శనివారం ఉదయం 9:30 గంటలకు గుల్బర్గా నుంచి బయల్దేరి, అదే రోజు 8:30 గంటలకు బెంగుళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో యలహాకం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆధోని, మంత్రాలయంరోడ్, రాయచూర్, యాద్గిర్, షాహాబాద్ స్టేషన్‌లలో నిలుస్తాయి.

## ఉగ్రవాదుల దాడిలో సంతబొమ్మాళి మండల వాసి మృతి



**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), జూలై 16 ప్రభాతవార్త** జమ్మూ కాశ్మీర్‌లో దోడా జిల్లాలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో చెట్లతాండ్ర గ్రామానికి చెందిన డొక్కరి రాజేష్ (25) జవాన్ వీరమరణం పొందారు. మృతుడు రాజేష్‌కు తల్లి దండ్రులు పార్వతి, చిట్టివాడు, డిగ్రీ పూర్తి చేసిన తమ్ముడు మధుసూదనరావు ఉన్నారు. అందరితో కలివిడిగా ఉండే రాజేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దేశ రక్షణ కోసం ఉగ్రవాదుల కాల్పులలో హోరాహోరీగా పోరాడి అసువులు బాసిన రాజేష్ మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అలాగే చెట్లతాండ్ర పంచాయతీ సర్పంచ్ పంగ అసిరినాయుడు రాజేష్ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ టెక్కలి నియోజకవర్గంలో నందిగాం మండలానికి చెందిన సనపల జగదీశ్వరరావు రాజేష్ కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఎసిబి దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో గుబులు!

- సాంకేతికతను వినియోగించుకొని నేరుగా ఖాతాల్లోకి లంచం డబ్బుల మళ్లింపులు
- అవినీతిపై ఎబిసి అధికారులు సుమోటాగా స్పందించి దాడులు చేయాలంటున్న ప్రజలు

**ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త** అవినీతి నిరోధకశాఖ అధికారులు దాడిచేసి (ఏసీబీ) వజ్రకరూరు మండల తహశీల్దార్ మహమ్మద్ రఫీను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడంతో ఉరవకొండ ప్రాంతంలోని అవినీతి అధికారుల గుండెల్లో గుబులు మొదలైంది. ప్రతి పనికీ ప్రజలను జలగల్లా పట్టి పీడిస్తున్న కొందరు అధికారులకు ఏసీబీ భయం పట్టుకుంది. తమపైన ఎవరైనా పిర్యాదు చేస్తారేమోనని, ఇదివరకే చేశారమోనని లోలోన మదనపడుతున్నట్లు తెలుస్తోంది. అయితే కొందరు అవినీతి అధికారులు మాత్రం ఏసీబీ అధికారులు తమను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడానికి వీలు లేనివిధంగా జాగ్రత్తలను ముమ్మరం చేసినట్లు సమాచారం. సాంకేతిక కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో అధికారులు దాన్ని ఆసరాగా చేసుకొని తమ చేతికి అవినీతి మరకలు అంటకుండా జాగ్రత్తగా లక్షలాది రూపాయలను అక్రమంగా సంపాదించుకొంటున్నట్లు తెలుస్తోంది. పని చేయడం కోసం లంచాన్ని కార్యాలయంలోని కిందస్థాయి సిబ్బందితో డిమాండ్ చేయించి వారి ద్వారానే మొత్తం లావాదేవీలు జరిపి చేతులు దులుపుకొంటున్నట్లు తెలుస్తోంది. ఎప్పుడైనా ఏసీబీ అధికారులు దాడులు చేసినా మాకేమీ సంబంధంలేదని నెపాన్ని సిబ్బందిపై నెట్టేలా చాకచక్యంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. లంచం డబ్బును నేరుగా తీసుకోకుండా డిజిటల్ మనీగా వివిధ అకౌంట్లకు జమ చేయించడం ఇటీవలి కాలంలో అధికమైందని తెలుస్తోంది. వజ్రకరూరు తహశీల్దార్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్న క్రమంలో లంచం డబ్బులు ఫోన్ పే ద్వారా సన్నిహితుడి ఖాతాకు మళ్లించుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. నిత్యం ప్రజలతో సంబంధాలు కల్గిన విద్యుత్, రెవిన్యూ, రిజిస్ట్రేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, డ్వామా, పోలీస్ తదితర కార్యాలయాల్లో లంచావతారాలు అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. మిగిలిన కొన్ని కార్యాలయాల్లో సీజన్లకు తగ్గట్టు కొందరు అధికారుల వసూళ్ళు కొనసాగుతున్నట్లు సమాచారం. కొందరు అధికారులు లంచం డబ్బుల వసూళ్ళకు కిందిస్థాయి సిబ్బందితోపాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కొందరు ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులను మధ్య వర్తులుగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఉరవకొండ ప్రాంతంలో పనిచేసిన, పని చేస్తున్నటు వంటి అధికారులు బినామీల పేరుతో కోట్లాది రూపాయల ఆస్తులను కూడగట్టుకున్నట్లు తెలుస్తోంది. ఏసీబీ అధికారులు ఉరవకొండ ప్రాంతంలో నిర్వహించిన దాడులను ఒకసారి పరిశీలిస్తే బాధితులు పిర్యాదులకు మాత్రమే స్పందించినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, అక్రమాలు, ప్రభుత్వ ఆస్తులు, కోట్లాది రూపాయలు విలువచేసే భూములు, సహజ వనరులు ఇసుక, మట్టి, ఖనిజ సందప దోపిడీలకు గురవుతున్నాయని పత్రికల్లో కథనాలు వచ్చినపుడు వాటిని సుమోటోగా తీసుకొని లోతుగా విచారించి అవినీతి అధికారులను పట్టుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. కొందరు అవినీతి అధికారులు ఏసీబీ కదలికపై కూడా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నారంటే వారి నెట్‌వర్క్ ఎంతవరకు ఉందో అర్థమవుతోంది. అవినీతి అధికారులు చట్టబద్ధంగా చేయాల్సిన పనులు చేయడానికి కూడా డబ్బులివ్వాలని పీడిస్తున్నా ఎవరికి పిర్యాదు చేయాలో, ఏసీబీ అధికారులను ఎలా సంప్రదించాలో తెలియని సామాన్యులు గత్యంతరంలేని పరిస్థితుల్లో వారడిగిన డబ్బులను ముట్టజెప్పి పనులు చేయించు కొంటున్నారు.

# రేపు శ్రీవారి ఆర్జితసేవా టిక్కెట్లు, అక్టోబర్ కోటా విడుదల

- 22న వర్చువల్ ఆర్జితసేవా టిక్కెట్లు,23న అంగప్రదక్షణ

**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా ,వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు రానున్న అక్టోబర్‌నెలకు సంబంధించిఆన్‌లైన్‌లో 18వతేదీ గురువారం ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ డిప్ విధానంలో,కొన్నిసేవలు భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పిస్తున్నారు. 18వతేదీ గురువారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో టిటిడి టిక్కెట్లు విడుదల చేస్తోంది. 20వతేదీ ఉదయం 10గంటల నుండి22వతేదీ సోమవారం మధ్యాహ్నం 12గంటల లోపుసొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టిక్కెట్లు మంజూరవుతాయి భక్తులు అన్ని రకాల ఆర్జిత సేవాటిక్కెట్లు ఆన్‌లైన్‌లోహెచ్‌టిటిపిఎస్://టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"వెబ్‌సైట్ ద్వారా బుక్‌చేసుకోవాల్సి ఉంటుంది.

**- ఆర్జితసేవల టిక్కెట్లు బుకింగ్ ఇలా:** తిరుమల ఆలయంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం,తోమాల,అర్చన,అష్టదళపాదపద్మారాధన, నిజపాదదర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ సేవలను బుక్‌చేసుకునేందుకు 18వతేదీ ఉదయం 10గంటల నుంచి 20వతేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. టిక్కెట్లు పొందినవారి జాబితాను 22వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు నగదు చెల్లించి టిక్కెట్లు ఖరారుచేసుకోవాలి. గృహస్థులకు ఎస్ఎంఎస్,ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్ర దీపాలంకరణసేవ టిక్కెట్లను భక్తులు ఈనెల 22వతేదీ సోమవారం ఉదయం 10గంటలకు గృహస్థభక్తులు బుక్‌చేసుకోవచ్చు. వర్చువల్ సేవా టిక్కెట్లు 22న మధ్యాహ్నం 3గంటలకు విడుదలచేస్తారు. 23న ఉదయం 10గంటలకు అంగప్రదక్షణ టోకెన్లు, ఉదయం 11గంటలకు శ్రీవాణి ట్రస్టు దాతల టిక్కెట్లు, గదుల కోటాను విడుదల చేస్తారు. 23న మధ్యాహ్నం 3గంటలకు దివ్యాంగులు ,వృద్ధుల దర్శనం టిక్కెట్ల కోటాను విడుదల చేస్తారు.24వతేదీ ఉదయం 10గంటలకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్ల కోటా విడుదలవుతుంది. ఇక అక్టోబర్ నెలకు సంబంధించి శ్రీవారిసేవా కోటా, నవనీతసేవ, పరకామణి సేవ టోకెన్ల కోటాను 27వతేదీ ఉదయం 11గంటలకు, మధ్యాహ్నం 12గంటలకు,పరకామణి సేవమధ్యాహ్నం 1గంటకు విడుదల చేస్తారు.

## వైద్య పరీక్షల అనంతరంకర్నూలు ఎసిబి కోర్టుకు తహశీల్దార్

- కార్యాలయంతోపాటు నంద్యాలలో తహశీల్దార్ ఇంట్లోనూ సోదాలు




తహశీల్దార్ మహమ్మద్ రఫీను వైద్య పరీక్షల నిమిత్తం తరలిస్తున్న ఏసీబీ అధికారుల బృందం

**ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త** మ్యుటేషన్ కోసం 65వేల రూపాయలు లంచం తీసుకొంటూ పట్టుబడిన వజ్రకరూరు తహశీల్దార్ మహమ్మద్ రఫీను ఏసీబీ అధికారులు మంగళవారం కర్నూల్ ఏసీబీ కోర్టుకు తరలించారు. సోమవారం సాయంత్రం తహశీల్దార్ కార్యాలయంపై దాడులు నిర్వహించి తహశీల్దార్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ జెస్సీ ప్రశాంతి నేతృత్వంలోని బృందం రాత్రంగా కార్యాలయంలో ఉండి ఉదయాన్నే మరోమారు తనిఖీలు నిర్వహించారు. మార్టిగేజ్, రిజిస్ట్రేషన్ చేసిన రైతు ఆదినారాయణరెడ్డిను పిలిపించి సమగ్ర వివరాలు సేకరించినట్లు సమాచారం. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో మ్యుటేషన్‌కు వచ్చిన దరఖాస్తులు, ఇతరత్రా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం తహశీల్దార్‌ను వైద్య పరీక్షల నిమిత్తం గుంతకల్లు ఏరియా ఆసుపత్రికి తరలించి తిరిగి తహశీల్దార్ కార్యాలయం చేరుకొని మధ్యాన్నం ఏసీబీ కోర్టులో హాజరుపర్చడానికి కర్నూల్‌కు తరలించారు. కాగా లంచం తీసుకొంటూ ఏసీబీకు పట్టుబడిన తహశీల్దార్ మహమ్మద్ రఫీకు చెందిన నంద్యాలలోగల నివాసగృహంలోనూ ఏబీసీ అధికారులు తనిఖీ చేసినట్లు సమాచారం.

## ఘనంగా ప్రముఖ కవి గుంటూరు శేషేంద్ర శర్మ చిత్రపటం ఆవిష్కరణ



**తోటపల్లిగూడూరు,(నెల్లూరు) జులై 16, ప్రభాతవార్త** ప్రముఖ కవి అంతర్జాతీయ కీర్తి గడించిన గుంటూరు శేషేంద్ర శర్మ చిత్రపటాన్ని తోటపల్లి గూడూరు గ్రంథాలయంలో ఆవిష్కరించారు. మంగళవారం రచయితలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి కుమార్ రాజా ఈ చిత్రపటాన్ని ఆవిష్కరించి ఉపన్యసించారు. ముందుగా స్థానిక ఎంపిడిఓ చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పలమనేరు బాలాజీ చిత్రపటాన్ని వారికి అందజేసారు. అనంతరం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ స్వగ్రామమైన తోటపల్లి గూడూరులో వారి చిత్రపటాన్ని ఆవిష్కరించడం అరుదైన సంఘటన అని అన్నారు. అంతే కాకుండా గ్రంథాలయంకు శేషేంద్ర పేరు పెట్టేందుకు కూడా కృషి చేస్తానని అన్నారు. జిల్లాలోని రచయితలు దాదాపు 150 పుస్తకాలు గ్రంథాలయంకి బహుమానంగా అందజేయడం కూడా అభినందనీయమన్నారు. పలమనేరు బాలాజీ మాట్లాడుతూ ప్రఖ్యాతి గాంచిన శేషేంద్ర స్వగ్రామంలో ఈ కార్యక్రమం నిర్వ హించడం చాలా ఆనంద దాయకమన్నారు. ఇలాగే వారి సాహిత్యాన్ని కూడా ప్రజల్లోకి, ముఖ్యంగా యువకు తీసుకెళ్లేందుకు జిల్లా రచం ుతలు కృషి చేయాలని కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా, చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు తోటపల్లి గూడూరు ఎంపిడిఓ పలమనేరు బాలాజీతో పాటు కవులు ఈతకోట సుబ్బారావు, పాతూరి అన్నపూర్ణ, గోవిందరాజులు సుభద్రాదేవి, పెరుగు రామకృష్ణ, అవ్వారు శ్రీధర్ బాబు, పాయసం సుబ్రమణ్యం, గుండాల నరేంద్ర బాబు, బి. శ్రీమన్నారాయణ టేకుమళ్ళ వెంకటప్పయ్య, గ్రంథాలయం అధికారి మానస, శేషేంద్ర శర్మ, కుటుంబ సభ్యులు గుంటూరు సుబ్రమణ్యం, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ సమాధిని సందర్శించిన పలువురు ఎమ్మెల్యేలు

**అనంతపురం, జులై 16 ప్రభాతవార్త బ్యూరో** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ షమాధి నాగపూర్‌లో ఉంది. అంబేద్కర్ సమాధిని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు మంగళవారం సందర్శించి నివాళులు అర్పించారు. అదే విధంగా మీ దయ వల్లే మేము రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఎమ్మెల్యేలుగా, ఎంపిలుగా ఉన్నావ ంటే మీరు పెట్టిన బిక్ష అని అభిప్రాయపడ్డారు. బడుగు బలహీన వర్గాల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి దళితులుగా ఎమ్మెల్యేలుగా ఎంపిలుగా ఉన్నారంటే ఆ రోజు అంబేద్కర్ చేసిన కృషి అని చెబుతూ అంబేద్కర్ సమాధిని సందర్శించారు.

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను సన్మానించిన విశ్రాంతి ఉద్యోగులు

**విజయవాడ, జులై 16, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగస్తులు తమ కార్యాలయంలో నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగస్తులకు ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి విశ్రాంతి ఉద్యోగులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వెచ్చ ఉమా మహేశ్వర గుప్తా అధ్యక్షతన సభ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగస్తుల సమస్యలను అన్నిటిని పరిష్కరించే దిశగా ఉద్యోగస్తుల సమస్యలను అన్నిటిని పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా చూస్తానని విశ్రాంతి ఉద్యోగస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు నీల కంఠయ్య నంది గామ ఎమ్మెల్యే స్వర్గీయ తంగిరాల ప్రభాకర్ ఔన్నత్యం గురించి సభలో వక్తలు ప్రస్తావిస్తూ. ఆయన స్ఫూర్తి దిశలో సౌమ్య వ్యవహరించాలని వక్తలు కోరారు. గతంలో ఆమె ఎం ఎల్ఏగా చేసిన అభివృద్ధిని ప్రజలు మరచి పోలేద న్నారు. ఎంతో ధైర్యం తో ఆమె పదవి లేకున్నా, విపక్షంలో ఉండి, ప్రజాసమస్యల కోసం గత అయి దేళ్ళుగా చేసిన కృషి మరువలేని దన్నారు. అంతర్జాతీయ హోమియో వైద్యనిపుణులు, సాహిత్యాభిలాషి డాక్టర్ కాపా భానుప్రసాద్,సుప్రసిద్ధ రచయిత, చారిత్రక పరిశోధకుడు డాక్టర్ లగడపాటి సంగయ్యతో పాటు సంఘ కార్యదర్శి కె వి ఎస్ ప్రసాద్, మండాది వెంకటేశ్వరరావు కామసాని సత్యవతి నందిగామ తొలి మహిళా సర్పంచి శాఖమూరి స్వర్ణలత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



తంగిరాల సౌమ్యను సత్కరిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

## మంత్రి అనగానిని కలిసిన అధికారులు



మంత్రి అనగానిని కలిసిన భూ పరిపాలన ప్రధాన కమీషనర్ జయలక్ష్మి

**విజయవాడ.జూలై 16,ప్రభాతవార్తప్రతినిధి:** రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో మంగళవారం భూ పరిపాలన ప్రధాన కమీషనర్ (సిసిఎల్ఎ) జి.జయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. భూ చట్టాల అమలు తీరుపై జయలక్ష్మితో ఆయన చర్చించారు. ఆమెకు పలు సూచనలు, సలహాలు మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ ఇచ్చారు విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు, ఏపీ సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌లు కలుసుకుని అభినందించారు.

# తిరుమల సమాచారం

## కన్నులపండువగా సాగిన పురుషోత్తముని పుష్పపల్లకీసేవ



**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంతవాసుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పించే నిలువుదోపిడీ మొక్కులేకాదు......గోవింద నామస్మరణంతోబాటు సువాసనల పుష్పాలు అంటే మహాప్రీతి. అలాంటిది ఆణివార ఆస్థానం రోజు వార్షిక ఆదాయం లెక్కలు చూసుకున్న తరువాత సాయంత్రం చల్లటిగాలులు వీస్తుండగా శ్రీదేవిభూదేవి సమేతుడై మలయప్పస్వామి విశేషాభరణాల అలంకృతుడై వాహనమండపం వద్దనుండి పుష్పపల్లకిని అధిరోహించారు. మంగళవారం సాయంత్రం రకరకాల సువాసనల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన పుష్పపల్లకిపై ఉభయ దేవేరులతో స్వామివారిని వేంచేపు చేశారు. అక్కడ ఆలయ అర్చకులు, జీయంగార్లు భక్తుల గోవిందనామస్మరణల నడుమ కర్పూర హారతులిచ్చారు. అక్కడ నుండి చల్లటిగాలులు వీస్తుండగా మలయప్పస్వామి దేవేరులతో కలసి ఆలయం ముందుకు వచ్చి సర్కార్ హారతిని అందుకున్నారు. అక్కడ నుండి భక్తులు పుష్పపల్లకిని లాగుతుండగా ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. తనను శరణుజొచ్చిన భక్తులకు తాను ఎల్లవేళలా తోడుంటానని వరదహస్తం చూపుతూ కర్పూర హారతులు అందుకున్నారు.

మాఢవీధుల్లో ఊరేగిన పుష్పపల్లకి అనంతరం వాహనమండపం వద్దకు చేరుకుంది. ఆణివార ఆస్థానాన స్వామివారి వాహనసేవ వీక్షణం వేయికళ్ళుం ునా చాలవన్నట్లు అనుభూతి మిగిలింది. పుష్పపల్లకి ముందు శ్రీమహావిష్ణువు, మహా లక్ష్మి, దశావతారాలు అలంకరణలు పుష్పాలతో రూపుదిద్దారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ జె. శ్యామలరావు దంపతులు, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోక నాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణు గోపాలదీక్షితులు, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సునీల్‌రెడ్డి, అర్చకులు ,భక్తులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకన్నకు శ్రీరంగం నుండి పట్టువస్త్రాలు

- తమిళనాడు ఆలయ అధికారులు సమర్పణ



**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** సౌరమానాన్ని అనుసరించి తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరిరోజు నిర్వహించే కొలువుకావడంతో ఆణివార ఆస్థానంగా పేరు వచ్చింది. ఈ సందర్భంగా తిరుమల ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా జరిపించే ఈ ఆస్థానం రోజు తమిళనాడు శ్రీరంగం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం రంగనాథస్వామి నుండి శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మంగళవారం ఉదయం తమిళనాడు దేవాదాయశాఖా మంత్రి శేఖర్‌బాబు, ప్రభుత్వ దేవాదాయశాఖ ప్రత్యేక కార్యదర్శి కుమార గురుబాలన్, శ్రీరంగం ఆలయ ఆలయ జాయింట్ కమిషనర్ మారియప్పన్ ఆరు పట్టువస్త్రాలను భక్తితో తీసుకువచ్చారు. తిరుమలలోని పెద్దజీయం స్వామి మఠంలో ఉంచి ఈ సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ పెద్దజీయం గారికి పట్టువస్త్రాలను అందజేయడంతో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, జీయంగార్లు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారికి సమ ర్పించారు. అనంతరం ఆస్థానం ముగియ దంతో తమిళనాడు దేవాదాయశాఖ అధి కారులకు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బియ్యపుదక్షిణతో వడ్డీకాసుల స్వామికి 'నిత్యైశ్వర్యోభవ:'ఆశీర్వాదం

- వేదోక్తంగా ఆణివార ఆస్థానం

**తిరుమల,జులై 16ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడు...అనాథరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ప్రతి ఏటా సౌరమానం దక్షిణాయన పుణ్యకాలంలో "ఆణివార ఆస్థానం"పర్వదినాన్ని మంగళవారం తిరుమల ఆలయంలో వేదోక్తంగా నిర్వహించారు. సహజంగానే భక్తులు, ఆలయ అర్చకులు, అధికారులు తమ కోరికలు నెరవేరాలని దేవదేవుడిని వేడుకుని ఆశీస్సులందు కోవడం పరిపాటి. అయితే ఈ ఆణివార ఆస్థానంలో జీయంగార్లు, ఆలయ అర్చకులు పరివట్టం (చిన్న పట్టుగుడ్డ)కట్టు కుని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి "నిత్యై శ్వర్యోభవ:"అని ఆశీ ర్వాదించారు. ఆ తరువాత పెద్దజీయంగారికి, చిన్నజీయంగారికి ,టిటిడి తరపున ఇఒ జె.శ్యామలరావుకు "లచ్చన"తాళపు చెవిగుత్తిని వరుస క్రమంలో కుడిచేతికి తగిలించారు. రూపాయి హారతి, చందనం .తాంబూలం,తీర్థం శఠారి మర్యాదలు చేసిన తరువాత తాళపుచెవి గుత్తిని మూలవిరాట్టు వేంకటేశ్వరస్వామి పాదాల చెంత ఉంచడంతో ఆణివార ఆస్థానం ముగిసింది.

**-శాస్త్రోక్తంగా పట్టువస్త్రాలు సమర్పణ:** ఆణివార ఆస్థానం సందర్భంగా మంగళవారం ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు స్వామివారి ఆలయంలో బంగారువాకిలి ముందు ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో శ్రీదేవిభూదేవితో కలసి మలయప్పస్వామిని గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు. మరోపీఠంపై స్వామివారి సర్వసైనాధ్యక్షుడు విశ్వక్సేనులను దక్షిణాభిముఖంగా కొలువుదీర్చారు. ఆతరువాత ఆనందనిలయంలోని మూల విరాట్టుకు, బంగారువాకిలిలో వేంచేపుచేసిన ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు, ప్రసాదాలు నివేదించారు. పెద్దజీయర్‌స్వామి వెండితట్టలో ఆరు పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయంలోనికి చేరుకున్నారు. నాలుగు పట్టువస్త్రాలను మూల విరాట్టుకు అలం కరించారు. ఒకటి మలయప్ప స్వామికి, మరొకటి విశ్వక్సేనులకు అలం కరించారు. సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయాన పుణ్యకాలంలో కర్కాట సంక్రాంతిన ఈ ఉత్సవాన్ని నిర్వహించేవారు. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు ఆణివార ఆస్థానం రోజు టిటిడి ఆలయ ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టిటిడి ధర్మకర్తలమండలి ఏర్పాటైన తరువాత మార్చి-ఏప్రిల్ మాసంలో ఈ వార్షిక లెక్కలు ప్రారంభమవుతున్నాయి.

ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ జె. శ్యామలరావు దంపతులు, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కానీ మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కాధరింగ్

# పశుప్రవృత్తికి పగ్గాలెప్పుడు?

చదువుసంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. మంచేదో చెడేదో తెలుసుకునే విచక్షణాజ్ఞానం పెరగాలి. సభ్యతా సంస్కారం వృద్ధి చెందాలి. కానీ దురదృష్టవశాత్తు ఇందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. జరిగిన జరుగుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. మహిళల రక్షణ కొరకు పాలకులెన్ని చట్టాలు చేసినా, మరెన్ని నిబంధనలు విధించినా ఎంతమంది అధికారులను నియమించినా, నేరస్తులపై చర్యలు తీసుకొని కోర్టుల ముందునిలబెట్టి రుజువులు చేసి శిక్షలు విధించినా ఇవేమీ ఆగడం లేదు. ఇందుకు చట్టమన్నా, అది అమలు చేసే అధికారులన్నా భయభక్తులు లేకపోవడమే ఒక కారణం కాగా మద్యం మాదకద్రవ్యాలు కూడా మరొక కారణం. ఆ మత్తులో ఉన్నప్పుడు వారు ఏంచేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. భార్యను మద్యంమత్తులో మట్టుపెట్టిన వారెందరో ఉన్నారు. అన్నింటికంటే ముక్కుపచ్చలారని పసికందులను కామంతో కళ్లుమూసుకుపోయి అత్యాచారానికి పాల్పడడం, హత్యచేయడం లాంటి పాశవిక చర్యలకు పాల్పడుతున్నారు. భార్యతోసహా ఇద్దరు పిల్లలను ఉన్నత విద్య అభ్యసించిన ఒక డాక్టరే ఒక వ్యూహం ప్రకారం మట్టుపెట్టిన సంఘటన అందరిని కలచివేస్తున్నది. భార్యకు మత్తు ఇంజక్షన్ఇచ్చి ఆ తర్వాత కన్నబిడ్డలను ఇద్దరిని ముక్కు,నోరు మూసి ఊపిరాడకుండా చేసి హత్యచేసి ఆపై అది రోడ్డుప్రమాదంగా చిత్రీకరించేందుకు చేసిన ప్రయత్నం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాదాపు సంఘటన జరిగిన నలభై ఎనిమిది రోజుల తర్వాత ఈ దుర్మార్గం వెలుగు చూసింది. మరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఆ ప్రబుద్ధుడు తన సౌఖ్యానికి భార్యాబిడ్డలు అడ్డువస్తున్నారని భావించి ఈ ఘోరానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఆ డాక్టర్ హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో అనస్తీషియ వైద్యుడిగా పని చేస్తున్నాడు. ఆయనకు ఐదేళ్లలోపు ఉన్న ఇద్దరు ఆడపిల్లలున్నారు. తన ప్రియురాలి కోసం కుటుంబాన్ని మట్టుపెట్టాలని వ్యూహం పన్ని సొంత ఊరికి వెళ్లి తిరిగివస్తూ మార్గమధ్యంలో అధికమోతాదులో భార్యకు మత్తు ఇంజక్షన్ ఇచ్చి మట్టుపెట్టాడు. ఆ తర్వాత ఇద్దరు పిల్లలకు ముక్కు,నోరు మూసిశ్వాస ఆడకుండా చేసి హత్యచేశాడు. కారును ఒకచెట్టుకు బలంగాగుద్ది యాక్సిడెంట్‌గా నమ్మించాడు. అయితే పిల్లలపై కానీ, భార్య శరీరంపై కానీ ఎలాంటి దెబ్బలు లేకపోవడంతో ఆమె తల్లిదండ్రులకు అనుమానాలు వ్యక్తం చేశారు. దర్యాప్తు అధికారులు పోస్టుమార్టం నివేదిక కోసం ఎదురుచూశారు. దాదాపు నలభై ఎనిమిది రోజుల తర్వాత మత్తు ఇంజక్షన్ వల్లనే ఆమె మరణించిందని, పిల్లలు ఇద్దరు ఊపిరాడకపోవడం వల్ల అసువులు కోల్పోయారని నివేదిక రావడంతో డాక్టర్‌ను అరెస్టు చేశారు. ఇలాంటి సంఘటనలు తరచూగా జరుగుతూనే ఉన్నాయి. ఇకహైదరాబాద్ నడిబొడ్డులో పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఇంటికి వస్తున్న ఒక మహిళ సామూహిక అత్యాచారానికి గురైంది. బలవంతంగా కారులో ఎక్కించుకొని ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె తెల్లవారుజామున వారి నుంచి తప్పించుకొని రోడ్డుపైకి వచ్చి కాపాడండి అంటూ కేకలు వేసింది. సమాచారం అందడంతో బాధితురాలిని పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లి కేసు నమోదు చేశారు. నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇలా మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ఉద్దేశ్యంతో ఎంతో కృషి జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఎన్నోదేశాలు చట్టాలు చేస్తున్నాయి. మరెన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయి. ఇప్పటికే సమాజంలో లక్షలాదిమంది బాలికలు, మహిళలు, రకరకాల హింసకు గురవుతున్నారు. ఇది మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘనే. ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఇలాంటి నేరాలకు పాల్పడడం దురదృష్టకరం. కాలేజీల్లో, పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు వేధింపులు అంతకంతకు పెరుగుతున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన షీ టీమ్స్ లాంటివి కొంతవరకు ఫలితాలు సాధిస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో వేధింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. కొన్ని సందర్భాల్లో వేధింపులు భరించలేక, అటు పెద్దలకు చెప్పుకోలేక ఆత్మహత్యలకుపాల్పడిన సంఘటనలు ఎన్నోఉన్నాయి. గతవారంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రేమోన్మాది ఒకరు ప్రేమించిన యువతి తల్లిదండ్రులను దారుణంగా హతమార్చాడు. ఈ విషసంస్కృతి అంతకంతకు పెరిగిపోతుందనేందుకు ఈ సంఘటనలు అద్దం పడుతున్నాయి. పోలీసు రికార్డులు కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. ఎందరో ప్రతిభావంతులైన యువతీయువకులు అహర్నిశలు కష్టపడి విదేశాల్లో సైతం గుర్తింపు తెస్తున్నారు. తెలుగు రాష్ట్రాల గౌరవ ప్రతిష్టలను ప్రపంచ పటంలో ప్రత్యేకస్థానాన్ని సంపాదించిపెడుతున్నారు. మరొకపక్క పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలను, మంచిచెడులను పట్టించుకోకుండా మద్యం, మాదకద్రవ్యాల మత్తులో తూగుతూ ఏం చేస్తున్నారో దిక్కుతెలియని పరిస్థితుల్లో కొట్టుకుమిట్టాడుతున్నారు. ఆ సంఖ్యే అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. వీటిని నిరోధించడంలో పోలీసుశాఖ విఫలమవుతున్నదనే చెప్పొచ్చు. ఫలితంగా రకరకాల నేరాలు చోటు చేసుకుంటున్నాయి. ఇందులో భాగంగానే మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. చట్టాలు చేయడంతో సరిపోదు. రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా మహిళా రక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన తరుణమిది.



ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేరు.

ఎమర్సన్



ఎక్కువగా చదవడం కాదు. ఉపయోగకరమైన పుస్తకాలు చదవడం ద్వారానే మనిషి శ్రేష్ఠతను సాధించగలడు.

వర్డ్స్‌వర్త్

# ప్రజావాక్కు



## వ్యవసాయరంగానికి తోడ్పాటు ఇవ్వాలి

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం వెన్నెముక వంటిది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందినట్లయితే దేశ ఆర్థిక వ్యవస్థ మూడు పువ్వులు, ఆరు కాయలుగా ముందుకు సాగుతుంది. దేశజనాభాలో 45శాతం మందికి పైగా ప్రజానీకం నేటికి జీవనోపాధి కోసం వ్యవసాయం పైనే ఆధారపడుతున్నారు. అందుకు భిన్నంగా దేశంలో వ్యవసాయరంగం సంక్షోభంలోకూరుకుపోయింది. ఇందుకోసం దేశంలో రైతు రాజ్యం నెలకొల్పేందుకు చిత్తశుద్ధితో కృషిజరగాలి. ఇందుకోసం అందుకుకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయశాస్త్ర నిపుణులతో సమాలోచనలు చేసి, రైతు ప్రయోజనాలను పరిరక్షించే, వ్యవసాయాన్ని లాభసాటి చేసే నిర్దిష్ట కార్యక్రమాన్ని రూపొందించాలి. దాన్ని చిత్తశుద్ధితో అమలుచేయడానికి జిల్లావారీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలి. నీటి పారుదల సౌకర్యాలు అందుబాటులోకితేవడం, నిరంతర విద్యుత్‌సరఫరా, ఎరువులు, పురుగు మందులు అందుబాటు ధరలకు లభ్యం కావాలి. కాంట్రీబ్యూటరీ క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్ క్రమబద్ధీకరణ, గ్రామీణ గిడ్డంగులు, కొన్ని గ్రామాల సమూహంగా శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయడంవంటి చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## భాషపై పట్టు ఉండాలి

కెజీ టు పీజీ అనేది ప్రభుత్వాలు నిత్యం చెప్పే ప్రాస పదం. భారతదేశం అంతటా రాష్ట్రప్రభుత్వాలు నిర్వహించే కాన్వెంట్‌లు ఏమీలేవు. తల్లిదండ్రులు తమ పిల్లలు చిన్న వయసులో చక్కని ఇంగ్లీషు శబ్దాలు మాట్లాడాలని, కోరుకుంటారు. అంగన్‌వాడీ కేంద్రాలకు బదులు ఎల్‌కెజి, యుకెజి వరకు ఐదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో కాన్వెంట్లను ప్రవేశపెట్టడం మంచిది. ఇంటర్మీడియేట్ విద్యను కార్పొరేట్, ప్రైవేట్ రంగాలనుండి కాపాడాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## పొరుగుదేశాలతో మైత్రి అవసరం

పొరుగు దేశాలతో మైత్రి చాలా అవసరం. ఎక్కడో ఉన్న అమెరికా, రష్యా దేశాలతో మైత్రితో మెలగి మన పొరుగు దేశాలతోశత్రుత్వంఎందుకు? మనదేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనం. పశ్చిమాసియాలో ఇజ్రాయిల్‌కు అమెరికా మద్దతునిస్తూ యుద్ధాలకు కారణమవుతుంది.

-ఎస్.ప్రకాశ్, సూర్యాపేట జిల్లా

## మీడియాపై విమర్శలు తగవు

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాపై అర్థరహిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సబబో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, మాజీ సలహాదారు జూపూడి ప్రభాకర్ ఆలోచించాలి. విజయసాయిరెడ్డి తనపై వచ్చిన ఆరోపణల గురించి ప్రస్తావించకుండా దాన్ని టెలికాస్ట్ చేసిన ముగ్గురుమీడియా ప్రతినిధులపై ఏకపక్షంగా విమర్శ చేయడం సమంజసమా. మీడియా చేసే విశ్లేషణల్లో మీ వ్యక్తిత్వానికి నష్టం వాటిల్లితే పరువునష్టం దావా వేయండి లేదంటే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేసి న్యాయపరంగా వెళ్లండి. అంతేకానీ నేనేంటో చూపిస్తా పలానా వ్యక్తిని సంవత్సరం కాలం ఎంతగానో వేధించా, నేనూ ఛానెల్ పెడుతా లాంటి మాటలు వాడారు. మీరు ఛానెల్ పెడితే ఆరోపణలు ఉన్న వార్తలు ప్రసారం చేయరా? అర్థరహిత వ్యాఖ్యలు, విమర్శలు చేసేవారిని ఖండిస్తూ వారికి తగిన రీతిలో సమాధానం ఇవ్వాల్సి ఉంది.

-మణిదీప్ పద్మనాభుని, ఊటుకూరు

## మొక్కలను నాటాలి

వనమహోత్సవ కార్యక్రమంలో ప్రజలు పౌరులు స్వచ్ఛందంగా మొక్కలు నాటాలి. వర్షాలు సరైనసమయానికి పడాలని, ఉష్ణోగ్రతలు తగ్గాలని, మన పర్యావరణాన్ని ఓజోన్ పొరను మనం కాపాడుకోవాలని, దీనికోసం మొక్కలపెంపకం చాలా కీలకమని, కలుషితమైన వాతావరణం నిర్మూలించడం చాలా కీలకమని, దీనికోసం చెట్లు చాలా అవసరమని విద్యార్థులకు ప్రజలకు పౌరులను చైతన్యం చేయాలి. వారిని వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలి. ప్రతి పౌరుడు బాధ్యతగా పచ్చదనాన్నిపెంచాలి. భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యత.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్‌జిల్లా

## కల్తీ మద్యం

గత రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన నాసిరకం మద్యంతో మద్యానికి బానిసలైన పేదవర్గాలవారు ప్రాణాలు పోగొట్టుకోవడం, తీవ్ర అనారోగ్యానికి గురవ్వడం జరిగింది. అయిదు సంవత్సరాల్లో ఒక్కసారి కూడా ఆ మద్యం నాణ్యతా ప్రమాణాలు పరీక్షించిన దాఖలాలు లేవు. సరఫరాలో, అమ్మకాల్లో పారదర్శకత లేదు. ఆపైన మద్యం వ్యాపారానికి వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకువచ్చారు. ఈ మద్యం వ్యాపారంలో చోటు చేసుకున్న అవకతవకలపై విచారణ జరిపించాలి.

-జి. రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# సంపన్నుల సభలో సామాన్యుల కలలు నెరవేరుతాయా?

**పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థగా ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా తన విధులను నిర్వర్తించినప్పుడే రాజకీయాలను సేవగా భావించే మధ్యతరగతి, దిగువ మధ్యతరగతితోపాటు సామాన్యులు సైతం చేతిలో చిల్లిగవ్వలేకున్నా చట్టసభకు సభ్యులుగా ఎంపికయ్యే అవకాశాలు సృష్టించబడతాయని అంగీకరించక తప్పదు. ఇది సాధ్యం కావాలంటే ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వమే భరించాలి. ఇవన్నీ జరిగినప్పుడే లోక్‌సభ దేశంలోని మెజార్టీ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సిసలైన సామాన్యుల సభగా సార్థకత పొంది ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేస్తుందనే మేధావుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు.**



డాక్టర్ నీలం సంపత్

పద్దెనిమిదవ లోక్‌సభకు అధికార విపక్షాల మధ్య నువ్వానేనా అన్నట్లు జరిగిన సార్వత్రిక ఎన్నికల సమరంలో నేడు దేశ పురోభివృద్ధికి అవరోధంగా మారిన పేదరికం, ధరల పెరుగుదల, నిరుద్యోగ, ఆకలి చావులు, విద్యార్థులు, రైతుల ఆత్మహత్యలు, ఉచిత విద్య, వైద్యం, ప్రైవేటీకరణ కబంధహస్తాల్లో చిక్కి అంతర్ధానానికి అత్యంత చేరువవుతున్న ప్రభుత్వ రంగసంస్థ ఉనికి శరవేగంతో కొనసాగుతున్న పర్యావరణ విధ్వంసం, మానవాళికి ఊపిరాడకుండా చేస్తున్న కాలుష్యం, మహిళల హక్కుల, మానవ హక్కుల ఉల్లంఘనలు ప్రశ్నార్థకంగా మారుతున్న పత్రికా స్వేచ్ఛ ఇవేవీ రాజకీయ పార్టీల ఎన్నికల ఎజెండాలో కనపడకపోవడం గమనార్హం. సదరు ప్రాధాన్యతాంశాలను తోసిరాజని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వ బొక్కసంపై పెనుభారం మోపే వేల కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన ఉచితాలను తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడం తెలిసినదే. అదే విధంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా కొన్ని రాజకీయ పార్టీలు మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడడం, మైనార్టీలు మెజార్టీ ప్రజల మంగళ సూత్రాలను సైతం దోచుకునే ప్రమాదం ముంచుకొస్తుందనీ, వారిసంపదను సైతం మైనార్టీ ప్రజలకే దోచిపెడతారనే ప్రచారం చేయడం బహిరంగ రహస్యమే. మరికొన్ని రాజకీయ పార్టీలు రాజ్యాంగాన్ని రద్దుచేస్తారనీ, రిజర్వేషన్లు ఆగిపోతాయనీ, మైనార్టీలతోపాటు వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలకు రాజ్యాంగపరమైన రక్షణ, ఉద్యోగ అవకాశాలు లేకుండాపోతాయంటూ చేసిన ప్రచారం సైతం హోరెత్తింది. అయితే ఎన్నికల నియమావళిననుసరించి ఇలాంటి ఘటనలలో కొన్ని ఎన్నికల నియమాల ఉల్లంఘనల పరిధిలోకి వచ్చినా వాటిని నియంత్రించాల్సిన చట్టబద్ధమైన బాధ్యత గల ఎన్నికల యంత్రాంగం ఎంత ప్రయత్నించినా ఆశించినస్థాయిలో వాటిని నియంత్రించి ఎన్నికలను సజావుగా నిర్వర్తించిందనే మెప్పును పొందలేకపోవడం బహిరంగ రహస్యమే. భారత ఎన్నికల కమిషన్ డేగ కళ్ల నుండి తప్పించుకుంటూ రాజకీయ పార్టీలు విచ్చలవిడిగా మద్యం పంపిణీ, నగదు పంపిణీతోపాటు ఇతర విలువైన వస్తువులు పంపిణీ లాంటి రకరకాల ఎన్నికల ప్రలోభాలతో ఓటర్లను మభ్యపెట్టడం మామూలుగానే కొనసాగిందని ఎన్నికల పరిశీలకులూ బుద్ధిజీవుల నిశ్చితాభిప్రాయం. అయినప్పటికీ ప్రజాస్వామ్య ప్రియులైన దేశ ప్రజలు ఓటింగ్ ప్రక్రియలో పాలుపంచుకుని అన్ని రాజకీయ పార్టీల అంచనాలను తలకిందులు చేస్తూ ఆశ్చర్యకరమైన తీర్పునివ్వడం గమనార్హం. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రైట్స్ సంస్థ నివేదిక ప్రకారం అధికార, విపక్షమనే తేడా లేకుండా దేశంలో అన్ని రాజకీయ పార్టీల నుండి లోక్‌సభకు ఎన్నికైన వారిలో 93 శాతం మంది కోటీశ్వరులే ఉన్న నేపథ్యంలో సామాన్యుల సభ కాస్త ఆచరణలో సంపన్నుల సభగా మారిందనే సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. ఈ నేపథ్యంలో చేతిలో పైసా లేకున్నా నిష్కల్మషమైన సేవా దృక్పథంతో ప్రజలసంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలనే ఆలోచన ఉన్న మధ్యతరగతి, నిరుపేద వర్గాల ప్రజలు చట్టసభల్లోకి ప్రవేశించడందాదాపు అసాధ్యమనే సత్యాన్ని ఈ ఎన్నికల ఫలితాలు కరాకండీగా తేల్చి చెప్పినట్లయింది. పార్లమెంట్‌లో రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లు కలిగిన 126ఎస్సీ, ఎస్టీ పార్లమెంట్ నియోజక వర్గాల్లో సైతం పార్టీలకతీతంగా 67శాతంమంది కోటీశ్వరులే గెలవడం, మిగతావారు కూడా లక్షాధికారులే కావడం మన దేశంలో చట్టసభల్లోకి సభ్యులుగా ఎన్నికవ్వడానికి డబ్బులు అవసరం ఎంతుందో చెప్పకనే చెప్పుండడంగమనార్హం. ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలననుసరించి తొలి విభాగమైన



శాసనసభల కూర్పు సమగ్రంగా ఉన్నప్పుడే సదరు చట్టసభల్లో ప్రజల ప్రయోజనాల పరిరక్షణతోపాటు వారి సమగ్ర అభివృద్ధికవసరమైన చట్టాల రూపకల్పన జరుగుతుంది. నూట నలభై కోట్ల పైచిలుకు జనాభా కలిగిన మనదేశంలో సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతున్న ఈ కోటీశ్వరులకు దేశ జనాభాలో సింహభాగంగా కొనసాగుతున్న మధ్యతరగతి, నిరుపేద ప్రజల సమస్యల రుచి ప్రత్యక్ష అనుభవరీత్యా తెలియక పోయినా వారి సమస్యల పరిష్కారం పట్ల ఏ రకమైన ఆసక్తిని ప్రదర్శిస్తారో, అందులో విజయం సాధించడం ద్వారా మెజార్టీ ప్రజల మనస్సులను ఏ మేరకు గెలుచుకుంటారోనంటూ సమాజం ఆతృతగా ఎదురుచూస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఐదుసంవత్సరాల కాలం లో అధికార, విపక్ష హోదాలో కొనసాగబోయే సదరు ప్రజాప్రతినిధులే తమపై వచ్చిన నేరారోపణలను పటాపంచలు చేస్తూ నూటనలభై కోట్ల మంది ఈ దేశ ప్రజలను, మరీ ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలనూ, మహిళలనూ అన్నిరకాల హింస నుండి కాపాడి వారు సురక్షితమైన ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి అవసరమైన చట్టాల రూపకల్పనతోపాటు వాటిని త్రికరణశుద్ధిగా అమలు చేయడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి కృషి చేయాలని పౌర సమాజం ఆశిస్తోంది. మనదేశపు అత్యున్నత చట్టసభయైన లోక్‌సభ ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేసే అర్హత ప్రామాణికాల ప్రకారం కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, వివక్ష లేకుండా, అక్షరాస్యత, విద్యార్హతలతో నిమిత్తం లేకుండా ధనిక, పేద, బేధంలేకుండా, వయోజనులైన భారతీయులంతా అర్హులే అయినందునే పద్దెనిమిదవ లోక్‌సభకు 93శాతం మంది కోటీశ్వరులే ఎన్నికైనాఎలాంటి భేషజాలు లేకుండా ప్రజాస్వామ్య ప్రియులంతా దానిని స్వాగతించడం గమనార్హం. ప్రజాస్వామ్యంలో చట్టసభల్లో మెజార్టీ ప్రజలకు సరైన ప్రాతినిధ్యం లభించినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. మరీముఖ్యంగా బహుళజాతుల సమాహారమైన మనదేశంలో మెజార్టీకులాలకు చెందినవ్యక్తులతోపాటు దేశ జనాభాలో మెజార్టీగాఉంటూ దేశ సంపదను అనుభవించే వీల్లేక మధ్యతరగతి నిరుపేద జీవితాన్ని కొనసాగిస్తున్న ప్రజలకు సదరు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమే. ఎందుకంటే దశాబ్దాలుగా వారు సమకాలీన సమాజంలో ఎదుర్కొంటున్న అనేక సామాజిక, ఆర్థిక సమస్యలను చట్టసభల్లో వారి ప్రతినిధులుంటేనే స్వానుభవంతో సమగ్రంగా అధ్యయనం చేసి పరిష్కారం పట్ల తగు చొరవతీసుకునే వీలుంటుందని పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయం. ఇందుకేవో అద్భుతాలు జరగాల్సిన పనిలేదు. చైతన్యవంతులైన ఓటర్లే ఎలాంటి ఎన్నికల ప్రలోభాలకు తాయిలాలకు లొంగకుండా తమ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలను తమప్రతినిధులుగా చట్టసభలకు పంపాలి. మరోవైపు దాదాపు సగంమంది పార్లమెంటు నేర చరిత్ర కలిగిన వారున్న నేపథ్యంలో అవిసదరు సభ్యులపై చట్టరీత్యానమోదైన ఆరోపణలు మాత్రమే అయినప్పటికీ అత్యున్నత చట్టసభలోకి ఎలాంటి మచ్చలేని సచ్ఛీలురైన వ్యక్తులు మాత్రమే ప్రవేశించే వెసులుబాటు ఉన్నప్పుడు సదరుచట్టసభనుఆదర్శ సభగామారి నేరరహిత సమాజ నిర్మాణంకోసం త్రికరణశుద్ధిగా కృషి చేయగలుగుతుంది. ఇది సాధ్యం కావాలంటే నేర చరిత్ర కలిగిన అభ్యర్థులను ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించాలి. ఎన్నికల నిర్వహణలో రాజకీయ జోక్యం తగ్గాలంటే గతంలో ఉన్నట్లు ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తిరిగి చేర్చాల్సిన అవసరమెంతైనా ఉంది. అదే విధంగా అవసరమైన ఎన్నికల సంస్కరణలను తీసుకురావడంద్వారా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుండి ఎన్నికల ఫలితాలను ప్రకటించేంతవరకు మొత్తం ఎన్నికల ప్రక్రియను ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా నిర్వహించాలి. ఈ మొత్తం ఎన్నికల ప్రక్రియన్ ఫోర్త్ ఎస్టేట్‌గా భావించే పత్రికలు, ప్రసార సాధనాలు అనుక్షణం డేగకళ్లతో పర్యవేక్షిస్తూ ప్రతి ఘటనను నిష్పక్షపాతంగా ప్రజల ముందుంచాలి. ఈనేపథ్యంలో పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థగా ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా తన విధులను నిర్వర్తించినప్పుడే రాజకీయాలను సేవగా భావించే మధ్యతరగతి, దిగువ మధ్యతరగతితోపాటు సామాన్యులు సైతం చేతిలో చిల్లిగవ్వలేకున్నా చట్టసభకు సభ్యులుగా ఎంపికయ్యే అవకాశాలు సృష్టించబడతాయని అంగీకరించక తప్పదు. ఇది సాధ్యం కావాలంటే ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వమే భరించాలి. ఇవన్నీ జరిగినప్పుడే లోక్‌సభ దేశంలోని మెజార్టీ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సిసలైన సామాన్యుల సభగా సార్థకత పొంది ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేస్తుందనే మేధావుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. •

# దళితులకు భూపంపిణీ మాటల్లోనేనా?

గుర్రం రాంమోహన్ రెడ్డి

దళితుల జీవన స్థితిగతుల్లో మార్పు తేచ్చేందుకు మెరుగైన జీవనం సాగించేందుకు ప్రవేశపెట్టిన మూడు ఎకరాల భూ పంపిణీ పథకం ఏమైయిందన్నా ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఉపాధి లేక బతుకు బండిలాగుతున్న దళిత వర్గాలకు ఊతమిచ్చేందుకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం మూణ్ణాళ్ల ముచ్చటగా మారింది. భూమిని జాతీయ చేసినప్పుడే నవసమాజం ఆవిష్కరం అవుతుంది. అభివృద్ధి సాధిస్తారని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏనాడో భాసించిన పాలకులు గమనంలోకి తీసుకున్న దాఖలాలు లేవు. మూడు ఎకరాల భూమి ఇచ్చి విద్యుత్, బోరు బావులు, ఏర్పాటు చేసి నిమ్నవర్గాల ఆత్మగౌరవాన్ని పెంచుతామని ప్రకటించిన పథకం అటకెక్కింది. మూడు ఎకరాల భూ పంపిణీపై ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వ వైఖరిని ప్రకటించలేదు. తెలంగాణ 10 జిల్లాలు ప్రస్తుతం 33 జిల్లాల్లో మొత్తం దళితుల జనాభా 80లక్షలపైమాటే. ఎస్సీ జాబితాల్లో 59కులాలుండగా ఇటీవల బుద్ధిస్టులను కూడా జాబితాలో చేర్చడంతో 60కి జాబితా పెరిగింది. మొత్తం రాష్ట్ర జనాభాలో దళితుల జనాభా 23 శాతం. 60 కులాలకు 15 శాతం రిజర్వేషన్లు అమలు అవుతోంది. కొన్ని కులాల వారు అభివృద్ధిలో ఆర్థికప్రగతిలో ఇంకా వెనుకబడిఉన్నారు. గత ప్రభుత్వం సదుద్దేశంతో మూడు ఎకరాల భూపంపిణీకి అంకురార్పణ చేసినప్పటికీ పథకం అమలులో సంకల్పం లోపించిందన్న భావన దళితవర్గాల్లో వ్యక్తం అవుతుంది. 2014 ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ ఎన్నికల ప్రణాళికలో పెట్టి, ఆగస్టు 15న నాటి ముఖ్యమంత్రి మూడు ఎకరాలు భూమి పంపిణీ చేస్తామని భరోసా ఇచ్చారు. మరో అడుగు ముందుకేసి 2015 మార్చి 17న అసెంబ్లీలో భూమి లేని




దళితులకు మూడు ఎకరాలు భూమి పంపిణీ చేస్తామని గులాబి దళపతి ప్రకటించారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 6వేల242 కుటుంబాలకు 15వేల 571 ఎకరాల భూమిని మాత్రమే పంపిణీ చేసినట్లు గణాంకాలను బట్టితెలుస్తోంది. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల్లో సాగుకు యోగ్యమైన భూమి కొనుగోలు చేసిఇవ్వాలని ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా సగానికి పైగా సాగుకు అనుకూలంగా లేని రప్పలు, రాళ్లు, బీడు భూములు పంపిణీ చేశారు. సాగుకు అనుకూలంగా లేకపోవడం, పంటవేసుకోవడానికి పెట్టుబడి లేకపోవడంతో దళితులకు కేటాయించిన భూమిని సాగుచేసుకోలేని పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల భూస్వాములకు చెందినభూమిని పంపిణీ చేయడంతో వివాదాస్పదంగా మారినఘటనలు కూడా లేకపోలేదు. శిఖం, రాళ్లు, రప్పలు ఉన్న భూములు ఇవ్వడంతో సాగుచేయలేమని దళితులు దిగ్భ్రాంతితో మునిగిపోయారు. విభజనతో 10జిల్లాలు కాస్త33జిల్లాలు ఏర్పాటు కావడంతో అమాంతం భూముల ధరలుఅనూహ్యంగా పెరిగినక్రమంలో దళితులకోసం భూములు కొనుగోలు చేయలేమని తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ ప్రకటించింది. అట్టహాసంగా ప్రారంభించిన దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ అర్థాంతరంగా ఆగిపోయింది. అసైన్డ్ భూములు అన్యాక్రాంతంకాగా, వేలాది ఎకరాల భూమిని ప్రభుత్వం లాకున్నట్లుఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అసైన్డ్ భూములు 1977చట్టం ప్రకారం భూములు అమ్మకంగాని, కొనుగోలు చేయడం గాని చెల్లదు. అయినప్పటికీ అసైన్డ్ భూములకు గతప్రభుత్వం పట్టాలు ఇచ్చినట్లు దళిత వర్గాలు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీపై కాంగ్రెస్ ప్రభుత్వం విధాన ప్రకటన చేసి దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడుతామని అభయహస్తం ఇవ్వాల్సిన నైతిక బాధ్యత ఉంది. •

# అంతర్జాతీయ కోర్టు లక్ష్యం నెరవేరుతున్నదా?

రామ కిష్టయ్య సంగనభట్ల

ఒక్క అమాయకుడికి కూడా అన్యాయం జరగకూడదన్న సూత్రం న్యాయవ్యవస్థకు పునాది. అంతర్జాతీయ న్యాయ దినోత్సవం, అనేది 'అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ దినోత్సవం' అని కూడా పిలువబడుతుంది. దీనిని ప్రపంచ వ్యాప్తంగా జులై 17న జరుపుకుంటారు. యుద్ధ నేరాల ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజకీయ నేతలపై విచారణ జరిపేందుకు ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను మొట్టమొదటిసారి 1919లో జరిగిన పారిస్ శాంతి సదస్సులో కమిషన్ ఆఫ్ రెస్పాన్సిబిలిటీస్ తెరపైకి తీసుకొచ్చింది. లీగ్ ఆఫ్ నేషన్స్ఆధ్వర్యంలో నవంబరు 1-16, 1937 మధ్య జెనీవాలో జరిగిన సదస్సులో ఈ అంశాన్ని మరోసారి ప్రస్తావించారు. రెండో ప్రపంచ యుద్ధం సందర్భంగా చోటు చేసుకున్న దురాగతాలపై విచారణ జరిపేందుకు ఒక శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఏర్పాటుచేయాల్సిన అవసరాన్ని 1948లో మొదటిసారి ఐక్యరాజ్యసమితి సాధారణసభలో గుర్తించారు. రెండోప్రపంచ యుద్ధం తరువాత నాజీ యుద్ధ నేరాలపై దర్యాప్తు జరిపిన ఒక పరిశోధకుడు, న్యూరెంబర్గ్‌లో అమెరికా అధికారిక యంత్రాంగం జరిపిన పన్నెండు సైనిక విచారణల్లో ఒకటైన ఐన్‌శాట్జ్‌గ్రూపెన్ విచారణలో అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆర్మీ ప్రధాన న్యాయవాదిగా వ్యవహరించిన బెంజమిన్ బి ఫెరెంజ్ ఒక అంతర్జాతీయ చట్ట పాలన, ఒక అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం ఏర్పాటుకు ప్రధాన మద్దతుదారుగా మారారు. 1975లో ప్రచురించిన 'డిఫైనింగ్ ఇంటర్నేషనల్ అగ్రెషన్ - ది సెర్చ్ ఫర్ వరల్డ్ పీస్' అనే తన మొదటి పుస్తకంలో ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఏర్పాటు కోసం వాదించారు. అలా ఒక శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానాన్ని సృష్టించాలని ప్రతిపాదన రావడంతో 1989లో ఈ ఆలోచనకు రూపకల్పన చేసేందుకు, ముసాయిదాను తయారు చేసేందుకు నడుం బిగించబడింది. యుగోస్లావియా, రువాండాల్లో యుద్ధ నేరాలపై విచారణజరిపేందుకు న్యాయస్థానాలు తొలుత ఏర్పడ్డాయి. దీంతో ఒక శాశ్వత అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం ఏర్పాటు అవసరం మరింత ప్రాధాన్యత పొందింది. ఇందుకు సంబంధించి ఒక ఒప్పందాన్ని ఖరారు చేసే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ జూన్ 1998లో రోమ్ నగరంలో ఒక సదస్సును ఏర్పాటు చేసింది. 21 దేశాలు ఈ ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఒప్పందానికి చైనా, ఇరాక్, ఇజ్రాయెల్, లిబియా, ఖతార్, యునైటెడ్ స్టేట్స్, యెమెన్ ఏడు దేశాలు వ్యతిరేకంగా ఓటు వేశాయి. జులై 17, 1998న అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం రోమ్ శాసనం, 120-7 ఓట్ల



తేడాతో ఆమోదించబడింది. ఇదే రోజున అంతర్జాతీయ న్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఏప్రిల్ 11, 2002న రోమ్ శాసనం సభ్య దేశాల ఆమోదంతో ఒక బంధన ఒప్పందంగా మారింది. శాసనం న్యాయబద్ధంగా జులై 1,2002 నుంచి అమల్లోకి వచ్చింది. ఐసీసీ (ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు)కు ఆ రోజు తరువాత జరిగిన నేరాలపై మాత్రమేవిచారణ జరిపేఅధికారాన్ని కల్పించారు.18 మంది న్యాయమూర్తులతో కూడిన మొదటి ధర్మాసనాన్ని సభ్యదేశాల సభలో ఫిబ్రవరి 2003లో ఎన్నుకోవడం జరిగింది. ఈ న్యాయమూర్తులు మార్చి 1, 2003న న్యాయస్థాన ప్రారంభ సెషన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. అంతర్జాతీయ న్యాయస్థానం అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు రెండూ వేరు వేరు సంస్థలు. వీటి రెండింటికి పరిధి ఉంది. అంతర్జాతీయ న్యాయస్థానం లేదా ప్రపంచ న్యాయస్థానం ఐక్యరాజ్యసమితి ప్రాథమిక న్యాయ అంగంగా నెదర్లాండ్‌లోని హేగ్ నగరంలో గల శాంతిసౌధంలో యున్నది. దీని ప్రధాన కార్యక్రమం, సభ్యదేశాల ద్వారా సమర్పించబడిన 'న్యాయపరవాదనలు' ఆలకించడం, తీర్పుచెప్పడం. అయితే దీని విచారణలు ఎక్కడైనా జరగవచ్చు. ఆగస్టు 2010నాటికి 113దేశాలు న్యాయస్థానంలో సభ్యదేశాలయ్యాయి. దాదాపుగా అన్ని ఐరోపా, దక్షిణఅమెరికా దేశాలు, ఆఫ్రికాలోని సగం దేశాలు ఇప్పుడు దీనిలో సభ్యదేశాలుగా ఉన్నాయి. మానవాళి చరిత్రలో మొట్టమొదటిసారి, ఒక అంతర్జాతీయ న్యాయస్థానానికి ఒక వ్యక్తికి నష్టపరిహారాన్ని మరోవ్యక్తి చెల్లించాలని ఆదేశించే అధికారాన్ని కల్పించారు. ఒక అంతర్జాతీయ న్యాయస్థానానికి ఇటువంటి అధికారం కల్పించడం కూడా ఇదే మొదటిసారి. కనీసం 139 దేశాల్లో అనుమానిత నేరాల గురించి న్యాయస్థానానికి ఫిర్యాదులు అందాయి. ఉత్తర ఉగాండా, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, దార్ఫూర్ (సూడాన్) రిపబ్లిక్ ఆఫ్ కెన్యా కేసులపై ఈ న్యాయస్థానం విచారణలు చేపట్టింది. న్యాయస్థానం పదహారు మంది వ్యక్తులను దోషులుగా నిర్ధారించింది. వీరిలో ఏడుగురు పరారీలో ఉండగా, ఇద్దరు మరణించారు. (లేదా మరణించినట్లు విశ్వసిస్తున్నారు), నలుగురు నిర్బంధంలో ఉన్నారు. ముగ్గురు స్వచ్ఛందంగా న్యాయస్థానం ఎదుట లొంగిపోయారు. 2007అక్టోబరు 4 నాటికి కనీసం 139 దేశాల్లో అనుమానిత నేరాలకు సంబంధించి విచారణ కర్తకు 2889 సమాచారాలు వచ్చాయి. అయితే ప్రాథమిక సమీక్ష తరువాత, ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులను న్యాయస్థానం అధికారపరిధికి వెలుపలఉన్న పరిస్థితులుగా గుర్తించి తోసిపుచ్చడం జరిగింది. ఐసిసికి 123 సభ్యదేశాల మద్దతు ఉంది. అమెరికా ఆంక్షలనీడలు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు 'ఐసిసి' మీద కూడా పడడం సభ్య దేశాల సహకార లోపం తదితర కారణాలతో ఆశించిన ఫలితం రావడం లేదు. •

# అధ్యక్ష పదవికి ట్రంప్‌ను ఖరారు చేసిన రిపబ్లికన్ పార్టీ

## అమెరికా ఉపాధ్యక్ష పదవికి ఓహాయో సెనేటర్ జెడివాన్ ఎంపిక



**మిల్వాకీ,(అమెరికా), జులై 16:** అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పేరు అధికారికంగా ఖరారు చేసారు. మిల్వాకీలో జరిగిన పార్టీజాతీయ సదస్సులో ప్రతినిధులంతా ఆయన అభ్యర్థిత్వానికి ఆమోదం తెలిపారు. అదే సమయంలో ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఒహాయో సెనేటర్ జెడివాన్స్ పేరును ట్రంప్ ప్రకటించారు. మిడిల్‌టన్‌లో జన్మించిన జెడివాన్స్ మెరైన్ విభాగంలో అమెరికాకు సేవలందించారు. కఠినమైన ఆర్థికపరిస్థితుల మధ్య పెరిగారు. వాన్స్ తండ్రి చిన్నప్పుడే వారిని వదిలివెళ్లిపోయారు. వాన్స్ తాతయ్యదగ్గర పెరిగారు. ఓహాయో స్టేట్ యూనివర్సిటీ, యేల్ లా విశ్వవిద్యాలయంనుంచి పట్టభద్రుడయ్యారు. యేల్ లాజర్నల్ సంపాదకుడిగా ఉన్నారు. ఆయన రచించిన హిల్‌బిల్లీ ఎలెజీ పుస్తకం అత్యధికంగా అమ్ముడుకావడంతోపాటు సినిమాగా రూపొందింది. సాంకేతికత ఆర్థికరంగాల్లో ఆయన విజయవంతమైన వ్యాపారవేత్త కూడా. 39 ఏళ్ల వాన్స్ 2022లో అమెరికా సెనేట్‌కు ఎన్నికయ్యారు. మొదట్లో ట్రంప్ విధానాలు విమర్శించిన ఆయన చివరకు విధేయుడిగా మారారు.

**వాన్స్ సతీమణి ఉషా చిలుకూరి:** జెడివాన్స్ సతీమణి తెలుగు మూలాలున్న వ్యక్తి కావడం విశేషం. ఆమె పేరు ఉషా చిలుకూరి వాన్స్. ఆమె తల్లితండ్రులు ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లి అమెరికాలో స్థిరపడ్డారు. ఉషా చిలుకూరి యేల్ యూనివర్సిటీనుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీ పొందారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తిచేసారు. న్యాయసంబంధమైన విభాగాల్లో సుదీర్ఘంగా పనిచేసారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు జస్టిస్ జాన్ రాబర్ట్స్, జస్టిస్ బ్రెట్ కెవానా వద్ద విధులు నిర్వర్తించారు. కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో ఉషా చిలుకూరి పుట్టిపెరిగారు. పటిష్టమైన విద్యానేపథ్యం ఉన్న ఆమె యేల్ యూనివర్సిటీలో లా అండ్ టెక్ జర్నల్‌కు మేనేజింగ్ ఎడిటర్‌గాను, యేల్ లాజర్నల్‌కు ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ఎడిటర్‌గా పనిచేసారు. నాలుగేళ్లపాటు అదే యూనివర్సిటీలో ఆమె అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. అనంతరం కేంబ్రిడ్జి యూనివర్సిటీకి గేట్స్ ఫెలోగా వెళ్లారు. అక్కడ ఆమె లెఫ్ట్‌వింగ్ లిబరల్ గ్రూప్స్‌తో కలిసి పనిచేసారు. 2014లో ఆమె డెమ్రొక్రటిక్ పార్టీకార్యకర్తగా నమోదయ్యాఆరు. యేల్ లా స్కూలులోనే ఉషా, జెడివాన్స్ తొలిసారి కలుసుకున్నారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకున్నారు. ప్రత్యేకించి హిందూ సాంప్రదాయంలో కూడా పెళ్లిచేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలకపాత్ర పోషించారు. రాజకీయంగా ఆయనకు అనేక అంశాల్లో అండగా నిలిచారు. హిల్ బిల్లీ ఎలెజీ రచనలో ఆయనకు సాయంగా ఉన్నారు. ఒహాయో సెనేటర్‌గా పోటీచేస్తున్న సమయంలో ప్రచారంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తన భర్త ప్రజాకర్షక విధానాలతో ముందుకెళుతున్నారని వచ్చిన విమర్శలను ధీటుగా తప్పికొట్టారు. గతనెల ఫాక్స్ అండ్‌ఫ్రెండ్స్‌తో జరిగిన ఇంటర్వ్యూలో భర్త ఉపాధ్యక్ష అభ్యర్థిత్వంపై సందిగ్ధత నెలకొన్నట్లు వెల్లడించారు. 2015నుంచి ఆమె న్యాయసంబంధిత వ్యవస్థలు సంస్థలు, ముంగర్, టోల్స్, ఓస్లాన్‌లో కార్పొరేట్ లిటిగేటర్‌గా కొనసాగుతున్నారు.

## చెవికి బ్యాండేజ్‌తోనే పార్టీ సదస్సుకు హాజరైన ట్రంప్

### ఘనస్వాగతం పలికిన సభ్యులు



**వాషింగ్టన్, జులై 16:** అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లిక్ పార్టీ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పేరుకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పార్టీ జాతీయ సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది. రెండో రోజుల క్రితం ట్రంప్ మృత్యువు నుంచి రెప్పపాటులో తప్పించుకున్న సంగతి తెలిసిందే. ప్రాణాపాయం నుంచి బయటపడిన ఆయన ఈ సమావేశంలో పాల్గొన్నారు. అప్పుడు ఆయన చెవికి బ్యాండేజ్‌తో కనిపించారు. సదస్సు జరుగుతోన్న గదిలోని స్క్రీన్‌పై ట్రంప్ కనిపించగానే సభ్యులంతా హర్షధ్వానాలు చేశారు. ఆయన పేరుతో ఉన్న ప్లకార్డులు ప్రదర్శిస్తూ అనుకూలంగా నినాదాదు చేశారు. ఆయన ఆ గదిలోకి ప్రవేశించగానే 'గాడ్ బ్లెస్ ద యూఎస్ఏ' అని గాయకుడు లీ గ్రీన్‌వుడ్ ఆలపించారు. ఆయన ఆ పాట వింటూ చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన ఆయన తన ఆమోదాన్ని తెలుపుతూ ప్రసంగించనున్నారు. ఇదిలా ఉంటే తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఒహాయో సెనేటర్ జెడి.వాన్స్ పేరును ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. పెన్సిల్వేనియా సభలో కాల్పుల ఘటన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ అసలు నేను మీ ముందు ఇలా ఉండేవాడిని కాదు. కాల్పుల ఘటనలో చనిపోవాల్సి వాడినే. ఇదొక చిత్రమైన పరిస్థితి అని వ్యాఖ్యానించారు. చెవిపై రక్తమోడుతూ పిడికిలి బిగించి నినదిస్తున్నట్లున్న తన ఫొటో గురించి ట్రంప్ మాట్లాడుతూ అది ఎన్నడూ చూడని అద్భుతమైన చిత్రమని అన్నారు. ప్రస్తుత తరుణంలో పార్టీ శ్రేణులు, ప్రజలు మరింత ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. నిజమైన అమెరికా పౌరుల స్వభావాన్ని చాటుకునేలా బలంగా, కట్టుబాటుతో ఉండాలని, దుష్టశక్తులది పైచేయి కానివ్వకూడదని అన్నారు. ట్రంప్ ఏ మాత్రం స్థైర్యం కోల్పోలేదని ఆయన అనుచరులు చెబుతున్నారు.

# ట్రంప్ కోసం ప్రతినెలా రూ.376 కోట్లు

## టెస్లా సంస్థ అధినేత ఎలాన్ మస్క్ భారీ సాయం!



**వాషింగ్టన్, జులై 16:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు పూర్తి మద్దతు ప్రకటించారు స్పేస్‌ఎక్స్, టెస్లా సంస్థ అధినేత ఎలాన్ మస్క్. ఈ క్రమంలోనే ట్రంప్ కోసం భారీ ఎత్తున నిధులు సమకూర్చేందుకు ఆయన సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రతినెలా దాదాపు 45 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు 376 కోట్లు) ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నానని మస్క్ చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం వెల్లడించింది. ఈ అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌నకు గానీ, బైడెన్‌కు గానీ తనవైపు నుంచి ఆర్థిక సహకారం ఉండబోదంటూ గతంలో మస్క్ ప్రకటించారు. అయితే, మనసు మార్చుకున్న టెస్లా అధినేత.. ఇప్పటికే మాజీ అధ్యక్షుడి తరఫున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న పొలిటికల్ యాక్షన్ కమిటీ (పిఎసి)కి పెద్ద మొత్తంలో విరాళం అందించారు. అయితే, ఎంత ఇచ్చారన్నది ఇంకా వెల్లడి కాలేదు. తాజాగా ట్రంప్‌పై కాల్పుల ఘటనతో ఆయనకు పూర్తి మద్దతు ప్రకటించిన మస్క్ ఇప్పుడు మరోసారి విరాళాలు అందించేందుకు ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. ట్రంప్‌నకు మద్దతుగా ఏర్పాటైన కొత్త సూపర్ పొలిటికల్ యాక్షన్ కమిటీకి (సూపర్ ప్యాక్) జులై మొదలుకొని ప్రతినెలా 45 మిలియన్ డాలర్లు ఇవ్వాలని యోచిస్తున్నట్లు సదరు కథనం పేర్కొంది. అదే నిజమైతే ట్రంప్‌నకు దక్కే అతిపెద్ద విరాళం మస్క్‌దే కానుంది. ఇప్పటివరకు ఈ సూపర్ ప్యాక్‌కు ప్రముఖ బ్యాంకర్ థామస్ మెలాన్ మునిమనవడు అత్యధికంగా 50మిలియన్ డాలర్ల విరాళం అందించారు. అటు మస్క్ స్నేహితులు కూడా నిధులు సమకూరుస్తున్నారు. ఆ వివరాలన్నీ త్వరలోనే వెల్లడికానున్నాయి. గతవారం ప్రచార ర్యాలీలో మాట్లాడుతుండగా ఓ దుండగుడు ట్రంప్‌పై కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మాజీ అధ్యక్షుడు ప్రాణాలతో బయటపడగా చెవికి గాయమైంది. ఈ ఘటనపై మస్క్ స్పందిస్తూ.. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌నకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కాగా గత ఎన్నికల సమయంలో ట్రంప్ ట్విటర్‌ఖాతాను బ్యాన్ చేయగా ట్విటర్ (ఎక్స్)ను కొనుగోలు చేసిన వెంటనే ఆ ఖాతాను పునరుద్ధరించడం గమనార్హం.

## సరిహద్దుల్లో 'ఉగ్ర' కలవరం

# నాలుగు నెలల్లో 22 మంది మృతి



**శ్రీనగర్, జులై 16:** జమ్మూకశ్మీర్‌లో వరుస ఉగ్రదాడులు కలవరపెడుతున్నాయి. ముఖ్యంగా కథువా, దోడావంటి సరిహద్దు జిల్లాలు వరుస దాడులతో ఉలిక్కిపడుతున్నాయి. గడిచిన 32 నెలల్లో జరిగిన దాడుల్లో దాదాపు 50 మంది భద్రతా సిబ్బంది సహా సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. నాలుగు నెలల్లోనే అయిదు భారీ ఉగ్రదాడులు జరగ్గా ఆర్మీ కెప్టెన్‌తో సహా 12 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. మరో 10మంది సామాన్యులు చనిపోగా 55 మంది గాయపడ్డారు. సరిహద్దు జిల్లాల్లో పదుల సంఖ్యలో ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారనే సమాచారంతో భద్రతా దళాలు ప్రత్యేక ఆపరేషన్‌లతో వారిని మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఉగ్రదాడులను పరిశీలిస్తే.. ఏప్రిల్ 22న రాజౌరీ జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఏప్రిల్ 28న ఉధంపుర్ జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఏప్రిల్ 28న ఉధంపుర్ జిల్లాలో చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్‌లో గ్రామ రక్షక సిబ్బందిలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మే 4న పూంఛ్ జిల్లాలో జరిగిన ఉగ్రదాడిలో ఒక వాయుసేన సిబ్బంది చనిపోగా, మరో అయిదుగురు గాయపడ్డారు. జూన్ 9న రియాసి జిల్లాలో ఓ పర్యాటక వాహనంపై జరిగిన ఉగ్రదాడుల్లో తొమ్మిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. 42 మందికి గాయాలయ్యాయి. జూన్ 11,12 తేదీల్లో కథువా జిల్లా ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులతో పాటు ఓ సిఆర్‌పిఎఫ్ జవాన్ చనిపోయారు. అదేరోజు దోడా జిల్లాలో ఉగ్రదాడిలో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. జులై 7వ తేదీన రాజౌరీ జిల్లాలోని ఓ సెక్యూరిటీ పోస్టుపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇందులో ఓ సైనిక జవాను తీవ్రంగా గాయపడ్డారు. జులై 8న కథువా జిల్లాలో జరిగిన దాడిలో అయిదుగురు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. జులై 16న దోడా జిల్లాలో జరిగిన ఉగ్రదాడిలో నలుగురు భద్రతా సిబ్బంది అమరులయ్యారు. వీరిలో ఒక ఉన్నతాధికారి ఉన్నారు.

## మా ఉద్యమం ఆగదు.. ఢిల్లీకి మళ్లీ ర్యాలీ చేపడతాం: బికెయు



**న్యూఢిల్లీ, జులై16:** దేశరాజధాని ఢిల్లీ సరిహద్దులో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. పంజాబ్, హర్యానా సరిహద్దులోని శంభూ ప్రాంతంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అడ్డుకట్టల్ని తొలగించగానే ఢిల్లీకి ర్యాలీ చేపట్టే యోచనలో ఉన్నట్లు భారతీయ కిసాన్ యూనియన్ నేతలు చెబుతున్నారు. జంతర్‌మంతర్‌లో గానీ, రామ్‌లీలా మైదానంలో గానీ శాంతియుత నిరసనకు దిగుతామన్నారు. ఈ సారి తమను అడ్డుకున్నా, రహదారిపై బారికేట్లు ఏర్పాటు చేసినా హర్యానా ప్రభుత్వమే బాధ్యత వహించాలని బికెయు స్పష్టం చేసింది. పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం తో పాటు వివిధ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేంద్రానికి వ్యతిరేకంగా రైతులు గత కొన్నాళ్లుగా నిరసన చేపడుతున్న విషయం తెలిసిందే. ఉద్యమంలో భాగంగా ఫిబ్రవరిలో రైతులు చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని భద్రతా బలగాలు అడ్డుకోవడంతో ఘర్షణ తలెత్తింది. అప్పటి నుంచి హర్యానా సరిహద్దులోనే శిబిరాలను ఏర్పాటు చేసుకుని రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఘర్షణల నేపథ్యంలో శింబు సరిహద్దు వద్ద అధికారులు రోడ్డును మూసివేసి, రాకపోకలు నిలిపివేశారు. దీనిపై విచారణ చేపట్టిన పంజాబ్, హర్యానా హైకోర్టు ప్రయాణికుల ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకుని రహదారిపై ఏర్పాటుచేసిన అడ్డంకుల్ని తొలగించాలని ఆదేశించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం జాతీయ రహదారుల్ని దిగ్బంధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదంటూ అడ్డంకుల్ని తొలగించడం అనివార్యమైంది. ఈ క్రమంలో ఢిల్లీకి మరోసారి ర్యాలీ చేపట్టేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. మరోవైపు మార్చిలో ఆందోళనలు నిర్వహించిన సమయంలో అరెస్టయిన నవ్‌దీప్‌సింగ్‌కు సంఘీభావంగా బుధ, గురువారం అంబాలాలో శాంతియుత నిరసన చేపట్టనున్నట్లు భారతీయ కిసాన్ యూనియన్ ప్రకటించింది. ఫిబ్రవరిలో రైతులు, భద్రతా బలగాల మధ్య తలెత్తిన ఘర్షణల్లో శుభ్‌కరణ్‌సింగ్ అనే యువ రైతు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒకవేళ రైతులు మళ్లీ చలో ఢిల్లీకి పిలుపునిస్తే పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశం ఉంది.

## పాకిస్థాన్‌లో సైనిక స్థావరంపై ఆత్మాహుతి దాడి..

# ఎనిమిది మంది సైనికులు మృతి

**ఇస్లామాబాద్, జులై 16:** పాక్‌లో బన్నూ కంటోన్మెంట్ పై భారీ ఉగ్ర దాడి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి నేడు పాక్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ విభాగం మీడియాకు దీని సమాచారం తెలియచేసింది. బన్నూ కంటోన్మెంట్‌పై 10 మంది ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు పేలుడు పదార్థాలు నింపిన వాహనంతో గోడను కూల్చివేశారు. ఈ క్రమంలో ఎనిమిది మంది సైనికులు మృతి చెందినట్లు వెల్లడించింది. దీంతో పాక్ సైన్యం కూడా ఎదురుదాడి చేయడంతో దాదాపు 10 మంది ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉగ్రదాడి జరిగిన దాదాపు 24 గంటల తర్వాత పాక్ సైన్యం ప్రకటించడం గమనార్హం. దాడి జరిగిన ప్రదేశానికి దగ్గర్లోనే సైన్యానికి చెందిన కీలక సప్లై డిపో ఉంది. తొలుత ఇద్దరు ఆత్మాహుతి దళ సభ్యులు దాడి చేశారని వారి వెనక మరో 8 మంది వచ్చారని అధికారులుచెబుతున్నారు. ఇక్కడ ఉగ్రదాడి పేలుళ్ల 15 కిలోమీటర్ల దూరంలోని డొమెల్ టౌన్‌లోకి స్పష్టంగా వినిపించినట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొంటున్నారు. కంటోన్మెంట్ ప్రాంతం మొత్తం నల్లటి పొగతో నిండిపోయినట్లు వారు చెబుతున్నారు. బాంబు పేలుళ్ల తీవ్రతకు చుట్టుపక్కల ఇళ్ల గోడలు బీటలు వారినట్లు పేర్కొన్నారు. అఫ్ఘాన్ సరిహద్దుల్లో పాక్ దళాలు తీవ్రస్థాయిలో ముప్పును ఎదుర్కొంటున్నాయి. మరోవైపు అఫ్ఘాన్‌లోని తాలిబన్లు డ్యూరాండ్ రేఖను అంగీకరించడం లేదు. ఈ ప్రాంతంలో టిటిపి గ్రూపు చాలా చురుగ్గా ఉంది. ఈ గ్రూప్ అఫ్ఘానిస్థాన్‌లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలను నిర్వహిస్తోంది. డిసెంబర్ 2023లో డేరా ఇస్మాయిల్ ప్రాంతంలో సైన్యంపై ఉగ్రవాదులు దాడి చేశారు. నాడు మొత్తం 23 మంది ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఖైబర్ ప్రావిన్స్‌లో ఉగ్రవాదం గణనీయంగా పెరిగిపోయింది.


## 18న మళ్లీ తెరవనున్న పూరీ 'రత్నభాండార్'



**భువనేశ్వర్, జులై 16:** పూరి జగన్నాథ ఆలయంలోని రత్నభండార్‌ను రానున్న గురువారం మళ్లీ తెరిచేందుకు నిర్ణయించారుర. రత్నభండార్‌లోని లోపలి గదిని తెరవనున్నట్లు జగన్నాథ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ ఎస్జేటిఎ వెల్లడించింది లోపలి గదిలో ఉన్న ఆభరణాలను తాత్కాలిక గదికి తరలించేందుకు గురువారం భాండార్‌ను మళ్లీ తెరుస్తామని ప్రకటించారు. ఆదివారం రత్నభాండార్‌ను 46 ఏళ్ల తర్వాత తెరిచిన సంగతి తెలిసిందే. ఎస్జేటిఎ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబింద పదే,జస్టిస్ బిశ్వంత్ రాత్, పూరి కలెక్టర్ సిద్ధార్థ్ శంకర్ స్వెయిన్‌తోపాటు ఇతర అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. జులై 18వ తేదీన ఉదయం 9.51 నిమిషాలనుంచి 12.15 నిమిషాలమధ్య కాలంలో రత్నభాండార్ తాళాలను ఓపెన్ చేస్తామని, అక్కడ ఉన్న విలువైన వస్తువులను తాత్కాలిక రూమ్‌కు తరలిస్తామని పురావస్తుశాఖ అధికారులు తమకు సహకరిస్తారని ఈ ఈవెంట్‌ను మొత్తం విడియోగ్రఫీ చేస్తామని జస్టిస్ రాథ్ తెలిపారు. ఆభరణాలను నిక్షిప్తంచేసే తాత్కాలిక వేదికవద్ద సిసిటివిలు అమరుస్తామన్నారు. అగ్నిరోణ చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. జులై 18వ తేదీ ఆలయ నిర్వాహకులు విధించే నిబంధనలకు కట్టుబడి భక్తులు ఉండాలనిఎస్జేటిఎ తన అప్పీల్‌లో కోరింది. లోపలి గదిలో బాక్సులు,అల్మారాలను బృందం వీక్షించిందని, అయితే బహుదాయాత్ర, సునాబేషా కార్యక్రమాలు న్నందున బంగారు ఆభరణాలనుస్ట్రాంగ్‌రూమ్‌కు తరలించేందుకు నిరాకరించినట్లు జస్టిస్ రాథ్ తెలిపారు. బయట గదిలో ఉన్న విలువైన వస్తువులను చాంగ్‌డా మేకప్ స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించినట్లు చెప్పారు. లోపలి గదికి చెందిన తాళం చెవులను ఆర్కియాలజీకి ఇవ్వబోమని నియమావళి ప్రకారమే తాళాలు తీస్తామని ఆలయ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబంద్ పథే తెలిపారు.

# అధికార బంగ్లాలను ఖాళీ చేయండి

## 200 మందిపైగా మాజీ ఎంపిలకు నోటీసులు



**న్యూఢిల్లీ, జులై 16:** సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. లోక్‌సభలో సభ్యులు ప్రమాణం సైతం పూర్తయింది. అయితే తాజా ఎంపిలకు అధికారిక బంగ్లాలను ప్రభుత్వం కేటాయించాల్సి ఉంది. ఆ క్రమంలో మాజీలుగా మారిన ఎంపిలు.. తమ అధికారిక బంగ్లాలు ఖాళీ చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో లుటియన్స్‌లో కేటాయించిన అధికారిక బంగ్లాలు వెంటనే ఖాళీ చేయాలని దాదాపు 200 మందిపైగా మాజీ ఎంపిలకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ మంగళవారం వెల్లడించింది. మరి కొంత మందికి నోటీసులు జారీ చేయాల్సి ఉందని పేర్కొంది. తమకు కేటాయించిన అధికారిక బంగ్లాలు ఖాళీ చేయాల్సిందేనని మాజీ ఎంపిలకు ఈ సందర్భంగా సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఒకవేళ ఖాళీచేయకుంటే వారిని బలవంతంగానైనా ఖాళీ చేయిస్తామని హెచ్చరించింది. అయిలు అయితే లోక్‌సభ రద్దయిన నెల రోజులలోపు ఎంపిలంతా తమ కేటాయించిన బంగ్లాలను ఖాళీ చేయాల్సి ఉందని పేర్కొంది. లోక్‌సభలో ఎంపిలతోపాటు కేంద్ర మంత్రులకు సైతం అధికారిక బంగ్లాలు కేటాయించాల్సిన బాధ్యత కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖదేనని స్పష్టం చేసింది. నిర్ణీత గడువులోపు మాజీ ఎంపిలు, కేంద్రమంత్రులు తమ అధికారిక బంగ్లాలు ఖాళీ చేయాలని లేకుంటే.. తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. మరోవైపు ఏ కేంద్ర మాజీ మంత్రికి బంగ్లా ఖాళీ చేయాలని తాము నోటీసులు జారీ చేయలేదని స్పష్టం చేసింది. అయితే కేంద్ర మాజీమంత్రి స్మృతిఇరానీ.. అమేధి ఎంపిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. దీంతో ఆమె ఇటీవల తన అధికారిక బంగ్లాను సైతం ఖాళీచేశారని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గుర్తుచేసింది.

## చాందిపుర వైరస్‌తో ఆరుగురు చిన్నారులు మృతి


**సబర్‌కాంత(గుజరాత్), జులై 16:** గుజరాత్‌లో అనుమానాస్పద వైరస్ కలకలం రేపుతోంది. దీనివల్ల జులై 10నుంచి ఇప్పటివరకూ ఆరుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మొత్తంగా వైరస్ సోకిన వారి సంఖ్య 12కు చేరిందని ఆరోగ్యశాఖ మంత్రి రిషికేశ్‌పటేల్ వెల్లడించారు. బాధితులు సబర్‌కాంత, ఆరావళి, మహిసాగర్, ఖేడా జిల్లాలకు చెందినవారని మంత్రి తెలిపారు. వారిలో రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లకు చెందినవారు కూడా ఉన్నారని అందరికీ గుజరాత్‌లోనే చికిత్స అందుతున్నదని చెప్పారు. అనుమానిత చాందీపుర వైరస్ వల్లే ఆరుమరణాలు సంభవించాయని ప్రాతమికంగా తెలుస్తోంది. పూర్తిస్థాయి దృవీకరణ నిమిత్తం నమూనాలను పూణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించామని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈవైరస్ సోకిన వ్యక్తిలో జ్వరం, ఫ్లూ, మెదడువాపు వంటి లక్షణాలు కనిపిస్తాయి. దోమలు ఇతర కీటకాలద్వారా వ్యాప్తిచెందు తుంది. ఈ వైరస్ అంటువ్యాధికాదని, ఈ వైరస్‌ను అదుపులో ఉంచేందుకు ప్రభావిత ప్రాంతాల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకూ 18,646 మందిని పరీక్షించినట్లు మంత్రి వివరించారు.

## దోడా ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ అధికారి సహా నలుగురు జవాన్లు వీరమరణం

**దోడా(శ్రీనగర్), జులై 16:** జమ్ముకాశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతోజరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ అధికారిసహా నలుగురు జవాన్లు వీరమరణం పొందారు. దోడా జిల్లాలోని దెసా అటవీప్రాంతంలో ఉగ్రవాదులున్నారనే సమాచారంతో భారత సైన్యం స్థానిక పోలీసులు సోమవారం రాత్రి 7.45 గంటలకు సంయుక్త ఆపరేషన్‌చేపట్టాయి. ఈ క్రమంలో టెర్రిస్టులు భద్రతా సిబ్బందికి మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు ఆర్మీ సిబ్బందితోపాటు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించగా ఆర్మీ అధికారితోపాటు మరోముగ్గురు జవాన్లు మరణించినట్లు అధికారులు తెలిపారు. రాత్రి తొమ్మిదిగంటల సమయంలో ఎన్‌కౌంటర్ ప్రారంభం అయిందని, భారీకాల్పులు జరిగాయని ఇండియన్ ఆర్మీ సోషల్ మీడియాలో ప్రకటించింది. 20నిమిషాలకుపైగా కాల్పులు జరిగాయని వెల్లడించింది. గాయపడినవారిలో పలువరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని అధికారులు తెలిపారు. ఈ దాడికి పాల్పడింది తామేనని పాకిస్థాన్ ఉగ్ర సంస్థ జైషే మహ్మద్‌కు చెందిన కశ్మీర్ టైగర్ ప్రకటించింది. వారం రోజుల్లో జమ్మురీ జియన్‌లో ఇది రెండో పెద్ద ఎన్‌కౌంటర్.

## మరాఠా కవి ఇంట్లో విలువైన వస్తువులు చోరీ

# గొప్పకవి అని గుర్తించిన దొంగ తిరిగి ఇచ్చేసిన వైనం



**ముంబయి, జులై 16:** ప్రముఖ మరాఠా కవి నారాయణ సర్వే ఇంట్లో వస్తువులు వివిధ ఉత్పత్తులు చోరీచేసిన దొంగ చివరకు పశ్చాత్తాపంతో ఆ వస్తువులను ఆ కవి ఇంటికి స్వయంగా తీసుకెళ్లి అప్పగించినట్లు తెలుస్తోంది. పట్టణప్రాంత ఉద్యోగుల సమస్యలను తన పద్యాల్లో చూపించిన ప్రముఖ కవిగా నారాయణ్‌సర్వేకు పేరుంది. అలాంటిప్రముఖ కవి ఇంట్లో తాను దొంగతనం చేసి తప్పుచేసానని ఎంతో మనస్తాపానికి గురయిన ఆ దొంగ ఆ విలువైన వస్తువులన్నింటినీ తిరిగి ఆయన ఇంటికి తీసుకెళ్లి ఇచ్చేసాడు. ఒక లెడ్ టివిమాత్రం రాయ్‌గడ్‌జిల్లాలోని నేరల్‌ప్రాంతంలోఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ దొంగచేసిన మంచిపని ఏంటంటే పోలీసుల సమక్షంలోనే ఆ విలువైన వస్తువులన్నింటినీ ఇచ్చినట్లు తేలింది. 84 ఏళ్ల వయసులో సర్వే 2010 సంవత్సరం ఆగస్టు 16వ తేదీ చనిపోయారు. ముంబయిలోనే జనికనమంచిన ఆయన అర్బన్ వర్కింగ్‌క్లాస్ ప్రజల కష్టాలను కళ్లకు కట్టినట్లు తన పద్యాల్లో చూపించేవారు. సర్వే కుమార్తె సుజాతా, ఆమె భర్త గణేశ్ ఘారేలు ఇపుడూ ఇంట్లో నివసిస్తున్నారు. పదిరోజులపాటు వారు తన కుమారుని వద్దకు విరార్ వెళ్లారు. ఆసమయంలో డోర్ లాక్ ఉండటంతో దొంగ గమనించి ఇంట్లో దొంగనానికి పాల్పడ్డాడు. ఇంట్లో కొన్ని విలువైన వస్తువులతోపాటు ఒక ఎల్ఇడి టివిని కూడా తీసుకుపోయాడు. మరుసటిరోజు మరికొన్ని వస్తువులు తీసుకెళ్లేందుకు వచ్చిన ఆ దొంగ నారయణ్‌సర్వే ఫోటో, కొన్ని స్మృతిచిహ్నాలను గుర్తించాడు. అన్నింటినీ చదివిన దొంగత తాను ఎంతో తప్పుచేసానని భావించి మొత్తం అన్ని వస్తువులను వెనక్కి తెచ్చేసాడు. అంతేకాకుండా ఒక చిన్న నోట్‌ను కూడా గోడపై అంటించాడు. ఒక గొప్ప రచయిత కవి ఇంట్లో దొంగతనంచేసి వాటిని దొంగిలించినందుకు క్షమాపణలు చెపుతున్నట్లు చెప్పాడు. ఆదివారం విరార్ నుంచి వచ్చిన సర్వే కుమార్తె అల్లుడు గోడపై ఉన్న ఆ నోట్ చదివి ఆశ్చర్యపోయారని నేరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శివాజీ ధవ్లే చెప్పారు.కవిగా మారేముందు నారాయణ్‌సర్వే ఒక అనాధగా ముంబయి వీధుల్లో పెరిగారు. ఒక ఇంటిపనివాడిగాను, హోటల్‌లో గిన్నెలు శుభ్రం చేసేవాడిగాను, పెంపుడు జాగిలానికి కేర్‌టేకర్‌గాను పనిచేసారు. అలాగే పాల డెలివరీబాయ్‌గాను,పోర్టర్‌గా కూడా పనిచేసారు. మరాఠీ సాహిత్యంలో సర్వే పట్టణప్రాంతాల్లోని ఉద్యోగుల జీవనసమస్యలపై ఆయన రాసిన పద్యాలు, కవితలు ఎంతోప్రాచుర్యం పొందాయి.

## భద్రతా లోపాలకు ప్రభుత్వానిదే బాధ్యత: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జులై16:** జమ్మూకశ్మీర్‌లోని ఉగ్రదాడిపై ప్రతిపక్ష నేత నేత రాహుల్‌గాంధీ ఎక్స్‌వేదికగా స్పందించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం నిలవాలని పిలుపు నిచ్చారు. గత కొన్ని నెలలుగా భారత సైన్యంపై ఉగ్రదాడులు పెరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పరిస్థితికి ప్రభుత్వ విధానాలే కారణమని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.'నేడు జమ్మూకశ్మీర్‌లో అమరులైన సైనికులకు నివాళి. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. ఒక దాని తర్వాత మరొకటి ఉగ్రదాడులు జరగడం ఆందోళనకరం. ఈ వరుసదాడులు అక్కడి పరిస్థితులను తెలియజేస్తున్నాయి. బీజేపీ తప్పుడు రాజకీయాల ఫలితాలను సైనికులు, వారి కుటుంబాలు అనుభవిస్తున్నాయి. ఈ భద్రతా వైఫల్యానికి ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి. దేశ సైనికులకు హాని చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేశం మొత్తం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడాలి' అని రాహుల్ తన ట్విటర్ ఖాతాలో పేర్కొన్నారు.

# వ్యాస రూపాయ.. విష్ణువే...
# నేడు తొలి ఏకాదశి పర్వదినం

ప్రభాతవార్త.... నరసాపురం : నేడు తొలి ఏకాదశి పర్వదినం. దీంతో విష్ణు ఆలయాలు భక్తులతో కీటకటలాడతాయి. మంగళవారం రాత్రికి ద్వారకా తిరుమల లో భక్తుల రద్దీ కనబడింది. తొలి ఏకాదశి నాడు హిందువులందరూ పిల్ల పాపలతో వెళ్లి భగవాన్ దర్శనం చేసుకుంటారు. లక్ష్మీదేవి విష్ణువులను పూజిస్తారు. తొలి పండుగ కావడం వల్ల గుమ్మాలకు మామిడి తోరణాలు అలంకరిస్తారు. స్వామివారికి పూజా ధికాలు నిర్వహిస్తారు. పేదలకు వస్త్ర దానం అన్నదానం చేస్తారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆలయాలను కూడా అలంకరించారు.



- హిందువుల పండుగలకు ఆరంభం
- ఆలయాల్లో భక్తుల రద్దీ
- అభిషేకాలతో మారుమ్రోగే దేవాలయాలు...
- ద్వారకాతిరుమలకు భక్తుల రద్దీ

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# కూటి కోసం....కూలి కోసం

- ◆ గల్ఫ్ వెళ్లి బ్రతుకుదామనే... ◆ గల్ఫ్ వర్కర్స్ సంరక్షణపై దృష్టి సారించిన జిల్లా కలెక్టర్
- ◆ జిల్లాలో రిజిస్టర్ ఏజెన్సీల ద్వారా మాత్రమే గల్ఫ్ కి వెళ్ళేందుకు చర్యలు ప్రారంభం...
- ◆ ఉపాధి పొందేందుకు వెళ్లే మహిళలకు శిక్షణ
- ◆ గల్ఫ్ బాధితుల ఇబ్బందులను జిల్లా స్థాయిలో పరిష్కరించి సురక్షితంగా పంపేందుకు ప్రణాళికను అమలు ◆ఉపాధి కోసం వెళ్లే మహిళలు మోసపోకూడదు.
- ◆ జిల్లా కలెక్టర్ నాగరాణి



భీమవరం: ప్రభాతవార్త :గల్ఫ్ దేశానికి ఉపాధి కోసం వెళ్లి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళా వర్కర్ల ఆవేదనను ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గల్ఫ్ వలస కారణంగా ఏ మహిళ మోసపోకూడదనే లక్ష్యంతో చర్యలను వేగవంతంగా ప్రారంభించారు. ఈ విషయమై మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టర్ చాంబర్ ముందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఏపీ లిమిటెడ్ ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమావేశమై గల్ఫ్ సురక్షిత వలసలపై సమీక్షించారు. జిల్లాలో ఉపాధి మార్గాలు మెండుగా ఉన్నాయని మహిళలు వాటిని సద్విని చేసుకోవాలని కోరారు. కుటుంబ సభ్యులకు దూరమై సుధూర ప్రాంతాలకు వెళ్లేవారు జిల్లాలో ఉపాధి మార్గాలపై ఆలోచన చేయాలన్నారు. గల్ఫ్ వెళ్లాలని కృత నిశ్చయంతో ఉన్న మహిళలు ఏజెన్సీల ద్వారా మోసపోకుండా నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణతో పాటు సురక్షితమైన మార్గం ద్వారా గల్ఫ్ కు పంపేందుకు కార్యాచరణ రూపొందించి అమలకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉపాధి కోసం విదేశాలకు ఎలా వెళ్లాలి, ఇందుకు అవసరమైన ధ్రువపత్రాలు ఏం కావాలి, సురక్షితమైన ఏజెన్సీ నా కాదా, తొలుత ఎవరిని సంప్రదించాలి, శిక్షణ ఎలా పొందాలి తదితర విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలో తొలుత "గల్ఫ్ వర్కర్స్ సహాయ కేంద్రం" ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీనికోసం డి ఆర్ డి ఏ, పోలీస్, ఐ సి డి ఎస్, కార్మిక శాఖల సిబ్బందితో టీమ్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు ఆరవ తేదీన గుర్తింపు పొందిన, పొందని ఏజెన్సీలతో వర్క్ షాప్ నిర్వహించేందుకు సన్నాహం చేస్తున్నట్లు వివరించారు. తొలుత గల్ఫ్ కు వెళ్లే మహిళలను గుర్తించి, వర్క్ షాప్ నందు వారికి పూర్తి అవగాహన కలిగించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం వారికి కుకింగ్, భాష నేర్చుకోవడం, బేబీ కేరింగ్, హౌస్ కీపింగ్ తదితర అంశాలపై పూర్తి శిక్షణను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఉపాధి మార్గంలో ఏ ఒక్క మహిళ మోసపోకుండా సురక్షితమైన మార్గంలో క్షేమంగా



వెళ్లి వచ్చే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జూమ్ కన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఐఎల్ఓ ప్రతినిధి నెహ్వా అద్వానీ, ఇంటర్నేషనల్ నాన్ రెసిడెంట్స్ తెలుగు ఆర్గనైజేషన్ సీఈవో హేమ గల్ఫ్ కు వెళ్లే మహిళ వర్కర్ల భద్రత, సురక్షిత ప్రయాణం పై వారి సూచనలు, సలహాలను జిల్లా అధికారులకు వివరించారు. జిల్లాలో చేపట్టిన బృహత్తర కార్యక్రమానికి మా వంతు సహాయ సహకారం అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ సమావేశంలో ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఏపీ లిమిటెడ్ జనరల్ మేనేజర్ బి.ఆర్ క్రాంతి కుమారి, హెచ్ ఆర్ మేనేజర్ బి.సతీష్ బాబు, సీనియర్ అసిస్టెంట్ జి.గోపి, డిఆర్డిఏ పిడి ఎమ్మెస్ఎస్ వేణుగోపాల్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, ఐసిడిఎస్ పిడి బి.సుజాత రాణి, జిల్లా నైపుణ్య శిక్షణ అభివృద్ధి అధికారి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ చేతితోనే కాడి పట్టాలా.... కన్నీరయిన కెరటం... అది బస్మాసుర బీచ్...

ప్రభాతవార్త....నరసాపురం: పేరుపాలెం బీచ్... ఆ పేరు వింటే ఏమాత్రం ఆనందం రాదు. తల్లిదండ్రులకు వెన్నులో వణుకు పుడుతుంది. తమ బిడ్డ పేరుపాలెం బీచ్ కి వెళ్లాడు అని తెలిస్తే చాలు. నరాలు తెగిపోతాయి. తిరిగి వచ్చేవరకు టెన్షన్ టెన్షన్. అలాగే టెన్షన్ పడ్డాడు హనుమంతు తండ్రి కూడా. నిండా 20 ఏళ్లు లేని యువకుడిని కెరటం మింగేసింది. ఈ ప్రాంతంలో చాలా గ్రామాల్లో పేరుపాలెం బీచ్ స్మారక స్తూపాలు కట్టుకోవాలి ఏమో. ఎన్నో గడపల్లో ఆ బాధలు కన్నీళ్లు నిలిచిపోయి ఉన్నాయి. చెట్టంత కొడుకు నూరేళ్ల నిండకుండా నీరైపోయాడంటే ఏ తల్లి కంటిలో మాత్రం నీరుంటుంది. లక్ష్మణేశ్వరం గ్రామానికి చెందిన హనుమంతు మృతదేహం లభించడంతో మంగళవారం శివపంచనామా జరిపారు. చొక్కా వేసిన చెయ్యి కాడి పట్టాల్సి వచ్చింది.గోరు ముద్దలు తినిపించిన తల్లి వేళ్ళు కడసారిగా బుగ్గలు నులిమాయి. పేరుపాలెం కెరటం ఎందరందరూ యువకులను కసాయిగా తన గర్భంలో దాచేసుకుంది. ఎన్ని చర్యలు తీసుకున్న ఏదోరోజు ఏదో ఒక శవం గట్టుకు వస్తూనే ఉంది. ఇది అంతం లేని వేదనేమో. హనుమంతు కుటుంబాన్ని దేశం నాయకులు పొత్తూరి రామరాజు జక్కం శ్రీమన్నారాయణ తదితరులు ఓదార్చారు.



### విష్ణుప్రియ నగర్ సిసి రోడ్డు కు నేడే శంఖు స్థాపన.

అత్తిలి – జులై 17 ( ప్రభాత వార్త ):తణుకు మండలం వేల్పూరు గ్రామం లో పెట్రోల్ బంక్ పక్కన గల విష్ణు ప్రియ నగర్ సిసి రోడ్ కు తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ శంకుస్థాపన చేస్తారని తెలుగు దేశం నాయకులు తెలిపారు. గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## 108 లో కాన్పు



జీలుగుమిల్లి–ప్రభాతవార్త : ఓ నిండు గర్భిణీకి జీలుగుమిల్లి 108 సిబ్బంది సకాలంలో కాన్పు చేసి ప్రసంసలు పొందిన సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. మండలంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బుల్లి శ్వేత (20) పురిటి నొప్పులు రావడంతో జీలుగుమిల్లి 108 సిబ్బంది సమాచారం అందింది. దీంతో శ్వేతాను రెడ్డిగూడెం గ్రామం నుండి బుట్టాయిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా నొప్పులు అధికం కావడంతో 108 సిబ్బంది అంబులెన్స్ లోనే కాన్పు చేశారు. ఈ అంబులెన్సు లో పైలెట్ పుల్లారావు, ఏఎన్ఎం గుజ్జు రాధా కుమారి, ఆశా వసంత ఉన్నారు.

## కలిసి పని చేద్దాం.. డయేరియా నివారిద్దాం

**- ఏలూరు నగరపాలక సంస్థ - దోమల నివారణకు పటిష్ట చర్యలు**






ఏలూరు, జూలై, 16... ప్రభాతవార్త జూలై 2024, నుండి 31, ఆగస్టు, 2024 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ప్రోగ్రాం లో భాగంగా ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ఆదేశాల మేరకు మలేరియా విభాగం వారితో 14వ డివిజన్ పోణంగి లోని హరిజన పేట, వెలమపేట, ఎస్సీ కాలనీ, సాయబు పేట, సవర్లపేట, కాపు పేట, పాత పోణంగి తదితర ప్రాంతాల్లో దోమల లార్వా నిర్మూనలకు స్ప్రేయింగ్, మురుగు కాలువ కల్వర్ట్ల కింద ఫాగింగ్, ఖాళీ స్థలలోఉన్న నిలవనీటిలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగినది. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఆర్ .మాలతి , నాయకులు సాంబశివరావుగారు,బోసు బాబు , మలేరియా ఇన్స్పెక్టర్ దత్తి వేణుగోపాల్ స్వామి , మలేరియా సూపర్వైజర్ డి. దుర్గారావు, మరియు కె.శ్రీనివాసరావు ,టి. శ్యామ్ గారు, ఆరోగ్య కార్య దర్శి, ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


### పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించండి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రభుత్వాలునిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, ఆ కార్మికుల మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు మిగిలిన సమస్యలనుపరిష్కరించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య డిమాండ్ చేశారు. స్థానిక మండల సీపీఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి చైతన్య తన ప్రసంగంలో ఇటీవల పదవీ విరమణ చేసిన కార్మికుల కుటుంబాల్లో అర్హత కలిగిన ఉపాధి కొరకు ఉద్యోగం కోరిన వారికి వెంటనే ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్చేశారు. ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో స్కిల్ వర్కర్స్కు , అన్ స్కిల్డ్ వర్కర్స్ వేతనాలు ఇస్తున్నారని, ఇది సరైనది కాదని విమర్శించారు. స్కిల్డ్ వర్కర్లకు వారి, వారి స్కిల్స్ ప్రాతిపదికన వేతనాలు ఇవ్వాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం స్కిల్డ్ వర్కర్స్కు జాతీయ సెలవులు వర్తింపజేయాలని, ఎనిమిది గంటల డ్యూటీకి బదులు 12 గంటలు విధి నిర్వహణ ఉండాల్సి వస్తోందని ఆరోపించారు. కార్మికచట్టం నిబంధనల ప్రకారం ఏ కార్మికుడైనా ఎనిమిది గంటలే పనిలో ఉంటారని, ఆ విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షుడు కూనపాముల విఘ్నేష్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపాల్టీ వారు సరైన సౌకర్యాలు కల్పించడం లేదని విమర్శించారు. సమావేశంలో సీపీఐ నాయకులు జంపన వెంకటరమణరాజు, కుంచే వసంతరావు, కొత్తూరి నాగేశ్వరరావు, బొక్కా శ్రీనివాసరావు, ఇంగుర్తి నాగరాజు, శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.

# సిరిమల్లె పువ్వల్లే నవ్వు....

- చిన్నారులతో సరదాగా కాసేపు....
- కరోనా కన్నీళ్లు తుడిచిన అమ్మ చేతులు....
- బుజ్జాయిలతో మమేకమైన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి...






ఏలూరు, జూలై, 16: ప్రభాతవార్త: ఆ నవ్వులు చెదిరిపోకూడదు. ఆ చిన్నారి అడుగులు తడబడకూడదు... మీకు అమ్మానాన్న అందరూ మేమే... ఎవరూ లేరనే బిడియం వద్దు.. పదండి ముందుకు పదండి పోదాం.. అదిగదిగో కనబడుతోంది మరో ప్రపంచం.. దేశంలో కరోనా ఎంతటి భీభత్సం సృష్టించిందో అంత సులువుగా మర్చిపోలేం. ఎంతో మందిని పొట్టన పెట్టుకోవడంతో చాలామంది చిన్నారులను అనాధలను చేసింది. అలాంటి పిల్లలు సమాజంలో ఇబ్బందులకు గురికాకూడదనే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన పియంకేర్ చిన్నపిల్లల పథకం వారి జీవితాలకు కొంత భరోసా కల్పించింది. అలాంటి పిల్లల్లో అనాధలమనే ఆలోచన రాకుండ ఉండేందుకు చిన్నారులతో కాసేపు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సరదగా గడిపి వారిలో ఉత్సాహం నింపారు. విధినిర్వహణలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ కొంత తీరిక చేసుకొని చిన్నారులతో సరదాగా గడిపారు. చిన్నారులను ఆప్యాయంగా దగ్గరకు తీసుకొని వారితో మమేకమై మాట మంతి కలిపారు. దాంతో చిన్నారులు ఎటువంటి సంకోచం లేకుండా కేరింతలు కొట్టారు. పియంకేర్ బాలల పథకంలో మైనారిటీ తీరిన లబ్దిదారి అయిన ఒక యువతి వివాహం చేసుకొని చిన్నారికి జన్మనిచ్చింది. ఆ బుజ్జాయిని తనఒడిలోకి చేర్చుకొని కలెక్టర్ కొంతసేపు సరదాగా గడిపారు. అధికారే కాదు... ఆప్యాయతలు పంచే అమ్మగా ఆ చిన్నారులకు కనపడింది కలెక్టరమ్మ....

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి:వైద్యాధికారి సరాబు సునీల్




కాళ్ల, జూలై 16(ప్రభాతవార్త):పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి సరాబు సునీల్ తెలిపారు. మండల కేంద్రమైన కాళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవద్ద డెంగ్యూ మాసోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సునీల్ మాట్లాడుతూ కొబ్బరి బోండాలు, వాడేసిన టైర్లు ఇంటి ఆవరణలో నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిలువ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది దోమలు కుట్టడం వలన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదన్నారు. దోమలు వృద్ధి చెందకుండా స్ప్రేయింగ్ చేయించుకోవాన్నారు. ఎవరైనా జ్వరముతో బాధపడుతున్నట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకొని చికిత్స చేయించుకోవాలన్నారు. క్షయ వ్యాధి మీద అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమం ఎస్. టి. ఎస్.బి. సుజనా, ఎస్టి.ఎల్.ఎస్.కె. చంద్ర దొర రెడ్డి శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి. సునీత, వైద్య సిబ్బంది, యం.ఎల్.ల ఎచ్. పి.లు, ఏ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.జులై 18 నుండి ఆగస్టు 2వ తేదీ వరకు జరుగు లేప్రెసి సర్వే కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరారు.

## ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా
### ఎమ్మెల్యే పితాని

పెనుమంట్ర, జూలై–16, ప్రభాతవార్త: గోస్తానని నది డ్రైన్, జి ఎన్ వి కెనాల్ ఆయకట్టు ప్రాంతం తరచూ ముంపుకు గురవుతుందని శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఇరిగేషన్ ఎస్ ఈ అధికారులతో ముంపు ప్రాంతాల్లో సందర్శించి ముంపుకు గల కారణాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. గోస్తని నది జి అండ్ వీ కెనాల్ కలిసే వేల్పూరు వద్ద గోదావరి ఇన్–ఫ్లో పెరగడంతో ఆ నీటిని మురుగు కాల్వ లోకి వదిలిపెట్టడం, అలాగే వారం రోజులుగా కురిసిన వర్షాలకు ఎగువు నుండి వచ్చిన వర్షపు నీరు దిగువకు వెళ్లకుండా గోస్తానీ నదిలో పెరిగిపోయిన కిక్కిస, గుర్రపు డెక్క, కలుపు మొక్కను తొలగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. జి ఎన్ వి కెనాల్ లో పేరుకు పోయిన తూడును తొలగించేందుకు రూ.9.00 లక్షలు యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించామని ఇరిగేషన్ ఎస్ ఈ జి శ్రీనివాస్ తెలిపారు. గోస్తని నదిలో కిక్కిస తొలగించేందుకు రూ. 20.00 లక్షలతో టెండర్లు పిలిచామని తెలిపారు. త్వరలోనే తొలగిస్తామని అన్నారు. గోస్తనీ నది జి ఎన్ వి కెనాల్ కలిసే వేల్పూర్ ప్రాంతంలో బైపాస్ చేయాలని ప్రభుత్వానికి నివేదిస్తామని టెక్నికల్ బృందం



పరిశీలించి సలహాల మేరకు శాశ్వత పరిష్కారం చేసి రైతులను ఆదుకుని పంట నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఈ జి శ్రీనివాస్ ఇరిగేషన్ ఈ ఈ ఎంవివి కిషోర్, ఏఈలు ఎ. సత్యనారాయణ, ఏవి సత్యనారాయణ, మాజీ నీటి సంఘం చైర్మన్ వెలగల బుల్లి రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కాసాని విజయ్, ప్రసాద్, కడలి ఏడుకొండలు, తమనంపూడి దుర్గారెడ్డి, కర్రి సుబ్బారెడ్డి, వరికూటి సాయి కిషోర్, చింతపల్లి రామకృష్ణ, సత్తి సత్యానంద రెడ్డి, దండు నాగరాజు సానబోయిన గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు తాడేపల్లిగూడెం ఆచంట పెనుగొండ పెదవేగి భీమడోలు గణపవరం ఆకివీడు పోలవరం చింతలపూడి లింగపాలెం మొగల్తూరు బుట్టాయిగూడెం దెందులూరు పెంటపాడు మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

## అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలి



పెనుమంట్ర, జూలై-16, ప్రభాతవార్త: గ్రామాల్లో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు సంబంధిత అధికారులు సమాచారం పంపాలని పెనుమంట్ర మండల పరిషత్ అధ్యక్షులు కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసు రెడ్డి) అధికారులకు సూచించారు. మంగళవారం ఎంపీడీఓ పి పద్మజ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరు గురించి సమీక్ష చేయాలని ఎంపీడీఓ పి పద్మజ అధికారులకు సూచించారు. ఈ సందర్భంలో వైద్య శాఖ సభ్యులకు వివరిస్తున్న సమయంలో తమ గ్రామ సర్పంచ్ వెలగల సుగుణకు వైద్యశాఖ నుండి ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని మాజీ సాగునీటి సంఘం మండల కమిటీ చైర్మన్ వెలగల బుల్లి రామిరెడ్డి ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. భవిష్యత్తులో ప్రతి శాఖ నుండి స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ నుండి మండలంలో 50 శాతం రైతులకు తమ ఖాతాలో జమ కావలసి ఉందని, కొద్ది రోజుల్లో పూర్తిస్థాయిలో జమ అవుతాయని ఏఓ ఎ జ్యోషిల రైతులకు వివరించగా జుత్తిగ సర్పంచి తమనంపూడి వీరెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం సార్వా నారుమడి దశ నుండి నాట్లు వేసే ఉన్నారని రైతు చేతిలో చిల్లిగవ్వ లేదని సమావేశంలో ఎంపీపీ అడిగారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రి గౌరీ సుభాషిణి, వైస్ ఎంపీపీ వాసంశెట్టి కిరణ్, రెండో వైస్ ఎంపీపీ ఈది అనిత, తాసిల్దార్ కోట లక్ష్మీ కళ్యాణి, అయా శాఖలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జుత్తిగ లయన్స్‌క్లబ్ అధ్యక్షులుగా వెంకట రామారెడ్డి నియామకం



పెనుమంట్ర, జూలై-16, ప్రభాతవార్త: మండలంలోని జుత్తిగ గ్రామ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా డి వెంకట రామారెడ్డి నియామకం అయ్యారు. మంగళవారం లయన్స్ క్లబ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో క్లబ్ అధ్యక్షులుగా డి వెంకట రామారెడ్డి, కార్యదర్శిగా జి జ్యోతి, కోశాధికారిగా ఎస్ రామకృష్ణారెడ్డి నియామకమయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వెంకటరామారెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా తనకు అవకాశం ఇచ్చినందుకు క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు కలసికట్టుగా అడుగులు వేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్ పర్సన్ గొంట్ల కృష్ణమూర్తి, రీజియన్ సెక్రటరీ మతి శ్రీ రమేష్, జుత్తిగ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తమ్మిలేరుకు తాకుతున్న వరద



చాట్రాయి, జులై16, ప్రభాతవార్త : తెలంగాణలో వర్షాలు భారీగా పడుతూ ఉండటంతో తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు వరద తాకిడి మొదలైంది. ఖమ్మం జిల్లాలో వర్షాలు విపరీతంగా పడటంతో బేతపల్లి అలుగు నుండి తమ్మిలేరుకు నీరు పుష్కలంగా వస్తోంది. గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో తమ్మిలేరుకు జలకళ మొదలైంది. తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు కింద అధికారంగా పదివేల ఎకరాలు సాగులో ఉండగా అనధికారికంగా మరో ఐదు వేల ఎకరాలు సాగు అవుతుంది. ఇప్పటివరకు తమ్మిలేరులో నామ మాత్రంగా నీరు ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో వరదరావడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ్మిలేరు ప్రాజెక్టు నుండి ఏలూరు జిల్లాలోని పలు చెరువులకు నీరు విడుదల చేసి వరి సాగు చేస్తారు. మండలంలో పోలవరం మర్లపాలెం, చాట్రాయి, కొత్తగూడెం గ్రామాల్లో తమ్మిలేరు సాగు అవుతుంది. ఇప్పటికే తమ్మిలేరు ఆయకట్టు కింద నాట్లు ముమ్మరంగా మొదలయ్యాయి. తమ్మిలేరుకు నీరు పుష్కలంగా వస్తే రెండు పంటలకు డోకా లేదని రైతులు అంటున్నారు.

# మానవుడు దయాగుణం కలిగి ఉండాలి.

## నూతన కార్యవర్గంలో పలువురు వక్తలు పిలుపు.



ఉండి .జులై16. ప్రభాతవార్త.:మానవుడు దయా, సేవ గుణం కలిగి ఉండాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గం పిలుపునిచ్చింది. ఆపదలో వున్న వ్యక్తికి ఒక్క చిన్న ఓదార్పు వెయ్యి ఏనుగుల బలం నిస్తుందని స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర అభివృద్ధి, విస్తరణ కన్వీనర్ సాగిరాజు జానకిరామరాజు అన్నారు. ఉండి మండల పరిషత్ సమావేశ మందిరం లో మానవత ఉండి మండల శాఖ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం జరిగింది . ఈ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా జానకి రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సంస్థ అధ్యక్షులు సత్యనారాయణ అధ్యక్షత వహించారు. జానికి రామరాజు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కష్టాల్లో వున్న వాడికి మాట సాయం గొప్ప ఊరట నిస్తుందాన్నారు. జిల్లా అధ్యక్షులు తాడేపల్లి మోహన్ రావు మాట్లాడుతూ శాంతి జీవనం అందరూ అలవరచు కోవాలన్నారు. ఎంపిపి ఇందుకూరి హరినారాయణ రాజు, ఎంపిడిఓ రవీంద్ర, ఈఓ పి ఆర్డీ రామకృష్ణా రెడ్డి, రుద్రరాజు సూరి నారాయణరాజు యువరాజు, నాగబాబు, తదితరులు మాట్లాడారు. నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులు గా పెన్మెత్స రామకృష్ణం రాజు, ప్రధాన కార్యదర్శి గా గాదిరాజు రంగరాజు, కోశాధికారిగా కట్రెడ్డి తాండవ నాగ సత్య నారాయణ, తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో, దంగేటి రామ లింగేశ్వార రావు,నరేంద్ర బాబు, పెద వీరప్ప,గాదిరాజు వేంకటేశ్వర రాజు, ఆంజనేయులు, పెన్మెత్స రంగ ప్రాసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో అన్నసమారాధన



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణం అశ్వారావుపేట రోడ్డులో రాజుల కాలనీలో వేంచేసియున్న శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయంలో మంగళవారం అన్నసమారాధన నిర్వహించారు. స్వర్గీయ హర్షవర్ధన్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అన్నప్రసాద వితరణ కమిటి అధ్యక్షుడు గండికోట బాబి తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి తమలపాకులతో అష్టోత్తర పూజలు జరిపారు. కాగా, ఆలయానికి వివధ సేవల రూపేణా రూ.84,341లు ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. నిత్యాన్నదాన సత్రంలో వెయ్యిమంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు ఏర్పాట్లు పర్యవేక్షించారని ఈవో కొండలరావు తెలిపారు.

## 18న మండవల్లి మండల పరిషత్ సమావేశం

మండవల్లి జులై 16 (ప్రభాతవార్త): ఈనెల 18వ తేదీ అనగా మండవల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మధ్యాహ్నం రెండు గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్ నందు ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీ రామ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీలక్ష్మి ఓ ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా కోరారు.

## జగ్గవరపు ముత్తారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న చింతలపూడి నియోజకవర్గ టీడీపీ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డిని హైదరాబాద్‌లో మంగళవారం చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ వారి నివాసంలో పరామర్శించారు. ముత్తారెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో చింతలపూడి వచ్చి ప్రజాజీవనం సాగించాలని ఎమ్మెల్యే రోషన్ ఆకాంక్షించారు.

## చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయీ బ్రాహ్మణ సంఘం.



దెందులూరు: జూలై 16: ప్రభాతవార్త: నాయీ బ్రాహ్మణులకు ద్వారకాతిరుమలలో కల్యాణ మండపం నిర్మాణానికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఎన్నికలలో హామీ ఇవ్వడం జరిగింది. ఎంపీ సూచనల మేరకు గోపాలపురం ఎంఎల్‌ఏ మద్దిపాటి వెంకట రాజు ద్వారా తిరుమల వెళ్లి నాయి బ్రాహ్మణులకు 50 సెంట్ల స్థలాన్ని కేటాయించడం జరిగింది. అందుకు కృతజ్ఞతగా దెందులూరు నియోజకవర్గం, విజయరాయి గ్రామంలోని నాయీ బ్రాహ్మణ కమ్యూనిటీ హాలు వద్ద ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే లు మద్దిపాటి వెంకట రాజు, చింతమనేని ప్రభాకర్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏలూరు సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు, దెందులూరు నియోజకవర్గ నాయకులు కొప్పెర్ల దావీదు తెలుగుదేశం పార్టీ నాయకులు గిరిబాబు, సత్యం, కృష్ణ, రాజు గంగరాజుల మాట్లాడుతూ ఏలూరు ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చిన నెల రోజులల్లోనే హామీని నిలబెట్టుకున్నందుకు ఎంపీ, ఎంఎల్‌ఏ లకు దన్యవాదాలు చెప్పారు.

## దట్టమైన పిచ్చిమొక్కలు తొలగింపు



పోడూరు, పెన్ పవర్, జులై-16: పోడూరు కొత్తపేట శ్మశానవాటికలో పిచ్చిమొక్కలను యంత్రాల సాయంతో మంగళవారం తొలగించారు. పంచాయతీ కార్యదర్శి పుచ్చకాయల రవి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న పనులను సర్పంచి శెట్టిబత్తుల సువర్ణరాజు, ఉపసర్పంచి శీలం జయరామకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచి. మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితం మినిమించిలిపాడు రహదారి పక్కనే ఉన్న చెత్తచెదారాన్ని పరకోడు వద్దకు తరలించామన్నారు. దీంతో అంత్యక్రియలకు స్థలం లేని సమస్య తొలగించారు. ఈ క్రమంలోనే కొత్తపేటలో చిట్టడవిని తలపిస్తూ దట్టంగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగిస్తున్నామన్నారు. దీంతో గ్రామస్థులు అంత్యక్రియలకు ఇబ్బంది ఉండదన్నారు. కార్యక్రమంలో సిబ్బంది నారాయణమూర్తి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ఆవశ్యకతపై 18 న ర్యాలీ.

అత్తిలి - జులై 16 ( ప్రభాత వార్త ):రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టు వారి ఆదేశాల ప్రకారం 18 న ఉదయం 9.15 గంటలకు తణుకు మున్సిపల్ ఆఫీసు దగ్గర నుండి నరేంద్ర సెంటర్ కూడలి వరకు హెల్మెట్ ధారణ- ప్రమాదాల నివారణ అనే అంశము పైన ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ ర్యాలీ లో కళాశాల విద్యార్థులు , ఎన్సీసీ విద్యార్థులు , పోలీసులు, న్యాయవాదులు , కోర్ట్ సిబ్బంది అందరు తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని తణుకు4 వ అదనపు జిల్లా జడ్జి డి. సత్యవతి కోరారు.

## పన్నాస సుబ్బు ను పరామర్శించిన సుధా



కైకలూరు జూలై 16 (ప్రభాతవార్త): జనసేన నాయకులు పన్నాస సుబ్బు ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో టిడిపి నాయకులు వీరాబత్తిన సుధా మంగళవారం ఆలపాడు వెళ్లి పరామర్శించారు. అనంతరం అనారోగ్యానికి గల కారణాలను తెలుసుకుని ధైర్యం కల్పించారు. పరామర్శించినవారిలో జనసేన నాయకులు మంగినేని రామకృష్ణ,దుర్గం శ్రీనివాస్,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,జిల్లా టిడిపి రజక సాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ,ఆలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యవరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత



అత్తిలి - జులై 17( ప్రభాత వార్త ): పర్యావరణ పరి రక్షణ ను ప్రతి ఒక్కరు భాద్యతగా భావించాలని తణుకు హెడ్ పోస్ట్ ఆఫీస్ పోస్ట్ మాస్టర్ సీహెచ్ . వి. సుబ్బారావు అన్నారు. తణుకు హెడ్ పోస్ట్ ఆఫీస్ లో 12 మంది ట్రైనీ పోస్టల్ అసిస్టెంట్ లతో కలిసి తపాలా కార్యాలయం ఆవరణ లో మొక్కలు నాటారు. ప్రకృతి సమతౌల్యం దెబ్బతినటం వల్ల భూ వాతావరణం క్రమేపి వేడెక్కిపోతోందన్నారు. భూ వాతావరణాన్ని కాపాడాలంటే మొక్కలను పెంచటం ఒక్కటే మార్గమన్నారు. భవిష్యత్ తరలవారు ఆనందంగా జీవించటానికి మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు.

## వార్త కథనానికి స్పందన..

### తూడు ,గుర్రపు డెక్క, ప్లాస్టిక్ వ్యర్ధాలు, తొలగించిన సిబ్బంది.



ఉండి. జులై16. ప్రభాతవార్త. : ఈనెల 15వ తేదీన ప్రభాత వార్త లో ప్రచురితమైన ఉండి మెయిన్ పంట కాలువలో మేట వేసిన తూడు ,గుర్రపు డెక్క, ప్లాస్టిక్ వ్యర్ధాలు, వార్త కథనానికి ఇరిగేషన్ సిబ్బంది స్పందించారు. మంగళవారం మేం పంటకాలలో మేట వేసిన తూడు ,గుర్రపు డెక్క, ప్లాస్టిక్ వ్యర్ధాలను తొలగించి కాలువను శుభ్రపరిచారు. దీంతో నీటిపారుదలకు ఎటువంటి ఆటంకం లేకుండా అవకాశం కల్పించారు. అలాగే మెయిన్ పంట కాలువతో పాటు పిల్లకాలువలు వాటికి అనుసంధానం ఉన్న కాలువల్లో కూడా పేరుకుపోయిన తూ డు, గుర్రపు డెక్క, ప్లాస్టిక్ వ్యర్ధాలను, తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## హెల్మెట్ అవగాహన పై ర్యాలీ

నరసాపురం ప్రభాతవార్త: స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి మార్కెట్ మీదుగా వన్ కె రన్ కార్యక్రమాన్ని ఈనెల 18వ తేదీ గురువారం నిర్వహించడానికి పోలీసులు న్యాయవాదులు నిర్ణయించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో నరసాపురం నాలుగు కోర్టుల న్యాయవాదులు న్యాయమూర్తులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు అంబేద్కర్ సెంటర్ నుండి ర్యాలీ మొదలవుతుంది. న్యాయవాదులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు చల్ల దానయ్య నాయుడు తెలిపారు. ర్యాలీగా మార్కెట్ సెంటర్ నుండి వెళతారు.

## పంట పొలాలలో తూడు పూడిక తొలగింపు ఏర్పాట్లు ఎమ్మెల్యే.



నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం బాదంపూడి గ్రామంలో పంట పొలాలు వరద ముంపునకు గురవటంతో ఆ గ్రామ రైతులు ఉంగుటూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పచ్చమట్ల ధర్మరాజుకు తెలియజేశారు ఆయన సోమవారం ముంపునకు గురైన పొలాలను పరిశీలించారు ముంపునకు గల కారణం తూడు బోదులలో పెరుగు పోవడం పూడినబోదులను మట్టిని తొలగించకపోవడం కురిసిన వర్షాలు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో బాదంపూడి గ్రామంలో పంట పొలాలు వరద ముంపునకు గురయ్యిన నేపథ్యంలో ఉంగుటూరు %మీరాా% పత్సమట్ల ధర్మరాజు పరిశీలించి వర్షపు నీరు ప్రవహించేలా బోదేలోఉన్న తూడును పూడిక తీయ్యాలని అధికారులను అదేశించటంతో మంగళవారం పూడిక పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పూడికతీత పనులను దగ్గరుండి ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు ఊడ్చిన వరి పొలాలు ముంపునకు గురయ్యాయి దీనిపై స్పందించిన శ్రీకారం చుట్టడంతో ఎమ్మెల్యే దగ్గరుండి ఓరి పంట పొలాల్లో పనులనుకురిసిన వర్షాలకు మీరు వెళ్లే మార్గం ఏర్పాటు చేశారు రైతుల కష్టాలను తెలుసుకున్న ఎమ్మెల్యేని రైతులు అభినందించారు

## జంగారెడ్డిగూడెం రోటరీ సేవా కార్యక్రమాల్లో రాణించాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ 2024-25వ సంవత్సరంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ఉత్తమ క్లబ్‌గా రాణించాలని రోటరీ జిల్లా గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక మల్లాది సీతారామలింగేశ్వరరావు రోటరీ కమ్యూనిటీ హాలులో మంగళవారం జరిగిన నూతన కార్యవర్గం పదవీ బాధ్యతలు స్వీకార మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా ఊడా రాంగోపాల్ (గోపీ), కార్యదర్శిగా బవిరిశెట్టి హనుమాన్ తిలక్‌లతో కూడిన నూతన కార్యవర్గానికి ఆయన పదవీ బాధ్యతలు అందజేశారు. జిల్లా గవర్నర్ డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోటరీ ఇంటర్నేషనల్ ద్వారా పోలియో మహమ్మారిని ఏ విధంగా తరిమికొట్టామో వివరించారు. స్థానిక రోటరీ క్లబ్‌లో సభ్యత్వాన్ని పెంచాలని సూచించారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ దాకారపు కృష్ణ మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ మార్గనిర్దేశాన్ని అనుసరిస్తూ తమ పరిధిలోని నిడదవోలులో మూడు క్లబ్‌లు, ఏలూరు, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం క్లబ్‌లకు సహకరిస్తూ రోటరీ స్ఫూర్తిని నిలిపే క్రమంలో తమ అడుగులు ఉంటాయన్నారు. గవర్నర్‌నుకొమ్ముకూరి నాగేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్‌ను కేఎల్ఎన్.ధనకుమార్ సమావేశానికి పరిచయం చేశారు. తమ వ్యక్తిగత వితరణతో అంతర్జాతీయ రోటరీ ఫౌండేషన్‌కు రూ.2,07,50,000లు ఇటీవల ప్రకటించిన గవర్నర్ఎం.వెంకటేశ్వరరావును రోటరీ జంగారెడ్డిగూడెం ఘనంగా సత్కరించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ రాణిస్తున్న ముగ్గురు విద్యార్థులకు ప్రోత్సాహక నగదు సహకారాన్ని రోటరీ అసిస్టెంట్ గవర్నర్ దాకారపు కృష్ణ వ్యక్తిగత వితరణతో అందించగా, పాలపర్తి శ్రీనివాస్ తమ వంతు వితరణకు సహకరించారు. తొలుత అంతర్జాతీయ రోటరీ వ్యవస్థాపకులు పాల్ హారీస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నూతన కార్యవర్గాన్ని అధ్యక్షుడు ఊడా రాంగోపాల్ ప్రకటించారు. గవర్నర్, అసిస్టెంట్ గవర్నర్‌లకు ఊడా బృందం సత్కరించారు. కొయ్యలగూడెం రోటరీ ప్రతినిధులు పాల్గొని వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సీనియర్ సభ్యులు చామర్తి శ్రీరాములు, టీవీబీఎ.రామతారకం, గణిత ఆనందప్రసాద్, పాలపర్తి శ్రీనివాస్, పడాల సూర్యనారాయణరెడ్డి, కొమ్ముకూరి నాగేశ్వరరావు, అయినపర్తి చంద్రశేఖర్, కర్పూరం గవరయ్య గుప్త, డాక్టర్ ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

## హెూమ్ మంత్రి అనితను కలవడం ఆనందంగా ఉంది

### : మాజీ ఎంఎల్ సి అంగర



పోడూరు, జూలై-16, ప్రభాతవార్త: హెూమ్ మంత్రి అనితను కలవడం ఆనందంగా ఉందని మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ రావు అన్నారు. మంగళవారం మంత్రి వంగలపూడి అనితను ఆమె చాంబర్లో అంగర మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ్యుల శక్తిసామర్థ్యాలను, అనుభవం, ఆసక్తిని గుర్తించి ఆయా శాఖలకు సంబంధించి మంత్రులకు పదవీబాధ్యతలను అప్పగించారన్నారు. ఈ క్రమంలోనే ధైర్యశాలి, పదవికి వన్నెతెచ్చి మహిళలపై అసాంఘిక చర్యలు, దాడులు జరగకుండా ఉక్కుపాదం మోపి మరింత భద్రత చేకూర్చే నిర్ణయాలు తీసుకోవడం అభినంద నీయమన్నారు. అంగర వెంట మాజీ ఎంపీపీ బొర్రా కృష్ణ, బీసీ నాయకులు జడ్పీటీసీ సభ్యులు దాసరి అప్పన్న కృష్ణవేణి దంపతులు ఉన్నారు.

## కౌలు రైతులు గుర్తింపు కార్డుల పై అవగాహన



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం భువనపల్లి రైతు సేవా కేంద్రం నందు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ గీతా దేవి అధ్యక్షతన కౌవులు రైతుల గుర్తింపు కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు ఆమె మాట్లాడుతూ 1.కౌలు రైతు ఆయా గ్రామాల్లో రైతులు సంబంధిత వీఆర్వోలను దరఖాస్తులను అడిగితీసుకోవాలన్నారు 2. కౌలు రైతు కార్డు కాలపరిమితి 11 నెలలు 3. కౌలు రైతు కార్డు కలిగి ఉండటం వలన వ్యవసాయ శాఖ డిపార్ట్మెంట్ ద్వారా వచ్చు సబ్సిడీ విత్తనాలు వ్యవసాయ పనిముట్లు మరియు ఎరువులు జింకు జిప్సం తీసుకొనవచ్చని అన్నారు కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగముచేసుకోవాలన్నారు ముఖ్యఅతిథిగా వచ్చిన మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్. సుబ్బారావు కౌలు రైతులకు చెక్కులను అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో రైతులు కోడూరు సత్యనారాయణ సిక్కా వెంకటేశ్వరరావు అలుమోలు సత్యనారాయణ గ రైతులు ఉన్నారు ఏ ఈ ఓ జ్యోతి ఉన్నారువులు రైతుల గుర్తింపు కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు ఆమె మాట్లాడుతూ 1.కౌలు రైతు ఆయా గ్రామాల్లో రైతులు సంబంధిత వీఆర్వోలను తీసుకోవాలన్నారు 2. కౌలు రైతు కార్డు కాలపరిమితి 11 నెలలు 3. కౌలు రైతు కార్డు కలిగి ఉండటం వలన వ్యవసాయ శాఖ డిపార్ట్మెంట్ ద్వారా వచ్చు సబ్సిడీ విత్తనాలు వ్యవసాయ పనిముట్లు మరియు ఎరువులు జింకు జిప్సం వన్ టీవీ పొందవచ్చునని అన్నారు కావున రైతులకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్. అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో రైతులు కోడూరు సత్యనారాయణ సిక్కా వెంకటేశ్వరరావు అలుమోలు సత్యనారాయణ గ్రామ రైతులు ఉన్నారు ఏ ఈ ఓ జ్యోతి ఉన్నారు

# జిల్లాలో ప్రథమ స్థానం సాధించాలి

## ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజ



నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు నియోజకవర్గంలో క్రియాశీల సభ్యత్వ నమోదులో జిల్లాలో మొదటి స్థానం సాధించేందుకు అందరూ కృషి చేయాలని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సూచించారు మంగళవారం ఉంగుటూరు లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద క్రియసీల సభ్యులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ గతంలో మీ అందరి సహకారంతో జిల్లాలో మొదటి స్థానం సాధించేమని మీ అందరి కృషి వల్లే అది సాధ్యమైంది అన్నారు. ఏడాది కూడా కార్యకర్తలు వాలంటీర్లు కష్టపడి పనిచేసి సభ్యత్వాలు నమోదు చేయించాలని కోరారు. ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు గాయల పాలయ్యిన ఉంగుటూరు నియోజకవర్గం గణపవరం మండలం చిలకంపాడు గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియశిలక సభ్యుడు ఇనపకుర్తి గోపి గారికి 50 వేల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కు మరియు జల్లి కాకినాడ గ్రామానికి చెందిన నీలపాటి నరసింహ మూర్తి గారికి 25 వేల 96 రూపాయల ఇన్సూరెన్స్ చెక్కు ఈ రోజు సాయంత్రం ఉంగుటూరు %మీరాా% పత్సమట్ల ధర్మరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు క్రియాశీల వాలంటీర్లు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దు

## డీఎల్పీవో శ్రీనివాస్

పోడూరు, జూలై-16, ప్రభాతవార్త: పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దని డీఎల్పీవో యుఎస్ఎస్. శ్రీనివాస్ అన్నారు. పోడూరు మండలం పెనుమదం సచివాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ దస్త్రాలు సక్రమంగా ఉన్నాయోలేదో క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య పనుల్లో అలక్ష్యం ఉండరాదన్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని అన్నారు. పరిశుభ్రతపై ప్రజలకు చైతన్యం కల్పించాలన్నారు. దస్త్రాల్లో లోటుపాట్లు లేకుండా ఎప్పటికప్పుడు సక్రమంగా ఉండే లా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తానేటి బాబూరావు, పంచాయతీ కార్యదర్శి సీతారామరాజు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 26 మంది ఎన్ సీసీ క్యాడెట్లకు ప్రశంసా పత్రాలు అందజేత



భీమవరం జులై 16 ప్రభాతవార్త : ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో పోలీసులతోపాటు ఎన్ సీసీ క్యాడెట్లు సేవలు అద్వితీయమని డిఎన్నార్ కళాశాల ఉపాధ్యక్షులు గోకరాజు పాండు రంగరాజు అన్నారు. సీప్ యక్టివీటిస్ బ్రాండ్ అంబాసిడర్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అందించిన ప్రశంసా పత్రాలను కళాశాలలో ఎన్ సీసీ క్యాడెట్లకు అందించారు. గోకరాజు పాండు రంగరాజు మాట్లాడుతూ ఓటు నమోదు నుంచి కౌంటింగ్ వరకు ఎన్ సీసీ క్యాడెట్లు సహాయ సహకారాలు అందించడం గొప్ప విశేషమని అన్నారు. ప్రిన్సిపాల్ జి మోజేష్ మాట్లాడుతూ ఇటువంటి జాతీయ కార్యక్రమంలో ఎన్ సీసీ క్యాడెట్లు సేవలు అందించడం ఒక ఆదర్శనీయమైన కార్యక్రమామని అన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఏప్రియల్ నెల నుంచి డిఎన్నార్ ఎన్ సీసీ క్యాడెట్లు మూడు నెలలపాటు ఓటు నమోదు మొదలు కౌంటింగ్ వరకు పోలీసు శాఖకు ఎంతో సహకరించారని, 26 మందికి ప్రశంసా పత్రాలను అందించామని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యేలేటి న్యూటన్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, పీ రామకృష్ణంరాజు, మేజర్ డా ఏ వీరయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించండి



పోడూరు, జూలై-16, ప్రభాతవార్త: లో-వోల్టేజ్ సమస్య వల్ల ఫ్యానులు, టీవీలు, స్టెబిలైజర్లు వంటి విద్యుత్ పరికరాలు పాడైపోతున్నాయంటూ మండలంలోని పెనుమదం 4వ వార్డు సభ్యుడు బొంతు నాగ శ్రీను మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాగ శ్రీను మాట్లాడుతూ వర్షం వచ్చిన, గాలి వీచినా కొన్ని గంటల పాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందన్నారు. అల్ప, అధిక విద్యుత్తు సరఫరా కారణంగా గృహోపకరణాలు తరచూ పాడువుతున్నాయన్నారు. ఇటీవల గ్రామంలోని తూర్పువీధిలో విద్యుత్ సరఫరా తేడాతో ఈ సమస్య తలెత్తిందని అధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశానని తెలిపారు. ఇందుకు ఏఈ శ్రీనివాసరావు స్పందించి విద్యుత్ లో-ఓల్టేజీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు.

## నేడు మేడపాడు-ఆచంట రహదారికి మంత్రి నిమ్మల భూమి పూజ



పోడూరు, జూలై-16, ప్రభాతవార్త: నేడు మేడపాడు నుంచి రావిపాడు మీదుగా ఆచంట వెళ్లే రహదారికి రూ.2.89 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు బుధవారం రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి డా. నిమ్మల క్యాంపు కార్యాలయ ప్రతినిధి దొరబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు, గ్రామస్థులు హాజరుకావాలని ఆయన కోరారు.

## స్కిన్నెర పురం లో ఉచిత గుండె వైద్య శిబిరం.



అత్తిలి - జులై 16( ప్రభాత వార్త ):విజయవాడ డాక్టర్ వైవి రావు, ఉషా కార్డియక్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం అత్తిలి మండలం ,స్కిన్నెర పురం గ్రామంలో నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాసరావు బృందం రోగులను పరీక్షించి మందులు ఇచ్చారు. ఆపరేషన్లు అవసరమైన వారికి సలహాలు ఇచ్చారు. కరోనా తరువాత గుండెపోటుకు గురై మరణించే వారి సంఖ్య అధికంగా ఉందని సరైన వైద్య సహాయం పొందటం ద్వారా దీనిని అరికట్టవచ్చని ఆయన అన్నారు. శిబిరం నిర్వహణ,అవసరమైన సదుపాయాలు గ్రామానికి చెందిన గనిశెట్టి శ్రీనివాసరావు కల్పించారు.

## మంచినీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు శుభ్రం చేయాలి,

### డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్



జీలుగుమిల్లి, జూలై-16, ప్రభాతవార్త: మంచినీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు శుభ్రం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. మంగళవారం అయన జిల్లాలో స్టాప్ డయేరియా ప్రచారం లో భాగంగా జీలుగుమిల్లి మండలం తాటియాకులపాలెం గ్రామ పంచాయతీ ఆకస్మికంగా తనిఖీ చేసి మండలంలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలు, ఓ. హెచ్.ఆర్ త్రాగునీరు ట్యాంకు పరిశీలించి పంచాయతీ రాజ్ సిబ్బందితో సీజనల్ వ్యాధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ ఓ హెచ్.ఎస్.ఆర్ ట్యాంకులను క్రమం తప్పకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయించి పంచాయతీ సెక్రటరీ ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాల్సి ఉందన్నారు. అలాగే త్రాగునీటి శాంపిల్స్ సంబంధిత ల్యాబ్ నందు టెస్టింగ్ జరుగుతుందో లేదో పర్యవేక్షించాలన్నారు. ఓ. హెచ్.ఆర్.ఎస్ ట్యాంక్ స్టైయిర్ కేస్ ప్యానల్స్ ఖాళీలు లేకుండా మరమ్మతులు చేయించాలన్నారు. ఈవోపీఆర్డి, పంచాయతీ సెక్రెటరీ ప్రతిరోజు గ్రామాలలో పరిశుభ్రతను మానిటర్ చేయాలని ఆదేశించారు. పంచాయతి సెక్రటరీ, ఈఓపిఆర్డి ఏ ఏ ప్రాంతాల్లో చెత్త పోగుపడుతుందో గ్రహించి తరలింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన లీకేజీలు అరికట్టకపోతే త్రాగునీరు కలుషితమయ్యి డయేరియా ప్రబలుతుందని వెంటనే లీకేజీలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి టి.నిఖిల్, పంచాయతీ కార్యదర్శి వీరలక్ష్మి, జి. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యవరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత .



అత్తిలి - జులై 16( ప్రభాత వార్త ): పర్యావరణ పరి రక్షణ ను ప్రతి ఒక్కరు భాద్యతగా భావించాలని తణుకు హెడ్ పోస్ట్ ఆఫీస్ పోస్ట్ మాస్టర్ సీహెచ్ . వి. సుబ్బారావు అన్నారు. తణుకు హెడ్ పోస్ట్ ఆఫీస్ లో 12 మంది ట్రైనీ పోస్టల్ అసిస్టెంట్ లతో కలిసి తపాలా కార్యాలయం ఆవరణ లో మొక్కలు నాటారు. ప్రక్రుతి సమతౌల్యం దెబ్బతినటం వల్ల భూ వాతావరణం క్రమేపి వేడెక్కిపోతోందన్నారు. భూ వాతావరణాన్ని కాపాడాలంటే మొక్కలను పెంచటం ఒక్కటే మార్గమన్నారు. భవిష్యత్ తరలవారు ఆనందంగా జీవించటానికి మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు.

# వర్షాలు పడటంతో ఆనందంలో అన్నదాత

## - ఇతర రాష్ట్రాల యువకులతో నాట్లు



చాట్రాయి,జులై16, ప్రభాతవార్త : వర్షాలు పడటంతో ఆనందంలో అన్నదాతలు మునిగి తేలుతున్నారు. ఈ ఏడాది వర్షాలు సకాలంలో పడటంతో రైతులు ఉత్సాహంగా నాట్లు వేసేందుకుసిద్ధమవుతున్నారు. గత పది రోజులుగా వర్షాలు కురవడంతో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. చాట్రాయి మండలానికి బీహార్ ఒరిస్సా ఉత్తరాఖండ్ రాష్ట్రాల నుండి వందలాది మంది యువకులు నాట్లు వేసేందుకు రావటంతో నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. యువకులు కావడంతో ఉత్సాహంగా నాట్లు వేగంగా వేస్తున్నారని అయితే ఈ ప్రాంతంలో ఎక్కువ శాతం మహిళలు నాట్లు వేస్తూ ఉంటారు. కానీ ఆ యువకులు నాటు వేయటంలో మంచి నైపుణ్యం ఉండడంతో పదిమంది యువకులు ఒకరోజులో నాలుగు ఎకరాలకు పైగా వేస్తున్నారని దీనివల్ల రైతుకు కూడా మేలు జరుగుతుందని పలువురు అంటున్నారు. ఉదయం 6 గంటల నుండి నాట్లు వేయటం ప్రారంభించి సాయంత్రం 6 గంటల వరకు వేస్తున్నారని నాట్లు వేసే విధానం చాలా బాగుందని అభిప్రాయం ప్రతి రైతు వ్యక్తం చేస్తున్నారు. వర్షాధారం పైనే మిట్ట ప్రాంత రైతులు ఆధారపడి ఉండటంతో ప్రస్తుతం వ్యవసాయ పనులలో రైతులు బిజీ అయ్యారు. దుక్కులు ముందుగానే దున్ని సిద్ధంగా ఉంచిన రైతులు నాట్లు వేసే పనిలో పడ్డారు. చాట్రాయి మండలంలో 12వేల ఎకరాలకు పైగా వరి సాగు ఉండగా వ్యవసాయ బోర్లు ఉన్న రైతులు మాత్రం 15 రోజుల క్రితమే నాట్లు వేశారు. గత వారం రోజుల నుండి నాట్లు ముమ్మురంగా సాగుతున్నటంతో సుమారు పదివేల ఎకరాల వరకు నాట్లు పూర్తయినట్లు రైతులు తెలియజేస్తున్నారు. చెరువుల్లో కూడా కొంతమేర నీళ్లు వచ్చాయని రైతులకు ఉపయోగపడతాయని పలువురు అంటున్నారు. తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు కింద కూడా నాట్లు ప్రారంభమై ముమ్మరంగా సాగుతున్నాయి. ఇది ఇలా ఉండగా నాట్లు వేసే ప్రదేశాన్ని వ్యవసాయ అధికారి శివశంకర్ సందర్శించి రైతులకు తగు సూచనలు సలహాలు ఇస్తున్నారు. అధిక దిగుబడి సాధించేందుకు వాడాల్సిన ఎరువులను రైతులకు తెలియజేస్తున్నారు. వ్యవసాయ అధికారి సూచనలను రైతులు పాటిస్తున్నట్టు తెలుస్తోంది.

## హెల్మెట్ ధరించండి - సురక్షితంగా ప్రయాణించండి .. ట్రాఫిక్ సిఐ దాస్




భీమవరం జులై 16 ప్రభాతవార్త : హెల్మెట్ ధరించండి - సురక్షితంగా ప్రయాణించండి .. జరిమాన తప్పించుకోవడానికో పోలీసుల కోసమో కాదు..మీ కోసం మీ భద్రత కోసం హెల్మెట్ ధరించాలని భీమవరం ట్రాఫిక్ సిఐ దాస్ అన్నారు. పట్టణంలో ఆర్ఆర్ డిఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో శ్రీవిజ్ఞానవేదిక, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ సిఐ దాస్ మాట్లాడుతూ వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని తద్వారా ప్రమాదాల కొని తెచ్చుకుని ఇటు వ్యక్తిగతంగా అటు కుటుంబపరంగా ఇబ్బందులు తెచ్చుకోవద్దన్నారు. డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ ధరించకపోవడంతో రోడ్డు ప్రమాదాల్లో సంవత్సరానికి వందల మంది మృత్యువాత పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ హెల్మెట్ ధరించినంత మాత్రాన ప్రాణాలు పోవు అనే గ్యారంటీ ఏమీ లేదని, అది ఒక రక్షణ కవచంగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఆర్ఆర్ డిఎస్ కళాశాల నుంచి ప్రధాన వీధుల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రసూన, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా శ్రీనివాసరావు, డా అరవిందస్వామి, అధ్యాపకులు పి అమూల్యారావు, పిజికల్ డైరెక్టర్ ధనుంజయ్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ చట్టాల అమలులో రెవిన్యూ పోలీస్ ప్రత్యేక కృషి చేయాలి :కలెక్టర్ నాగరాణి



భీమవరం జులై 16 ప్రభాతవార్త :ఎస్సీ, ఎస్టీ చట్టాల అమల్లో రెవిన్యూ పోలీస్ యంత్రాంగాలు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ గ్రీవెన్స్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశంలో శాసనసభ్యులు పులపర్తి ఆంజనేయులు, కనుమూరి రఘురామ కృష్ణంరాజు, శాసన మండల సభ్యులు వంకా రవీంద్రనాథ్, డివిఎంసి సభ్యులు పాల్గొని ఎస్సీ, ఎస్టీ చట్టాలు అమలు, కేసులు పురోగతి, తీసుకోవాల్సిన చర్యలపై క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా యానాదులు, ఎరుకలు ఉంటే వారి జీవనశైలి మెరుగుదలకు కృషి చేస్తామన్నారు. వీరవాసరం ఎస్సీ కాలనీలో కల్పించాల్సిన మౌలిక వసతులపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. యానాది, ఎరుకల కుటుంబాలలో ఎవరికైనా ఆధార్ కార్డ్స్ లేకపోతే ప్రత్యేక డ్రైవ్ ద్వారా మంజూరుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అఘాయిత్యాలకు సంబంధించిన కేసులకు వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు తో పాటు త్వరితగతిన పరిష్కరించేందుకు ఆదేశించినట్లు తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు పెడితే విచారణ చేసి అట్టి వారిపై చర్యలకు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలు ప్రతి త్రైమాసికానికి ఒకటి చొప్పున సంవత్సరంలో నాలుగు సమావేశాలు కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. డివిజన్ స్థాయిలో తీసుకున్న నిర్ణయాలు, సూచనలు సలహాలు జిల్లా స్థాయి సమావేశం దృష్టికి తీసుకురావాలన్నారు. రెవిన్యూ, పోలీస్ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదులో తగిన శ్రద్ధ వహించాలని, నిర్ణీత కాలంలో చార్జెస్ కూడా ఫైల్ చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు అనంతరం పరిహారం చెల్లింపులు వేగవంతం చేయాలని అన్నారు.భీమవరం శాసనస సభ్యులు పులవర్తి ఆంజనేయులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులు ఎలా నమోదు చేయాలి, వారు ఎస్సీ, ఎస్టీ అవునా కాదా నిర్ధారణ చేసుకుని న్యాయం చేయాలని అన్నారు. యానాదులు ఎరుకలకు గృహాలను కేటాయించిన వాటిలో ఉండకుండా వాటికి దగ్గరలో గుడిసె వేసుకొని నివసిస్తున్నారని, వాళ్ల పిల్లలకు సరిగ్గా బట్టలు కూడా వేరని, అలాగే స్కూలు కూడా పంపించరని తెలిపారు. వాళ్లకి పరిశుభ్రతపై అవగాహన తీసుకువచ్చి జనజీవన స్రవంతిలో వారు కూడా కలిసేలా మార్పు తీసుకొచ్చేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ ఊహాజనిత కేసులలో ఎఫ్ ఐ ఆర్ నమోదుకు ముందు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. తప్పుడు కేసులు, నకిలీ కుల ధ్రువీకరణ పత్రాల విషములో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఖచ్చితమైన కేసులలో వేగవంతమైన పరిష్కారానికి పోలీస్ యంత్రాంగం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ కమిటీ సభ్యులు ఎస్సీ, ఎస్టీ కేసుల నమోదులో బాధితులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు చట్టం పై పూర్తి అవగాహన కలిగించాలని కోరారు. కమిటీ సభ్యులు జె.సత్య సుధామ మాట్లాడుతూ నిజంగా దాడికి గురైన సందర్భంలో కేసులు నమోదులో జాప్యం జరుగుతుందన్నారు. పౌర హక్కుల దినోత్సవం నామమాత్రంగా జరుపుతున్నారని, ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి ఎస్సీ ఎస్టీ వర్గాల హక్కులపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. వీరవాసరం ఎస్టి కాలనీ నివాసులకు ఆధార్ కార్డులు జారీలో చొరవ చూపాలని కోరారు. సోషల్ వెల్ఫేర్ శాఖ ద్వారా జరిగే కార్యక్రమాలన్నీ జిల్లాలోని ఆయా వర్గాల ప్రజలకు తెలిసేలా అవగాహన ఉండాలన్నారు. కమిటీ సభ్యులు పొన్నమండ బాలకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ పథకాలను తిరిగి పునరుద్ధించాలని విన్నవించారు. ఎస్సీ, ఎస్టీ ఏరియాలో పారిశుధ్యం మెరుగుదలకు, రోడ్లు, డ్రైన్స్ నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెంటపాడు మండలం రావిపాడు గ్రామంలో ఎస్సీలపై నమోదైన సెక్షన్ 307 ను తిరిగి సమీక్షించాలని కోరారు. కమిటీ సభ్యులు తెన్నేటి జగజ్జీవన్ రావు మాట్లాడుతూ ఎస్టీ కమ్యూనిటీ హాల్స్ ను జిల్లాలో పెద్ద ఎత్తున నిర్మించాలని కోరారు. ఎస్టీ కమిటీ హాల్స్ లేక రోడ్డు మీద వేడుకలు చేసుకోవడం వలన ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు. వసతి గృహాలు తరచూ తనిఖీ చేయడం వలన నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి అధికారులు చర్యలు తీసుకుంటారని కోరారు.కమిటీ సభ్యులు ఎస్.త్రిమూర్తులు మాట్లాడుతూ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, అవగాహన లేకపోవడం వలన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేసులు పెట్టడం వలన వచ్చే నష్టాలు కూడా తెలియజేయాలని స్పష్టం చేశారు. సి.హెచ్ మంగరాజు మాట్లాడుతూ పెంటపాడు మండలం రావిపాడు ఇరిగేషన్ సంబంధించిన భూమిని ఎస్సీ వర్గీయులు వివిధ కార్యక్రమాలకు వాడుకుంటున్నారని, ఈ స్థలాన్ని ఒక సైనికుడుకు కేటాయించడంతో వివాదం చెలరేగిందన్నారు. ఈ విషయమై ఎస్సీ వర్గాలకు సర్ది చెప్పి వచ్చేసిన తర్వాత నేను అక్కడ ఉన్నట్లు నాపై కూడా 307 కేసు పెట్టారని దీనిపై విచారణ చేసి తగిన న్యాయం చేయవలసిందిగా కోరడం జరిగింద ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, కనుమూరి రఘురామ కృష్ణంరాజు, శాసనమండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్, జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, డియస్పి లు జి.శ్రీనివాస రావు, డి.యస్.ఆర్. యస్.యన్.మూర్తి, వి.నారాయణ స్వామి రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, జిల్లా వివిధ శాఖలు అధికారులు, డివియంసి సభ్యులు జె.సత్య సుధామ, పి.బాలకృష్ణ, యస్. త్రిమూర్తులు, టి.జగజీవన్ రావు, సి. హెచ్.మంగరాజు, టి.సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి రామానాయుడుతో నియోజకవర్గ ప్రజల అదృష్టం : సర్పంచ్ రాజేంద్ర ప్రసాద్



పోడూరు,జులై-16, ప్రభాత వార్త : వద్దిపర్రు వంతెన వద్ద నక్కలకాలువలోని తూడునకు అధికారులు తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ పనులను సర్పంచి వడ్లపాటి రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు విప్పర్తి - శారద, తెదేపా గ్రామ అధ్యక్షుడు శీలబోయిన శ్రీనివాసరావు(వాసు) మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర జలవనరులశాఖ మంత్రిగా నిమ్మల రామానాయుడుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధ్యతలు అప్పగించడం నియోజకవర్గ ప్రజల అదృష్టమని, ముఖ్యంగా వద్దిపర్రు ప్రజలకే దక్కుతుందన్నారు. ఏటా గోదావరి ఉద్ధృతి కారణంగా వద్దిపర్రు రాహదారి కొంతభాగం, పొలాలు మునిగిపోవడం పరిపాటిగా మారిందన్నారు. గత తెదేపా హయాంలో రూ.18 కోట్లతో నక్కలకాలువ గట్టు పటిష్ఠతకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పనులు నిలిపివేయడంతో అయిదేళ్లపాటు ఏటా ముంపునకు గురైన పట్టించుకున్న నాధుడే లేడన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే మురుగుకాలువల్లో తూడు, గుర్రపుడెక్క తొలగించకపోవడంతో పొలాలు ముంపుకు గురవుతాయని గుర్తించి ముందుగానే పనులు చేపట్టడం పాలనపరమైన ముందుచూపునకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విటమిన్ లోపం కోసం..



**గుదిబండలా మారిన సిలబస్, ఇండోర్ గేమ్స్ వంటివి పిల్లలను ఎండకు దూరం చేస్తున్నాయి దీనివల్ల కలుగుతున్న విటమిన్** లోపాన్ని సప్లిమెంట్ల ద్వారా సరిచేయడం మంచిది కాదంటోంది లండన్‌లోని క్వీన్‌మేరీ యూనివర్సిటీ చేసిన ఓ అధ్యయనం. ఆ వివరాలేంటంటే.. విటమిన్ డి లోపంతో బాధపడే 13 ఏళ్లలోపు పాఠశాల విద్యార్థులను ఈ అధ్యయనం కోసం ఎంచుకున్నారు. మూడేళ్లపాటు ఆ పిల్లలకు వారానికొకసారి ఈ సప్లిమెంట్ అందించి పరిశీలించగా దానివల్ల ప్రయోజనం ఏమీ కనిపించలేదట. అలాగే ఎముకలూ బలహీనంగానే ఉండటం గుర్తించారు. అధ్యయనం ద్వారా సహజసిద్ధంగా అందే డి విటమిన్ మాత్రమే కాల్షియం పోషణకు ఉపయోగపడుతుందని, అలాకాకుండా దాన్ని సప్లిమెంట్లు అందిస్తే అనుకున్న ప్రయోజనం దక్కదని తేలింది. రోజూ ఉదయపుటెండలో వ్యాయామ లేదా పరుగు, జంపింగ్, క్రికెట్, బ్యాడ్మింటన్ వంటి క్రీడలు ఆడించాలి. అలాగే సైకిల్ తొక్కడంవల్ల కూడా 'డి ' విటమిన్ వారికి సహజసిద్ధంగా అందుతుంది. రోజూ ఉదయం అరగటం సేపు పిల్లలను ఆరుబట ఉండేలా చేస్తే ఎముకలు బలోపేతమవుతాయి. కండరాలు శక్తిమంతంగా మారతాయి.

**ఆహారంలో మారునపలిలా...** రోజూ ఆహారంలో డి విటమిన్ పుష్కలంగా ఉండే ఫ్యాటీఫిష్, లివర్ ఆయిల్,గుడ్లు, పాల ఉత్పత్తులు, పుట్టగొడుగులు, ఆకుకూర, తాజా కూరగాయలు, పండ్లు వంటివి ఉండేలా చూడాలి. దీంతోపాటు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవరచాలి. రాత్రి నిర్ణీత సమయానికి నిద్ర, ఉదయం లేవడం, అలాగే శరీరానికి కావాల్సినంత నీటిని తీసుకోవడం నేర్పాలి. ఎముకల బలాన్ని హరించే చక్కెర ఎక్కువగా ఉండే శీతల ప్రానీయాలు, మైదాతో చేసే స్నాక్స్ వల్ల కలిగే అనారోగ్యాలు గురించి అవగాహన పెంచితే చాలు. పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారు. ❐

# పండుగలకు స్వాగతం పలికే ఏకాదశి



మన భారతదేశ సంప్రదాయంలో పండుగలకు ఉండే ప్రాధాన్యత అంతా కాదు. ప్రతి పండుగకు ప్రత్యేకమైన విశిష్టత ఉంది. ఊరు వాడందరూ ఒకటిగా చేరి వసుదైన కుటుంబంలోని వ్యక్తులులాగా ఎంతో సంబరంగా జరుపుకుంటాం. వాతావరనంలో కలిగే మార్పులను ఆస్వాదిస్తూ, దైవాన్ని ఆరాధిస్తూ పండుగలను ఆహ్వానిస్తాం. ఆ రోజులను పర్వదినాలుగా ఎంతో వైభవంగా జరుపుకుంటాం. చైత్రమాసం వసంతాన్ని ఆహ్వానిస్తే, ఆషాడం తొలకిరి చినుకులతో పాటు తొలిఏకాదశి పండుగని కూడా తన వెంట తీసుకువచ్చి తెలుగు లోగిళ్లలో సరికొత్త అందాలని విరబూయిస్తుంది. ఈ రోజు పలకరింపులకు పుడమి తల్లి పులకరించిపోయే రోజు. ఇది ముఖ్యంగా రైతన్నల పండుగ. పలుగు, పారా, నాగలి పట్టి అన్నదాత ఏరువాక సాగే రోజు. ఈ పనిముట్లకు పూజలు చేస్తారు. అతివృష్టి, అనావృష్టి లాంటి ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకోకూడదని, పైరుకు ఎలాంటి చీడపీడలు తెగులు సోకకూడదని, ఎటువంటి సమస్యలు ఎదురు కాకూడదని దేవుడిని పూజిస్తారు. అలాగే కొత్త ఒప్పందాలకు మార్పులకు చేర్పులకు ఈ రోజు మంచిదని పెద్దలు చెబుతారు. ఏ మంచి పని ప్రారంభించిన ఈ తొలి ఏకాదశి కోసం ఎదురుచూడడం మన తెలుగువారి సంప్రదాయం. తెలుగు పండుగలకు ఆహ్వానం పలికే రోజు ఆషాడ శుద్ధ ఏకాదశి రోజు ఈ పండుగను జరుపు కుంటారు. ఆషాడంలోనే తొలకరి వస్తుంది కాబట్టి ఈ ఏకాదశితొలి ఏకాదశి అని పేరు వచ్చింది. ఇంకా దీనినే విష్ణుశయిన ఏకాదశి అని, చైత్ర ఏకాదశి అని హరివాసరం అని పేలాల పండుగ అని కూడా పిలుస్తారు. తిథులలో ఏకాదశి తిథులలో ఏకాదశి తిథి చాలా మంచిది అందునా తొలి ఏకాదశి మరింత పవిత్రమైనది, అందుకే ఈ రోజున గొప్ప పర్వదినంలా జరుపుకుంటారు. అలాగే ప్రతి నెలలోనూ కృష్ణపక్షంలో ఒకటి శుక్లపక్షంలో మరొకటి ఇలారెండు ఏకాదశులు వస్తాయి. సంవత్సరం మొత్తం మీద 24 ఏకాదశులు ఉన్నాయి. 24 ఏకాదశులకు ఏదో ఒక ప్రాధాన్యత ఉంది. ఈ పండుగకు ఎందుకు ప్రత్యేకత ఉంది అంటే ఏకాదశి అంటేనే 11 అని అర్థం. మనకి ఉన్నటువంటి ఐదు జ్ఞానేంద్రియాలు ఐదు కర్మేంద్రియాలు వీటిని పనిచేసేటువంటి అంతరేంద్రియమైనటువంటి మనసు మొత్తం కలిపితే 11. ఈ 11 ఏఖోన్ముఖంగా పనిచేసేటువంటి సమయం ఏకాదశి. ఈ రోజు సూర్యుడు, చంద్రుడు భూమి లంబకోణంలో ఉంటారు. ఈ రోజు చేసేటువంటి సాధన ఏదైనా చక్కని ఫలితాన్ని ఇస్తుంది. 24 ఏకాదశులలో ఏదో ఒక రకంగా సాధన చేసేనత మనం పురోభివృద్ధి చెందడానికి సానుకూలంగా ఉంటాయి. పురాణాల ప్రకారం శ్రీ మహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పముపె నాలుగు తలల పాటు శయనిస్తారు. తిరిగి మళ్లీ కార్తీకమాసంలో వచ్చే పౌర్ణమి రోజున మేటుకొంటారు. ఈ నాలుగు నెలలు కూడా దాతుర్మాసాలుగా వ్యవహరింస్తారు. ఈ నాలుగు నెలలు స్వామి వారు పాతాళాలోకంలో బలి చక్రవర్తి వద్ద ఉండి తిరిగి వస్తారు. ఆషాడమాసం శుక్లపక్షం ఏకాదశి నాడు విష్ణుమూర్తి పాల కడలిపై యోగ నిద్రలోకి వెళ్లే సందర్భాన్ని తొలి ఏకాదశిగా చెప్పవచ్చు. స్వామి నిద్రించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అని కూడా అంటారు. సతీసక్కుబాయి ఈ శయన ఏకాదశి నాడే మోక్ష ప్రాప్తి పొందింది. తొలి ఏకాదశికి సంబంధించినటువంట పురాణా కాలానికి సంబంధించి మరో కథ కూడా ఉంది. కృతయుగంలో మురాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మ వరంతో దేవతలను రాక్షసులను, ఋషులను చిత్రహింసలకు గురి చేసేవాడు. ఆ రాక్షసుడితో శ్రీ మహావిష్ణువు వెయ్యేళ్లు పోరాడి, పోరాడి అలసిపోయి ఓ గుహలో విశ్రాంతి తీసుకుంటుండగా శ్రీహరి శరీరం నుండి ఓ కన్య ఆవిర్భవించి ఆ రాక్షసుడిని అంతం చేసిందని పురాణాలు చెబుతున్నాయి. ఇందుకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఆ కన్యను వరం కోరుకోమనగా తాను విష్ణుప్రియగా లోకం చేత పూజలు అందుకునే విధంగా వరం అడిగింది. ఆనాటి నుండి ఆ కన్య ఏకాదశి తిథిగా ప్రచుర్యం పొందింది. అప్పటి నుండి సాధువులు, భక్తులు కూడా ఏకాదశి వ్రతం ఆచరించి విష్ణు సాన్నిధ్యాన్ని పొందారు. మరో కథ కూడా ఉంది. సూర్యవంశంలో ప్రఖ్యాత రాజు మాంధా. అతడు ధర్మం తప్పుడు, సత్యసందుడు. అతని రాజ్యంలో త్రీవమైన కరువు కాటకాలు వచ్చాయి. దానితో ప్రజలు అనేక ఇబ్బందులకు



గురవుతుంటే అంగీరసుడు సూచనపై ఏకాదశి వ్రతాన్ని భక్తితో ఆచరిస్తాడు.దాంతో వర్షం వచ్చి కరువు కాటకాలు సమస్య పోయి ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని పురాణ గాథ. ఇప్పటివరకు ఉత్తర దిక్కున ప్రయాణించిన సూర్యుడు ఈ రోజు నుండి దక్షిణం దిక్కుకు వస్తాడు. దీనినే సాధారణ పరిభాషలో నిద్రపోవడం అంటారు. స్వామివారు నిద్రపోతుంటే ఎవరికీ పూజ చేయాలి అనే సందేహం కలగవచ్చు. స్వామివారు నిద్రపోతున్నట్లు ఉంటారే కానీ అదృశ్యరూపంలో విశ్వమంతా సంచరిస్తూ భక్తులను కంటికి రెప్పలా కాపాడుతుంటారు. తొలకరి జల్లులు కురుస్తున్న ఆనందంలో ప్రతి ఒక్కరు తడుస్తుంటే తెలుగింటి మహిళలందరూ తొలి ఏకాదశి రోజు పరవశించిపోతూ భక్తి ప్రపత్తులతో పూజలు ఉపవాసాలతో నిమగ్నమై ఉంటారు. ఈ రోజు ఉపవాసం ఉండాలనుకునేవా దశమిరోజు రాత్రి అల్పాహారం తీసుకోవాలి. ఇలా చేస్తే మన జీర్ణ వ్యవస్థ ఏకాదశి ఉపవాసానికి సిద్ధం చేయమే ఏకాదశి రోజు సూర్యోదయానికి ముందే లేచి ఇల్లు, వాకిళ్లు శుభ్రం చేసుకుని తల స్నానం చేయాలి. ఆ రోజంతా నిష్టగా ఉపవాసం ఉండటమే కాకుండా విష్ణుమూర్తిని ఆరాధించాలి. తలసి దళాలతో స్వామిని పూజించి విష్ణు సహస్రనామం, నారాయణ కవచం వంటి స్తోత్రాలతో ఆరాధించాలి. ఉపవాసం ఉంటే మనసు నిశ్చలంగా మారిపోతుంది. ఇలా స్థిరంగా ఉన్న మనసుని మరింత జాగృతం చేసేందుకు ఈ రోజు రాత్రి జాగారం చేస్తే మంచిది. భగవన్నామస్మరణలో ఈ ఉపవాస జాగారణ పూర్తయ్యాక మరుసటి రోజు ఉదయాన్నే తలస్నానం చేసి దగ్గర్లోని విష్ణువు ఆలయాన్ని కానీ వెంటటేశ్వర స్వామి ఆలయాన్ని కానీ దర్శించుకోవాలి. ఆ తర్వాత పిండి వంటలతో షడ్రసోపేత భోజనం తయారు చేయాలి. పూజా మందిరం ముందు పసుపుగుడ్డ పరచి కూర్చోవాలి. స్వామివారి పటానికి పూలు, పసుపు, కుంకుమ, గంధంతో అలంకరించి పూజించాలి. మొదట పసుపు గణపతిని పూజించాలి. తులసి దళాలతో పూజ చేయాలి. ఆపై దూప, దీపం నైవేద్యాలు స్వామికి సమర్పించాలి. నైవేద్యంతోపాటు బెల్లం కలిపిన పేలాల పిండిని స్వామివారికి సమర్పించాలి. పేలాల పిండితో ఎన్నో ఆరోగ్య సూత్రాలు దాగి ఉన్నాయి. తింటే ఎంతో మంచిది. విష్ణు సహస్రనామం, అష్టోత్తర శతనామాలు చదువుతూ పూజ చేయాలి. నివేదన అనతరం భోజనం చేస్తే ఉపవాస దీక్ష పూర్తయి చక్కని సత్ఫలితాలు చేకూరతాయి. ఈ తొలి ఏకాదశి రోజు ప్రతి ఒక్కరికి సకల శుభాలు కలగాలని కోరుకూంటూ అందరికీ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు జేజేజే వందనాలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

# బరువు పెరిగినా, తగ్గినా.. జాగ్రత్త



కొంతమంది ఉన్నట్లుండి బరువు పెరిగిపోతుంటారు. ఇలా ఎందుకు జరుగుతోందా అని ఆందోళన పడుతూ, బరువు తగ్గడానికి రకరకాలుగా ప్రయత్నాలు కూడా చేస్తుంటారు. అయితే బరువు పెరగడమే కాదు. ఉన్నట్లుండి బరువు తీగ్గినా కూడా ఇబ్బందే. ప్రత్యేకించి ఎలాంటి ప్రయత్నం చేయకుండా ఇలా ఉన్నట్లుండి బరువు పెరిగిన తగ్గినా వెంటనే అలర్ట్ కావాలంటున్నారు నిపుణులు కొన్ని రకాల ఆరోగ్య సమస్యలే ఇందుకు కారణం కావచ్చని వారు సూచిస్తున్నారు. ఈ క్రమంలో సడన్‌గా బరువు పెరగడానికి తగ్గడానికి దారితేసే కొన్ని కారణాలేంటో తెలుసుకుందాం..

**ఎందుకు పెరుగుతామంటే.. .....**

★ శరీరంలో హార్మోన్ల స్థాయుల్లో మార్పుల కారణంగా జీవక్రియల పనితీరు నెమ్మదిస్తుంది. ఇది ఒక్కసారిగా బరువు పెరిగేఉకు దోహద చేస్తుంది. అలాగే ఈ హార్మోన్ల అసమతుల్యత పిసిఓఎస్‌కూ దారితీస్తుంది. ఫలితంగా బరువు పెరిగే అవకాశం ఉందంటున్నారు నిపుణులు.

★ ఒత్తిడి, ఆందోళన, యాంగ్జైటీ.. వంటి మానసిక సమస్యల బారిన పడినప్పుడు శరీరంలో కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తవుతుంది. ఒక్కోసారి దీనిల్ల కూడా పొట్టభాగలో బరువు పెరుగుతుందంటున్నారు నిపుణులు.

★ డీహైడ్రేషన్ సమస్య తలెత్తినప్పుడు అలసట ఆవహిస్తుంది. దానినన గ్రహించకలేక మన శరీరం ఆకలి అని పొరబడుతుందట! ఫలితం ఏది పడితే అది తినడం వల్ల కూడా ఎక్కువగా బరువు పెరిగిపోతా మంటున్నారు నిపుణులు. కాబట్టి శరీరంలో తగినంత నీటి శాతం ఉండేలా జాగ్రత్తపడడం మంచిదంటున్నారు.



★ ఒత్తిడి తగ్గించే మందులు, గర్భ నిరోధక మాత్రలు.. వంటి ముందులు కూడా కొంతమందిలో శరీర బరువు పెరగడానికి దోహదం చేస్తాయట.

★ నెలసరి వల్ల కూడా కొంతమంది బరువు పెరుగుతారంటున్నారు నిపుణులు. ఇందుకు రుతుక్రమం సమయంలో శరీరం నీరు నలుపుకోవడం ఓ కారణమైతే, ఈస్ట్రోజెన్ ప్రొజెస్టరాన్.. వంటి హార్మోన్ల స్థాయుల్లో మార్పులు మరో కారణమంటున్నారు.

**ఎందుకు తగ్గచ్చు..** 1. థైరాయిడ్ గ్రంథి చురుగ్గా ఉండే మొత్తంలో థైరాయిడ్ హార్మోన్లను విడుదల చేసే దశను హైపర్ థైరాయిడిజంగా పేర్కొంటారు. ఈ క్రమంలో శరీరంలోని క్యాలరీలు ఎక్కువగా కరిగిపోతాయి. ఫలితంగా బరువు కూడా అధికంగానే తగ్గే అవకాశం ఉంటుంది.

2. డిప్రెషన్ మెదడులోని కొన్ని భాగాలపై ప్రతికూల ప్రభావం చూపి ఆకలిని తగ్గిస్తుంది. ఇది బరువు తగ్గడానికి దోహదం చేస్తుందుంటు న్నారు. నిపుణులు. అయితే ఈ సమస్య అందరిలో ఒకేలా ప్రభావం చూపచ్చు.. చూపకపోవ చ్చుంటు న్నారు.

★ రుమటాయిడ్ అర్థ్రైటిస్ అనేది ఒక ఆటో ఇమ్మ్యూన్ సమస్య అంటే. మన రోగనిరోధక వ్యవస్థ మన శరీర అవయవాల పైనే దాడి చేయడమన్నమాట ఈ క్రమంలో ఆకలి మందటించడం పొట్టలో వాపు.. వంటి దుష్ప్రభావాల వల్ల శరీరాలనికి తగిన పోషకాలు అందవు. ఇది కూడా తగ్గేందుకు దారి తీస్తుందట,

★ మధుమేహం ఉన్న వారిలో తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి కాక. శరీరం శక్తి కోసం కొవ్వులు, కండరాల మీద ఆధారపడుతుంది. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉంటుందట. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో పాటు హార్మోన్లలో, మన జీవనశైలిలో మార్పుల కారణంగా శరీర బరువులో హెచ్చుతగ్గులనేవి సహజం అంటున్నారు నిపుణులు. అయతే మీ అలవాట్లలో మార్పు లేకపోయనా, ఆరోగ్యకరమైన లైఫ్‌స్టైల్ అనుసరిస్తోన్న, వెంటవెంటనే బరువులో హెచ్చుతగ్గులు గమనిస్తే మాత్రం ఓసారి డాక్టర్‌ను సంప్రదించి తగిన చికిత్స, సలహాలు తీసుకోవడం మంచి దంటున్నారు. అఆగే శరీరాకృతి తో లేకుండా మనల్ని మన స్వీకరిం చడం, అగీకరిం చడం అనిననంటి కన్నా ముఖ్యం! ❐

# ఐస్‌క్రీమ్ సౌడర్ ఇంట్లోనే..



**మధు మేహం, సైనస్ లాంటి ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే తప్ప ఐస్‌క్రీమ్** తినని వాళ్లు దాదాపుగా ఉండరు. పిల్లలకీ పెద్దలకీ కూడా అంతిష్టం మరి. ఇది సాధారణంగా కొనుక్కుని తింటాం. ఒకవేళ ఇంట్లోచేసినా. ఐస్‌క్రీమన పౌడర్ తెచ్చుకుంటాం. కానీ ఆ పౌడర్ కూడా ఇంట్లోనే చేయొచ్చు. అందుకు ఐదు పదార్థాలు అవసర మౌతాయి. అవేమంటే. 200 గ్రాములు మిల్క్ పౌడర్ తీసుకుంటే అంతే పరిమాణంలో పంచదార, 10ఎం. ఎల్ వెనీలా లేదా స్ట్రాబెర్రీ వంటి ఫుడ్ ఎసెన్స్, 10 గ్రాముల బేకింగ్ సోడా, 4 గ్రాముల పొటాషియం మెటాబైసల్ఫేట్.. అంటే నిలవుండేందుకు ఉపయోగించే ప్రిజర్వేటివ్ అన్నమాట. ఇప్పుడిక.. పంచదారను మెత్తగా పొడి చేసి.. ఒక పాత్రలో వేయాలి. దానికి మిల్క్ పౌడర్, బేకింగ్ సోడా, పొటాషియం మెటాబసల్ఫేట్, వెనీలా లేదా మరేదైనా ఫుడ్ ఎసెన్స్. వీటన్నిటినీ జోడించి బాగా కలపాలి. అంతే ఐస్‌క్రీమ్ పౌడర్ తయారైనట్లే! దీన్ని తడిలేని, గాలి చొరబడని సీసాలోకి తీసి, ఫ్రిజ్‌లో భద్రం చేసుకోవాలి. ఇంకేముంది. టేస్టీ టేస్టీ ఐస్‌క్రీమ్ ఎప్పుడంటే అప్పుడు చేసుకోవచ్చు. ఎప్పటిలా రెడీమేడ్ పౌడర్ కొనకుండా సొంతంగా చేశామన్న తృప్తి కూడా దక్కుతుంది. ఇందులో సూచించిన నిష్పత్తి ప్రకారం ఇంకా ఎక్కువ లేదా తక్కువ పరిమాణంలోనూ చేయొచ్చు. ❐

# ఇది దివ్య ఔషధం



వేడికి విరుగుడు అనగానే ముందుగా గుర్తొచ్చేది కొబ్బరి నీళ్లు. అంతేనా నీరసం, నిస్సత్తువ, తలనొప్పి, వికారం, వేడిచేయడం, అరికాళ్ల మంటలు. . ఇలా ఎన్నిటికో దివ్య ఔషదం కొబ్బరిబొండం. కొబ్బరి నీళ్లలో ప్రొటీన్లు, పీచు, చక్కెర, కాల్షియం, పొటాసియం, మెగ్నీసియం, సోడియం, భాస్వరం ఉన్నందున శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల వెంటనే శక్తి వస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మూత్రపిండాల్లో ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. రాళ్లు ఏర్పడే అవకాశం తగ్గుతుంది. కొబ్బరి నీళ్ల ఉండే ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కండరాల పనితీరు మెరుగవు తుంది. ❐

# వార్తాపత్రిక చదువుతున్నారా.. !



**అమ్మా యిలూ.. మీలో న్యూస్‌పేపర్ చదివే అలవాటు ఎంతమందికి ఉంది?** ఆ.. అంత తీరిక మాకెక్కడిదీ? ఫోనే అంతా అంటారా? కానీ, పేపర్ చదవడం వల్ల ఎన్ని లాభాలున్నాయో తెలుసా? ఉదయాన్నే చల్లగాలికి వేడివేడి టీ లేదా కాఫీ తాగుతూ కుర్చీలో కూర్చొని, పేపర్ చదువుతోంటే ఆ ఫీలింగే వేరుకదా! ఒక్కో పేజీ తెరుస్తూ ఆ బ్రాడ్‌షీట్ లే అవుట్, అందులో ఉండే ఫొటోలూ, పదాలూ, హెడ్‌లైన్లూ చూస్తూ ఉంటే ఆ అనుభూతి వేరు. తరవాతి పేజీలో ఏముంటుందో అనే సస్పెన్స్.. మనలో మరింత ఉత్సాహాన్ని పెంచుతుంది. ఉదయాన్నే మనం పేపర్ చదువుతున్నప్పుడు దాన్నుంచి వచ్చే చప్పుడు పక్షి రెక్కలతో చేసే శబ్దంలానూ అనిపిస్తుం టుంది. ఒకరకంగా చెప్పాలంటే ప్రశాంతంగా కూర్చుని సామచా రాన్నీ, విజ్ఞానాన్నీ తెలుసుకునే ప్రక్రియే ఈ పేపర్ రీడింగ్. ఈ భావనలన్నీ మామూలుగా మొబైల్‌లో న్యూస్‌ను స్క్రోల్ చేసుకుంటూ వెళ్తే రావు కదా! ప్రతి పేజీలో వ్యక్తుల విజయగాథలూ, స్థానికంగా జరిగే కార్యక్రమాల నుంచి జాతీయ, అంతర్జాతీయ వార్తలూ, క్రీడావిజయాలూ.. ఇలా ఎన్నో రకాల అంశాల కలబోతే పత్రిక. పైగా దీనికి నో ఛార్జింగ్.. నో బఫరింగ్.. అన్నమాట కేవలం మనం మనముందున్న సామచారాన్ని హాయిగా, అలా చదువుకుంటూ వెళ్లడమే? ఇదొక రకమైన విలాసం సరి.. ఆలోచించండి.! ❐

# బాధ్యత తెలుసుకుని నడిస్తేనే..




**జీవితాంతం ఒకరికొకరు తోడూనీడగా** సాగాల్సిన కొందరు భార్యాభర్తలు..చిన్న విషయాలకే ఒకరినొకరు తూలనాడటం, నిందించుకోవడం చేస్తుంటారు. ఈ అలవాటు మీ బంధాన్నీ బీటలు వారుస్తుంది. అలాకాకూడదంటే!

❖ ఏ సంసారంలో అయినా సమస్యలు సహజం. వాటిని చూసి ఒకరినొకరు నిందించుకోవద్దు. ఇలాంటప్పుడే ఇరువురికీ తోడు అవసరం. కలిసికట్టుగా దాటడానికి ఓదార్పుముఖ్యం. అలా చేయగలిగితే.. ఎంతటి కష్టమైనా చిన్న అనిపిస్తుంది. ఓ సారి ప్రయత్నించి చూడండి.

❖ నిత్యం ఏదో ఒక పనిలో తప్పొప్పులు జరుగుతూనే ఉంటాయి. అయినంత మాత్రాన నా మాట వినలేదు కాబట్టే ఇది జరిగింది. నీకేం తెలియదు అంటూ నిందించేయకండి. బదులుగా దాన్ని సరిదిద్దడానికి సాయం చేయండి. బయటపడే మార్గాన్ని చూపించి ధైర్యం చెప్పండి. అవతలివారికి తాము చేసిన తప్పు అర్థం కావడమే కాదు.. మీపై నమ్మకమూ పెరుగుతుంది. ఇది అనుబంధాన్ని మరింత దృఢ పరుస్తుంది.

❖. ఏదైనా మంచి జరిగితే అదంతా తన గొప్పతనం అనుకుంటారు కొందరు. చెడు జరిగిన వెంటనే దాన్ని ఎదుటివారి మీదకు నెట్టేస్తుంటారు. దాన్ని ఒకరి మీదే నెట్టేసి, నిందించడం ఎంతవరకు సబబో తెలుసుకోవాలి. కుటుంబాన్ని నెట్టుకురావడంలో, పిల్లల్ని పెంచడంలో ఇద్దరికీ బాధ్యత ఉంటుదని మరిచిపోకూడదు. ❐

# ఆరోగ్యానికి పండ్ల రసాలు



**ఆరోగ్యకరమైన జీవితానికి పునాది పసితనంలోనే పడుతుందంటారు.** అయితే ఆ పునాదులను నిర్మించే బాధ్యత మాత్రం తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంది. బయట ఎండలు మండుతున్నాయి కొంచెం తాగిస్తే ఏమవుతుందిలే అన్న భావనతో కొంతమంది తల్లిదండ్రులు చిన్న పిల్లలకు కూడా కూల్‌డ్రింక్స్, చక్కెరలు అధికంగా ఉండే పానీయాలు వంటివి ఇస్తుంటారు. కానీ వీటి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. బాల్యంలో చక్కెర పానీయాలు తాగిన పిల్లలు, భవిష్యత్తులో ఊబకాయం బారిన పడే ప్రమాదం ఉందని స్వాన్సీ యూనివర్సిటీ తాజా పరిశోధనలో వెల్లడైంది. అందుకోసైం పరిశోధనకులు 14 వేల మంది బ్రిటిసన పిల్లల ఆహారశైలిని పుట్టిన నాటి నుంచి పెద్దయ్యేవరకూ పరిశీలించారు. అందులో సోడా, కూల్‌డ్రింక్‌లు లాంటి పానీయాలు తాగే అలవాటు ఉన్న రెండేళ్లలోపు పిల్లలు 24 ఏళ్లు వచ్చేసనరికి ఊబకాయం బారిన పడానడరట. కెలొరీలు, కొవ్వు, ప్రొటీన్, పంచదారలు ఎక్కువగ ఉండడమే అందుకు కారణం. అయితే, తాజా పండ్ల రసాలను తాగిన పిల్లల్లో ఈ సమస్య లేదట. అంతేకాదు, ఇవి తాగిన పిల్లలు పెద్దయ్యాక కూడా చేపలు, పండ్లు, ఆకుకూరలు తినడం లాంటి మంచి ఆహార నియామాలు అలవరచుకుంటే, ఈ డ్రింగ్స్ తాగిన పిల్లలు బర్గర్లు, పిజ్జాలు, ఫ్రెంచ్ ఫ్రైస్, మాంసం, చాక్లెట్లు, స్వీట్లు వంటివి అధికంగా తినడానికి అలవాటు పడ్డారట. అదే క్రమంలో వారిలో అనేక అనారోగ్యాలకు హేతువైన ఊబకాయానికి దారితీసిందట. అందుకే తొలినాళ్లలోనే పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లు నేర్పించాలి. అవే వారి ఆరోగ్యానికి శ్రీరామరక్ష! ❐

# నిమ్మ కుండీలోను..



నిగనిగలాడే పచ్చటి ఆకులు, చక్కటి సువాసనతో విచ్చుకునే పువ్వులు... నిండుగాకాసే పండ్లు.. నిమ్మ మొక్క సొంతం. అయ్యో మాకు పెద్ద పెరడులేదే నాటుకోవడానికి అనుకోనక్కర్లేదు. కుండీల్లో పెరిగే డ్వార్ఫ్ నిమ్మ రకాలెన్నో వచ్చేశాయి. కూరలు, పచ్చళ్లు, జ్యూస్.. ఇలా వేర్వేరు అవసరాలకోసం నిమ్మను మనం విరివిగా వాడేస్తుంటాం.

నిమ్మ శాస్త్రీయ నామం సిట్రస్ లిమోన్. ప్రాంతాన్ని బట్టి దీనికి ఎన్నో పేర్లు ఉన్నాయి. మేయర్ ఇంప్రూవ్డ్, లిస్బన్, పొండెరోసా, యురేకా.. వంటి డ్వార్ఫ్ వెరైటీలు కంటైనర్లలో బాగా పెరుగుతాయి.

**ఎలా పెంచాలి:** సాధారణంగా నిమ్మ మొక్క కాపు రావడానికి కనీసం ఐదేళ్ల సమయం పడుతుంది. బదులుగా మూడేళ్ల వయసున్న ఆరోగ్యకరమైన మొక్కను నర్సరీ నుంచి తెచ్చుకుని నాటుకుంటే త్వరగా కాపు వస్తుంది. నిమ్మ మొక్క పెంపకానికి పెద్ద కంటైనర్ అవసరం. దాని అడుగున పళ్లెం పెట్టి పెబల్స్ వేస్తే మొక్క చుట్టు తేమ నిలకడగా ఉంటుంది. కుండీల్లో నింపే మట్టిలో కాస్త ఇసుక, కంపోస్ట్ కలపాలి. కనీసం ఎనిమిది గంటల ఎండతగిఏలా



చూసుకోవాలి. రోజు తప్పక నీళ్లు పోయాలి. ఈ కంటైనర్‌ని గాలి ధారాళంగా వచ్చే టెర్రస్, బాల్కనీల్లో ఉంచితే మేలు. 15 రోజులకోసారి ఎన్‌పికె ఎరువుని 12-6-6 నిష్పత్తిలో వేస్తే ఆరోగ్యంగా ఎదుగుతుంది. పూలు వచ్చేటప్పుడు పొటాషియం ఎక్కువగా నైట్రోజన్ తక్కువగా అందించాలి. లేదంటే పూత తగ్గిపోతుంది. మృదువైన బ్రష్‌తో పూలపూ రుద్దితే పాలినేషన్ జరిగి ఎక్కువ పూలు, పండ్లూ వస్తాయి. ఎండిన,జబ్బు పడిన కొమ్మల్ని ఎప్పటికప్పుడు తీసేయాలి. ❐

# ఢిల్లీ క్యాపిటల్స్‌లో పడుతున్న వికెట్లు



## ఇప్పటికే కోచ్ రికీ పాంటింగ్ ఔట్
## తాజాగా కెప్టెన్ రిషబ్ పంత్ వంతు
## చెన్నై సూపర్ కింగ్స్‌లోకి వచ్చే అవకాశం

**న్యూఢిల్లీ:** ఐసిసి టి 20 ప్రపంచ కప్ ముగిసి ఇండియా ఛాంపియన్‌గా నిలిచింది. దాదాపు ఒకటిన్నర నెలల పాటు ఈ వరల్డ్ కప్ టోర్నీ గురించి నిరంతర చర్చ తర్వాత ఇప్పుడు దృష్టి మళ్లీ రాబోయే సిరీస్‌లు, టోర్నమెంట్ల వైపు మళ్లింది. ద్వైపాక్షిక సిరీస్‌లే కాకుండా, ఇండియన్ ప్రీమియరల్ లీగ్ రాబోయే సీజను గురించి అకస్మాత్తుగా ఉత్కంఠ పెరగడం ప్రారంభమైంది. రానున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 సీజనుకు ముందు ఆటగాళ్ల మెగా వేలం నిర్వహించాల్సి ఉంది. దీనికి గాను ప్రతీ ఫ్రాంచైజీ జట్టులో భారీ మార్పులు జరగడం సర్వసాధారణం. ఈ సమయంలో కొన్ని జట్లలో కెప్టెన్సీలో మార్పులు కూడా ఉండే అవకాశం ఉంటుంది. గత ఐపిఎల్ సీజనులో ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై చర్చ నడవగా, ఇప్పుడు ఒక్కసారిగా ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్ వ్యవహారం ముందుకొచ్చింది. మరోసారి టైటిల్‌ను కోల్పోయిన ఢిల్లీ క్యాపిటల్ జట్టులో ప్రక్షాళన మొదలు పెట్టింది. దీంతో గత 7 సీజన్లలో ఢిల్లీకి కోచ్‌గా ఉన్న రికీ పాంటింగ్‌ను తొలగిస్తున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించి షాక్ ఇచ్చింది. ఇప్పుడు జట్టు కెప్టెన్ రిషబ్ పంత్ కూడా ఫ్రాంచైజీని విడిచి పెడుతున్నట్లు చర్చ జరుగుతోంది. ం
ోడ్డు ప్రమాదం కారణంగా ఏడాది పాటు క్రికెట్‌కు దూరంగా ఉన్న రిషబ్ పంత్ ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 నుంచే తిరిగి మైదానంలోకి వచ్చాడు. వచ్చిన వెంటనే ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి శుభారంభం అందించాడు. అయితే ఢిల్లీ మరోసారి ప్లే ఆఫ్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. ఈ క్రమంలో పాంటింగ్ మొదటి బాధితుడిగా మారాడు. అతను జట్టుకు రాజీనామా చేయాల్సి వచ్చింది. పాంటింగ్ నిష్క్రమణను ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ ప్రకటించిన తదుపరి, తాజాగా రిషబ్ పంత్ వ్యవహారంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తదుపరి మెగా వేలానికి ముందు పంత్ ఢిల్లీ క్యాపిటల్స్‌ను విడిచి పెడతారని, ఇటువంటి పరిస్థితుల్లో ఆ జట్టుకు కొత్త కెప్టెన్ అవసరమవుతారనే ప్రచారం నడుస్తోంది. ఇది మాత్రమే కాకుండా ఎమ్ఎస్ ధోని స్థానంలో రిషబ్ చెన్నై సూపర్ కింగ్స్‌లోకి వస్తాడని చెబుతున్నారు.

మరోపక్క ఢిల్లీ క్యాపిటల్స్ చాలా మంది మంచి ఆటగాళ్లకు అవకాశం ఇచ్చి, ఆపై వారిని విడుదల చేసిన సుదీర్ఘ చరిత్రను కలిగి ఉంది. ఆండ్రీ రస్సెల్, ఏబీ డివిలియర్స్, డేవిడ్ వార్నర్, సంజూ శాంసన్ వంటి పేర్లు చాలా ఏళ్లుగా చర్చనీయాంశమైతే, పంత్ కంటే ముందు కెప్టెన్‌గా ఉన్న శ్రేయస్ అయ్యర్ కూడా ఇందులో ఒక పావుగానే ఉన్నాడు. ఇక ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రిషబ్‌పై పెద్ద పందెం వేసి అతనికి కెప్టెన్సీ అప్పగించి విశ్వాసం వ్యక్తం చేసింది. ఇటువంటి పరిస్థితుల్లో ఫ్రాంచైజీ అతనికి మరో అవకాశం ఇస్తుందా లేదా అనేది ప్రశ్నార్థకమవుతోంది.



## ఒలింపిక్స్ బ్యాడ్మింటన్‌లో..
# సాత్విక్-చిరాగ్ జోడీ, సింధు, ప్రణయ్‌కు ఈజీ డ్రా
## కోర్టు తీర్పుతో డబుల్స్ 17వ జంటగా కార్వీ-లబార్ జోడీ

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024 మెడల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగనున్న బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్‌శెట్టికి ఈజీ డ్రా లభించింది. గ్రూప్-సీలో మూడో సీడ్‌గా బరిలోకి దిగనున్న ఈ భారత్ జంటకు ప్రపంచ ఆరో ర్యాంకుజోడీ ఇండోనేషియాకు చెందిన ఫజార్- రియాన్ నుండి మాత్రమే గట్టి పోటీ ఎదురు కానుంది. ఇక ఫ్రాన్స్‌కు చెందిన ప్రపంచ 31వ ర్యాంక్ క్వారీ-లబార్, జర్మనీకి చెందిన 43వ ర్యాంకర్ లాంఫస్-సీడెల్ జోడీలు కూడా ఈ గ్రూప్‌లోనేఉన్నాయి. పారిస ఒలింపిక్స్‌లోని బ్యాడ్మింటన్ పురుషుల, మహిళల సింగిల్స్ డ్రాలను ఇప్పటికే ప్రకటించారు. కాగా డబుల్స్ జోడీల విషయంలో క్రీడల ఆర్బిట్రేషన్‌లో కేసు నడుస్తుండటంతో ఈ ఈవెంట్ డ్రా వాయిదా పడింది. ముందుగా డబుల్స్‌లో 16 జోడీలే ఒలింపిక్స్‌కు అర్హతసాధించగా, తాజా కోర్టు తీర్పుతో 17వ జంటగా కార్వీ-లబార్ జోడీని డ్రాలో చేర్చారు. దాంతో తాజాగా డబుల్స్ డ్రాలను ప్రకటించారు. ఇక బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో భారత్ షట్లర్లు పివి సింధు, హెచ్ఎస్ ప్రణయ్‌లకు కూడా సులువైన డ్రా లభించింది. గ్రూప్ దశను వీరిద్దరూ అధిగమించడం దాదాపు ఖాయమే. పారిస్ ఒలింపిక్స్‌లో పద సీడ్‌గా బరిలోకి దిగుతున్న సింధు గ్రూప్-ఎమ్‌లో రెండు మ్యాచ్‌లు ఆడనుంది.

ప్రపంచ 75వ ర్యాంకర్, ఎస్తోనియాకు చెందిన క్రిస్టిన్ కుబాతో, ప్రపంచ 111వ ర్యాంకర్ మాల్దీవులకు చెందిన ఫాతిమాత్ సభాతో పివి సింధు తలపడనుంది. ఈ ప్రత్యర్థులు కంటే బలమైన సింధు గ్రూప్ దశను సునాయాసంగా దాటే అవకాశం ఉంది. అయితే ప్రీక్వార్టర్స్‌లో సింధు 9-11తో కాస్త వెనుకంజలో ఉన్నా గెలిచే అవకాశాలు ఉన్నాయి. ప్రీకార్టర్స్‌లో సింధు గెలిస్తే, క్వార్టర్స్‌లో ప్రపంచ 2వ ర్యాంకర్ చైనా క్రీడాకారిణి చెన్ యుఫైతో పోటీ పడాల్సి ఉంటుంది. ముఖాముఖీ రికార్డుల్లో ఇద్దరూ 6-6తో సమంగా ఉన్నారు. చక్కని ప్రదర్శన చేస్తే సింధు సెమీ ఫైనల్‌కు చేరుకోవడం ఖాయమవుతుంది. అయితే సెమీస్‌లో కఠిన ప్రత్యర్థి, స్పెయిన్‌కు చెందిన రియో ఒలింపిక్స్ విజేత కరోలినా మారిన్‌తో సింధు తలపడాల్సి ఉంటుంది.

## లంక పర్యటనకు స్టార్ ప్లేయర్ దూరం!

**న్యూఢిల్లీ:**శ్రీలంకపర్యటనకు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. భారత్ స్టార్ ఆల్ రౌండర్ హార్థిక్ పాండ్య వ్యక్తిగత కారణాలతో లంక వన్డే సిరీస్‌కు దూరం కానున్నాడు. ఇప్పటికే ఈ విషయాన్ని భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ)కి హార్థిక్ తెలియచేసినట్లు తెలియవచ్చింది. ఇందుకు భారత్ క్రికెట్ నియంత్రన మండలి కూడా అనుమతిని ఇచ్చినట్లు తెలుస్తోంది. వన్డే సిరీస్‌కు దూరమైన శ్రీలంకతో టి 20 సిరీస్‌కు హార్థిక్ పాండ్య అందుబాటులో ఉండే అవకాశాలూ ఉన్నట్లు బోర్డు వర్గాలు చెబుతు న్నాయి. మరోవైపు ఈ పర్యటనకు విరాట్ కోహ్లీతో పాటు, రోహిత్‌శర్మకూడా దూరంగా ఉండే అవకాశాలున్నాయి. దాంతో శ్రీలంకతో ఆడే టీమిండియా జట్టును కెఎల్ రాహుల్ నడిపించే ఛాన్స్ ఉంది. గౌతమ్ గంభీర్ ఈపర్యటనతోనే టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. అయితే రోహిత్‌తో పాటు,కోహ్లీ,బుమ్రా, హార్థిక్ పాండ్యలను శ్రీలంక పర్యటనకు ఎంపిక చేయాలని భారత్ క్రికెట్ బోర్డును గౌతమ్ కోరినట్లు తెలియవచ్చింది.

## దులీప్ ట్రోఫీ ఆడండి
### టెస్ట్ స్పెషలిస్ట్‌లకు బిసిసిఐ ఆదేశం

**న్యూఢిల్లీ:** స్వదేశంలో సెప్టెంబరు నెలలో ప్రారంభమయ్యే టెస్ట్ సీజన్‌కు ముందు భారత్ టెస్ట్ స్పెషలిస్ట్‌లకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. టెస్ట్ జట్టు రెగ్యులర్ సభ్యులందరూ ఆగస్ట్ నెలలో జరిగే దులీప్ ట్రోఫీలో పాల్గొనాలని మంగళవారం స్పష్టం చేసింది. ప్రతీ ఆటగాడు కనీసం ఒకటి లేదా రెండు మ్యాచ్‌లు ఆడేలా ప్లాన్ చేసుకోవాలని ఆదేశించింది. ఈ విషయంలో సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, బుమ్రాలకు మినహాయింపు ఉన్నట్లు తెలుస్తోంది. కీలక ఆటగాళ్లయిన ఈ ముగ్గురు గాయాల బారిన పడకుండా ఉండేందుకే మినహాయింపు ఇస్తున్నట్లు తెలిసింది. కాగా భారత్ టెస్ట్ సీజన్ సెప్టెంబరులో స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌తో మొదలవుతుంది. అనంతరం భారత్ స్వదేశంలోనే న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతుంది. నవంబరు 22 తేదీ నుండి వచ్చే ఏడాది జనవరి 7వ తేదీ మధ్యలో భారత్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళుతుంది.

# వార్నర్‌కు ఆస్ట్రేలియా షాక్



## పాక్ ఛాంపియన్ ట్రోఫీకి నో

**న్యూఢిల్లీ:** తన రిటైర్మెంట్‌పై యూటర్న్ తీసుకున్న ఆస్ట్రేలియా డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు ఆ దేశ క్రికెట్ బోర్డు షాక్ ఇచ్చింది. అతడిని పాకిస్థాన్ వేదికగా జరిగిఏ ఛాంపియన్ ట్రోఫీలో ఆస్ట్రేలియా తరపున ఆడే జట్టులోకి తీసుకులేమని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా సెలక్టర్ జార్జ్ బెయిలీ తేల్చేశారు. వన్డే ప్రపంచ కప్-2023 విజయంతో 50 ఓవర్ల ఫార్మాట్‌కు టి20 ప్రపంచ కప్-2024తో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన వార్నర్, ఈ ఏడాది ఆరంభంలో పాకిస్థాన్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌తో సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పాడు. మూడు ఫార్మాట్ల నుండి తప్పుకున్న అతను ప్రపంచ వ్యాప్తంగా జరిగే టి 20 లీగ్స్ మాత్రమే ఆడతానని తెలిపాడు అయితే ఇటీవల తన రిటైర్మెంట్‌పై వార్నర్ మనసు మార్చుకున్నాడు. ఆస్ట్రేలియా తరపున మరోసారి బరిలోకి దిగాలని ఉందని ప్రకటించాడు. సెలక్టర్లు అవకాశం కల్పిస్తే పాకిస్థాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఆడుతానని తన మనసులోని కోరికను బయట పెట్టాడు. అయితే దానిపై స్పందిస్తూ డేవిడ్ వార్నర్‌ను ఛాంపియన్స్ ట్రోఫీకి పరిగణలోకి తీసుకోబోమని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. డేవిడ్ వార్నర్ అంతర్జాతీయ క్రికెట్ నుండి తప్పుకున్నాడని తెలిపింది. అతను ఆస్ట్రేలియా తరపున మూడు ఫార్మాట్లలో అద్భుతంగా ఆడాడని, అందుకు వార్నర్‌ను అభినందించాలి కానీ పాకిస్థాన్‌లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి అతడిని తాము జట్టులోకి తీసుకోవట్లేదని పేర్కొంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు వేర్వేరు ఆటగాళ్లలతో ముందుకెళ్తోందని వెల్లడించింది. కాగా 2000లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన 37 ఏళ్ల వార్నర్ సుమారు 15 ఏళ్ల పాటు ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించాడు. వార్నర్ 112 టెస్టులు, 161 వన్డేలు, 110 టీ 20లు ఆడాడు. టెస్టుల్లో 8,786 పరుగులు, వన్డేల్లో 6,932 పరుగులు, పొట్టి ఫార్మాట్‌లో 3,277 పరుగులు సాధించాడు.

## బడ్జెట్లో 'తుక్కు'కు మరింత ప్రాధాన్యం ఇవ్వాలి: సియామ్

**న్యూఢిల్లీ, జులై 16:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జులై 23న పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో వివిధ రంగాలు తమ విజ్ఞప్తుల చిట్టాను ప్రభుత్వం ముందు ఉంచుతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం మరింతగా పెరిగేందుకు రాబోయే బడ్జెట్లో తగు చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆటోమొబైల్ పరిశ్రమ సమాఖ్య సియామ్ కోరింది. అలాగే వాహనాలను తుక్కు కింద మార్చే స్క్రాపింగ్ ప్రక్రియకు సంబంధించి అదనంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా సియామ్ ప్రెసిడెంట్ వినోద్ అగర్వాల్ మాట్లాడుతూ, 'ఎలక్ట్రిక్ వాహనాల కోసం కేంద్రం ఫేమ్ 3 వంటి పథకాన్ని ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నాం. ఇప్పటికే అమలవుతున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (పిఎల్ఐ) వంటి స్కీములు ఇకపైనా కొనసాగుతాయని ఆశిస్తున్నాం. వాహనాల స్క్రాపేజీ పాలసీ అమల్లో ఉన్నప్పటికీ పెద్దగా ప్రభావం లేనందున, స్క్రాపింగ్ విషయంలో మరిన్ని ప్రోత్సాహకాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు ప్రకటించవచ్చని ఆశిస్తున్నాం. గ్రామీణ ఎకానమీకి ఊతమిచ్చేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటే ఆటోమోటివ్, ఎఫ్ఎంసిజి వంటి రంగాలకు మేలు జరుగుతుంది' అని తెలిపారు. విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఫేమ్ 2 గడువు ముగిసినందుకు దాని స్థానంలో ఫేమ్ 3ని అమలు చేస్తే పరిశ్రమకు తోడ్పాటు లభిస్తుందనే ఆశలు నెలకొన్నాయి. ద్విచక్ర, త్రిచక్ర ఎలక్ట్రిక్ వాహనాల కోసం కేంద్రం రూ.10వేల కోట్లతో ఈ పథకాన్ని ప్రకటించవచ్చనే అంచనాలున్నాయి. వ్యక్తిగత ట్యాక్స్‌ప్లేయర్లకు వాహనాల తరుగుదలను క్లెయిమ్ చేసుకోవడానికి



వెసులుబాటు కల్పించాలని ఆటోమొబైల్ డీలర్ల సమాఖ్య ఫాడా కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. పన్ను చెల్లింపుదార్ల సంఖ్య పెరగడంతో పాటు వాహనాలకు డిమాండ్ పెరిగేందుకు కూడా ఇది తోడ్పడుతుందని ఫాడా ప్రెసిడెంట్ మనీష్ రామ్ సింఘానియా తెలిపారు. మరోవైపు ఎల్ఎల్‌పి, ప్రొప్రైటరీ, భాగస్వామ్య సంస్థలకు కూడా కార్పొరేట్ ట్యాక్స్‌ను తగ్గించాలని కోరారు.


## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. గరిష్ట స్థాయిల వద్ద అమ్మకాల ఒత్తిడితో ఆఖర్లో స్వల్ప లాభాలతో జీవనకాల గరిష్టాల వద్ద సూచీలు ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 80,731.49 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,598.06-80,898.30 పాయింట్ల వద్ద కదలాడింది. చివరికి సెన్సెక్స్ 51.69 పాయింట్లు పెరిగి 80,716.55 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 26.30 పాయింట్లు పెరిగి 24,613 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.58 రూపాయలుగా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోల్ ఇండియా, బిపిసిఎల్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్ షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్‌సిమెంట్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 84.23 డాలర్లు, బంగారం 2446.70 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.



## బజాజ్ ఆటో లాభాల్లో 18% వృద్ధి

**న్యూఢిల్లీ, జులై 16:** ప్రముఖ ఆటోమొబైల్ తయారీ కంపెనీ బజాజ్ ఆటో మంగళవారం తన ఆర్థిక త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. కంపెనీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం సంవత్సరానికి 18శాతం పెరిగి రూ.1,941.79 కోట్లకు చేరుకున్నట్లు నివేదించింది. దేశీయంగా స్థిరమైన డిమాండ్, బలమైన టూ వీలర్ అమ్మకాల కారణంగా లాభం పెరిగిందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే కార్యకలాపాల ద్వారా ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఆదాయం 16శాతం పెరిగి రూ.11,932 కోట్లకు చేరుకుంది. ప్రీమియం వాహనాలు, ఉత్పత్తి, మెరుగైన విడి భాగాల వ్యాపారం కారణంగా ఆదాయం పెరగడానికి దోహదపడింది. అమ్మకాలపరంగా చూసినట్లయితే కంపెనీ జూన్ 2024 త్రైమాసికంలో 11,02,056 యూనిట్ల వాహనాలను విక్రయించింది. గత యేడాది ఇదే త్రైమాసికంలోవిక్రయించిన10,27,407 యూనిట్లతో పోలిస్తే ఇది 7శాతం వృద్ధిని సాధించింది. వడ్డీ,పన్ను, తరుగుదల ఆదాయం గత యేడాది ఇదేకాలంతో పోలిస్తే 24శాతం పెరిగి రూ.1,954కోట్ల నుంచి రూ.2,415 కోట్లకు చేరుకుంది. ఆరోగ్యకరమైన ఉత్పత్తులు, ఎగుమతి వృద్ధిని సాధించడంతో సంవత్సరానికి రెండంకెల ఆదాయం నమోదు చేసిందని, దేశీయ వ్యాపారం రెండంకెల వృద్ధిలో 9 వరుస త్రైమాసికాన్ని నమోదు చేస్తూ ఊపందుకుందని కంపెనీ తెలిపింది.



## యుఎస్‌ను వీడనున్న క్యాస్పర్‌స్కై

**వాషింగ్టన్, జులై 16:** రష్యాకు చెందిన ప్రముఖ యాంటీ వైరస్ సంస్థ క్యాస్పర్‌స్కై అమెరికాను వీడేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని సంస్థే ధ్రువీకరించింది. తమ ఉత్పత్తుల విక్రయం, పంపిణీని బైడెన్ కార్యవర్గం బ్యాన్‌చేయడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించింది. దీనిని విషాద కరమైన కఠిన నిర్ణయంగా ఆ సంస్థ వెల్లడించింది. అమెరికా వ్యాపార అవకాశాలు కరవైపోవడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొంది. దాదాపు 20యేళ్ల నుంచి క్యాస్పర్‌స్కై కంపెనీ కార్యకలాపాలు అమెరికాలో జరుగుతున్నాయి. గత నెలలో అమెరికా కామర్స్ సెక్రటరీ గినా రైమాండో మాట్లాడుతూ, ఈ కంపెనీపై రష్యా ప్రభావం అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సేవలకు ప్రమాదకరంగా మారిందని వ్యాఖ్యానించారు. అమెరికన్ల వ్యక్తిగత సమాచారం సేకరించే అవకాశం ఉండడంతో తాము చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని రైమాండో వెల్లడించారు. ఈ వ్యాఖ్యలను నాడు క్యాస్పర్‌స్కై కొట్టి పారేసింది. 2024 జులై 20 నుంచి క్యాస్పర్‌స్కై మెల్లగా అమెరికాలో కార్యకలాపాలు తగ్గించుకొంటుంది. అమెరికాలోని ఉద్యోగాలను తగ్గించేస్తుంది' అని ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే అమెరికాలోని ఆ సంస్థ వెబ్‌సైట్ నుంచి యాంటీ వైరస్, సైబర్ సెక్యూరిటీ టూల్స్ విక్రయాలను నిలిపివేసింది. 'అమెరికా




వాసులు కొనుగోలుకు అందుబాటులో లేవు' అనే మెసేజ్‌ను దానిలో ఉంచింది. మరోవైపు అమెరికా కామర్స్ డిపార్ట్‌మెట్ కూడా ఈ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్లు అందుబాటులో ఉండబోవని పేర్కొంది. విక్రేతలు, పునః విక్రేతలు ఎవరైనా సరే తమ ఆదేశాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించింది. క్యాస్పర్‌స్కైకు 31దేశాల్లో ఆఫీసులు ఉన్నాయి. మాస్కో కేంద్రంగా ఇది పని చేస్తోంది. దీనికి ప్రపంచ వ్యాప్తంగా 40 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. మొత్తం 200 దేశాల్లోని 2,70,000 కంపెనీలు ఈ సాఫ్ట్‌వేర్ వాడుతున్నాయి.

# వాణిజ్యం

## జైప్రకాష్ సిమెంట్స్‌పై అదానీ నిఘా!

**న్యూఢిల్లీ, జులై 16:** దేశీయంగా సిమెంట్ పరిశ్రమలో వేగంగా దివాలా చర్యలను ఎదుర్కొంటున్న జైప్రకాష్(జెపి) అసోసియేట్స్‌కు చెందిన జెపి సిమెంట్స్‌ను అదానీ కొనుగోలు చేసే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అల్ట్రాటెక్ సిమెంట్స్, అదానీ గ్రూప్, దాల్మియా, జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ రంగంలో ఇప్పటికే భారీ ప్రణాళికలు అమలుచేస్తున్నాయి. సిమెంట్ తయారీలో అదానీ గ్రూప్, దిగ్గజ కంపెనీలు ఎసిసి, అంబుజాలోని ప్రధాన వాటాను కొనుగోలు చేసి దేశంలోనే రెండో పెద్ద సంస్థగా నిలిచింది. ఈ పరిశ్రమ అభివృద్ధిపై అదానీ గ్రూప్ ఎంతో ఆసక్తిగా ఉందని నిపుణులు చెబుతున్నారు. జెపి సిమెంట్స్‌ను కూడా ఆ గ్రూప్ కొనుగోలు చేసే వీలుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జెపి సిమెంట్స్ 9 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఒకవేళ ఈ కంపెనీని అదానీ కొనుగోలు చేస్తే అదానీ గ్రూప్ సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగే అవకాశం ఉంటుంది. జూన్ మొదటి వారంలో జెపి గ్రూప్‌పై దివాలా చట్టం పరంగా చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్ ప్రణాళికలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఐసిఐసిఐ బ్యాంకు దరఖాస్తు చేయడంతో అలహాబాద్‌లోని జాతీయ కంపెనీ చట్ట ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) కోర్టు జెపి అసోసియేట్స్‌పై దివాలాచట్ట ప్రక్రియను ప్రారంభించింది. జెపి గ్రూప్ ఆధ్వర్యంలోని సిమెంట్ ఉత్పత్తికి ఉపయోగపడే లైమ్‌స్టోన్ గనులు, విద్యుత్ ప్లాంటు సహా సంస్థ ఆస్తులను పొందేందుకు అదానీ గ్రూప్ సన్నాహాలు మొదలు పెట్టే వీలున్నట్లు అంచనాలు వ్యక్తమవుతున్నాయి.



అయితే ఇప్పటి వరకూ జెపి ఆస్తుల విక్రయానికి ఎలాంటి ఆదేశాలుమాత్రం జారీ కాలేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. 2022, సెప్టెంబర్ 15 వరకు జెపి గ్రూప్ అప్పులు రూ.6,893 కోట్లుగా ఉన్నట్లు తేలింది.

## పేటిఎంకు సెబి హెచ్చరికలు..

**ముంబై, జులై 16:** ఫిన్‌టెక్ సంస్థ పేటిఎంకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నుంచి హెచ్చరికలు అందాయి. 2021-22లో పేటిఎం పేమెంట్స్‌తో జపిరిన రెండు లావాదేవీలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించింది. కంపెనీ ఆడిట్ కమిటీ, షేర్‌హోల్డర్ల నుంచి అనుమతి లేకుండానే వాటిని నిర్వహించినట్లు పేర్కొంది. సెబి నుంచి తమకు లేఖ అందినట్లు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేటిఎం వెల్లడించింది. సెబి పేర్కొ న్న రెండు లావాదేవీల మొత్తం రూ.324 కోట్లు, రూ.36 కోట్లు ఉంటుందని అంచనా. ఈ ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సెబి స్పష్టం చేసింది. దీనిపై వీలైనంత త్వరగా స్పందించాలని పేటిఎంను ఆదేశించింది. దిద్దుబాటు కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియచేయాలని పేర్కొంది. సెబి హెచ్చరికలపై పేటిఎం స్పందించింది. తాము నిబంధనలు ఉల్లంఘించలేదని పేర్కొంది. అలాగే సెబి నోటీసుల వల్ల తమ కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలిపింది. సెబి ఇప్పటికే పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఆంక్షలు విధించిన విషయం విదితమే. తాజా పరిణామాల నేపథ్యంలో కంపెనీషేరు మంగళవారం నష్టాల్లో ట్రేడయింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.